


visit us @ http://epaper.suryaa.com

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

శనివారం | 13 ఏప్రిల్ 2024 | విజయవాడ

సంపుటి 17 | సంచిక 168

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi







అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, చైత్ర మాసం శుద్ధ పంచమి సా.4.12, మృగశిర ఉ.4.42 వర్జ్యం ఉ.10.15 నుంచి 11.51 వరకు
రాహుకాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు, దుర్ముహూర్తం ఉ.7.25 వరకు

## జమ్ము కశ్మీర్‌కు

# రాష్ట్ర హోదా

### ఉదంపూర్ ర్యాలీలో ప్రధాని నరేంద్ర మోడీ

- కశ్మీర్‌ని అద్భుత రాష్ట్రంగా మలిచే పనిలో బిజీగా ఉన్నా
- అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు ఎంతో దూరం లేదు
- మీరు కన్న కలలు.. మీ ఎమ్మెల్యేలు, మంత్రులతో పంచుకోవచ్చు
- దర్యాప్తు సంస్థలపై తప్పుడు కథనాల ప్రచారం
- అవినీతి కేసులలో అరెస్ట్ అవుతున్న రాజకీయ నేతలు 3 శాతం మాత్రమే



6 లో

జమ్ము కశ్మీర్ కు త్వరలో రాష్ట్ర హోదా కల్పిస్తామని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. అనంతరం రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు నిర్వహిస్తామని వెల్లడించారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఉదంపూర్ లో నిర్వహించిన ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. జమ్ము కశ్మీర్ అద్భుత రాష్ట్రంగా మలిచే పనిలో బిజీగా ఉన్నానన్నారు.

## సిబిఐ కస్టడీకి

# ఎమ్మెల్సీ కవిత

- తీహార్ జైలులో కవితను అరెస్ట్ చేసిన సీబీఐ
- కస్టడీకి అప్పగించాలని కోర్టుకు వినతి
- సీబీఐ అరెస్ట్ చేయడం అక్రమమన్న కవిత
- లిక్కర్ స్కామ్‌లో కవిత కీలక సూత్రధారి అన్న సిబిఐ
- తన అరెస్ట్‌ను వ్యతిరేకిస్తూ కవిత 2 పిటిషన్లు దాఖలు
- తిరస్కరించిన రౌస్ అవెన్యూ కోర్టు న్యాయమూర్తి

ఆమెను 3 రోజుల సీబీఐ కస్టడీకి అనుమతిస్తూ రౌస్ అవెన్యూ కోర్టు శుక్రవారం తీర్పు వెలువరించింది. ఈ నెల 15 వరకూ ఆమెకు సీబీఐ కస్టడీకి న్యాయస్థానం అనుమతించింది. ప్రతి రోజూ సాయంత్రం 6 నుంచి 7 గంటల వరకూ కుటుంబ సభ్యులు, న్యాయవాదులను కలిసేందుకు కోర్టు అనుమతి ఇచ్చింది.



6 లో

## భారీగా నష్టపోయిన స్టాక్ మార్కెట్లు



5 లో

- అమెరికా ద్రవ్యోల్బణం ఎఫెక్ట్
- 793 పాయింట్లు కోల్పోయిన సెన్సెక్స్
- 234 పాయింట్లు నష్టపోయిన నిఫ్టీ
- 4 శాతానికిపైగా పతనమైన సన్ ఫార్మా షేరు విలువ

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## అన్నదాతకు

# ఆలంబన

- తక్కువ ధర కొనుగోళ్లను సహించం
- బాధ్యులపై చర్యలు తప్పవు
- మోసం చేస్తే కఠిన దండన
- అక్రమాలకు పాల్పడే మిల్లర్లు, ట్రేడర్ల ట్రేడ్ లైసెన్సు రద్దు చేయండి
- కస్టమ్ మిల్లింగ్ నిలిపివేసే బ్లాక్ లిస్ట్‌లో పెట్టండి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశం
- మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, పొంగులేటి సుధాకర్ రెడ్డితో కలిసి
- ధాన్యం కొనుగోలు, తాగునీటి సరఫరాపై సీఎం ఉన్నత స్థాయి సమీక్ష సజావుగా తాగునీటి సరఫరా సాగాలంటూ దిశా నిర్దేశం



6 లో

రైతులు అమ్ముకునే ధాన్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## జగన్‌కు ఓటు వేయడమంటే

# మంచిని కొనసాగించడమే

- ఏకంగా 2,70,000 కోట్ల రూపాయలు నేరుగా ప్రజల అకౌంట్లలో వేసా
- లంచాలు, వివక్ష లేకుండా సంక్షేమం అందించా
- 130 సార్లు బటన్ నొక్కి.. నేరుగా పేదల ఖాతాల్లో డబ్బు జమ చేశా
- ప్రజలు రెండుసార్లు బటన్ నొక్కి వచ్చే ఎన్నికల్లో గెలిపించాలి
- 13వ రోజు గుంటూరు మేమంతా సిద్ధం బస్సు యాత్రలో సిఎం జగన్

గతంలో ఏ ప్రభుత్వం చేయనంత అభివృద్ధి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిందన్నారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. ఏకంగా 2,70,000 కోట్ల రూపాయలు నేరుగా ప్రజల అకౌంట్లలో వేశామని తెలిపారు. లంచాలు, వివక్ష లేకుండా సంక్షేమం అందించామని పేర్కొన్నారు.



2 లో

## అంతా ఇంతే!



తెలంగాణలోలాగా మనోళ్లు ఎంతమంది దొరుకుతారో

## నార్కో అనాలసిస్‌కు నేను సిద్ధం

# రేవంత్, కిషన్ రెడ్డి సిద్ధమా?

- రేవంత్ రెడ్డి తన మంత్రుల ఫోన్లను ట్యాపింగ్ చేయలేదని పరీక్షలకు సిద్ధమా? అని సవాల్
- అలా చేస్తే టీవీ9, రేవంత్ రెడ్డిపై కూడా పరువునష్టం దావా వేస్తానని హెచ్చరిక
- బీజేపీలోకి జంప్ అవుతారనే తన ఆరోపణలపై రేవంత్ రెడ్డి స్పందించడం లేదని వ్యాఖ్య
- బీజేపీని గెలిపించేందుకు కాంగ్రెస్ డమ్మీ అభ్యర్థులను నిలబెట్టిందని ఆరోపణ

ఫోన్ ట్యాపింగ్ కేసులో తాను లైడిటెక్టర్ పరీక్షలకు, నార్కో అనాలసిస్‌కు సిద్ధమని, ఈ కేసుతో తనకు ఎలాంటి సంబంధం లేదని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మరి రేవంత్ రెడ్డి కూడా తన మంత్రుల ఫోన్లను ట్యాపింగ్ చేయలేదని నార్కో అనాలసిస్‌కు సిద్ధమా? పెగాసిస్‌పై కిషన్ రెడ్డి సిద్ధమా? అని సవాల్ చేశారు. వారు కూడా వస్తానంటే తాను దేనికైనా రెడీ అన్నారు. ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిల ఫోన్లను ట్యాప్ చేయలేదని రేవంత్ రెడ్డి లైడిటెక్టర్ పరీక్షలకు సిద్ధమేనా? అని నిలదీశారు.



6 లో

## రామేశ్వరం

# కేఫ్‌లో పేలుడు



6 లో

- సూత్రధారులు అరెస్ట్
- 2020 టెర్రరిజం కేసులో వీరిద్దరి ప్రమేయం
- పశ్చిమబెంగాల్‌లో అరెస్ట్ చేసామన్న ఎన్ఐఏ అధికారులు

## బాబు నివాసంలో

# ఎన్డీయే సమావేశం



3 లో

- ఉమ్మడి మేనిఫెస్టో, తదుపరి ఎన్నికల ప్రచార శైలిపై నిర్ణయాలు
- పాల్గొన్న జనసేనాని పవన్ కళ్యాణ్, బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి
- ప్రత్యేక అతిథులుగా జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్‌సింగ్, మాజీ మంత్రి సిద్ధార్థనాథ్ సింగ్



# కలవపూడి శివకు అన్ని వర్గాల మద్దతు

పశ్చిమగోదావరి: ఉండి నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే వేటుకూరి శివరామరాజు (కలవపూడి శివ) కు అన్ని వర్గాల నుండి పూర్తి మద్దతు లభిస్తుంది. అవసరాలు గుర్తించి పరిష్కార దిశగా పనిచేస్తానని మాజీ ఎమ్మెల్యే వెటుకూరి వెంకట శివరామరాజు అన్నారు. మండల కేంద్రమైన కాళ్లలో కలవపూడి శివ విస్తృఎత ప్రచారం నిర్వహించారు కాళ్ళకూరు వెంకటేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ అడ్డాల గణపతిరాజు 50వ వార్షిక మహోత్సవ పూజా కార్యక్రమంలో ఉండి స్వతంత్ర అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే కలవపూడి శివ పాల్గొన్నారు. అదేవిధంగా జక్కరం గ్రామస్తులు దాట్ల తిమ్మరాజు కుమారుడి ఉపనయనం మహోత్సవంలో ఉండి స్వతంత్ర అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే కలవపూడి శివ పాల్గొని ఆశీస్సులు అందించారు. అనంతరం కాళ్ల మండలం జువ్వలపాలెం ప్రచారంలో భాగంగా గ్రామస్తులు పూల వర్షం కురిపించారు శివన్న నీవంటే మేము నడుస్తాము కావాల శివ రావాలి శివ అంటూ జై కొడుతూ నినాదాలు చేశారు. జననేతకు జై జై అంటున్న జువ్వలపాలెం జనం కాళ్ళ మండలం జువ్వలపాలెం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న ఉండి ఎమ్మెల్యే స్వతంత్ర అభ్యర్థి వేటుకూరి వెంకట శివరామరాజు నాయకులు, గ్రామ ప్రజలు, అభిమానులు పూలతో ఘన స్వాగతం పలికారు.

కోమటిగుంట, కొలనపల్లి,కాళ్ల గ్రామముల లో ప్రచారం కొనసాగింది. అజ్జమూరు, కుప్పనపూడి, అయిభీమవరం,మందపాడు , చెరుకుమిల్లి గ్రామముల లో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ తను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఐదేళ్లు ప్రజలను దేవుళ్ళుగా చూసుకుంటూ అభివృఎద్ధికి అంకితం అవుతానన్నారు.

# ఏపిలోనూ కల్లోలం సృష్టిస్తున్న ఫోన్ ట్యాపింగ్

**● లోకేష్ ఫోన్ ట్యాప్ అవుతున్నట్టు యాపిల్ నుంచి అలెర్ట్ ● తాడేపల్లి ప్యాలెస్ కేంద్రంగా టిడిపి ఆరోపణలు ● డిజి ఇన్‌చార్జి, అడిషనల్ డిజీలే ట్యాపింగ్‌కు బాధ్యులు ● జగన్ ఆదేశాలతో అధికారుల విచ్చలవిడితనం ● ట్యాపింగ్, శాంతి భద్రతల అంశంపై టీడీపీ ఫిర్యాదు**



అమరావతి: ఫోన్ ట్యాపింగ్ అంశం ఆంధ్రప్రదేశ్‌లో ప్రకంపనలు రేవుతోంది. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఫోన్ ట్యాపింగ్‌కు గురైంది. దాంతో సీఎం జగన్‌పై తెలుగుదేశం పార్టీ నేతలు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. సీఎం జగన్ ఆదేశాలతో ప్రతిపక్ష నేతల ఫోన్లను అధికారులు ట్యాపింగ్ చేస్తున్నారని మండిపడ్డారు. తాడేపల్లి ప్యాలెస్ కేంద్రంగా ఫోన్ ట్యాపింగ్ జరుగుతోందని సంచలన ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న సంఘటనలపై అడిషనల్ సీఈఓ కి టీడీపీ నేతల బృఎందం ఫిర్యాదు చేసింది. ఎన్నికల కోడ్ వచ్చిన 25 రోజుల్లో 35 తీవ్ర సంఘటనలు జరిగినా నిందితులపై ఎక్కడా చర్యలు తీసుకోలేదని రిపోర్టులను సీఈవోకు టీడీపీ నేతలు చూపించారు. మచిలీపట్నంలో పోలీస్ స్టేషన్ పై దాడి, సీసీ కెమెరాలు, ఫర్నిచర్ ధ్వంసం చేసిన పేర్ని నాని కేసు .. ఒంగోలులో బాలినేని శ్రీనివాస్ రెడ్డి నిన్న ఈరోజు చేసిన రాచకాల వంటి సంఘటనలు రాష్ట్రవ్యాప్తంగా 35 జరిగాయని దేవినేని ఉమ తెలిపారు. మచిలీపట్నం కేసులో పేర్ని నాని, కిట్టు లపై సరైన సెక్షన్లతో కేసు పెట్టి ఉంటే ఒంగోలులో బాలినేని సంఘటన జరిగింది ఉండేది కాదన్నారు. పెన్షన్లు ఇంటింటికి ఇవ్వకుండా చేసిన అరాచకం, ససెర్ఫ్ సీఈవో మురళి రెడ్డి తీసుకున్న నిర్ణయాల వల్ల 33 మంది వృఎద్ధులు పెద్దవాళ్లు చనిపోయారని.. భవిష్యత్తులో పెన్షన్లు ఇవ్వాలంటే మురళీధర్ రెడ్డి లాంటి వ్యక్తి అక్కడ ఉండడానికి వీలులేదన్నారు. ఇటువంటి అన్ని సంఘటనలపై అడిషనల్ సీఈవో కు ఫిర్యాదు చేయడం జరిగింది వీటిపై చర్యలు తీసుకోవాలని కోరామనితెలిపారు. నారా లోకేష్ ఐఫోన్ టాప్ జరిగిందని కంపెనీ నుండి అలర్ట్ వచ్చింది . డిజి ఇన్చార్జిగా ఉన్న రాజేంద్రనాథ్ రెడ్డి అడిషనల్ డిజీగా ఉన్న సీతారామాంజనేయులు అందరూ కలిసి వాళ్ళకున్న అధికారాన్ని దుర్వినియోగపరుస్తూ ఫోన్ టాపింగులకు పాల్పడ్డారని ఆరోపించారు. ఢిల్లీలో ఉన్న చీఫ్ ఎలక్షన్ కమిషన్ కు కనకమెడల రవీంద్ర ఫిర్యాదు చేశారు..ఇక్కడ ఉన్న అడిషనల్ సీఈఓ కి కూడా మేము కంప్లైంట్ ఇచ్చామమని తెలిపారు. పక్ష నేతలే కాదు ఎన్నికల అధికారుల ఫోన్లను కూడా ట్యాపింగ్ చేశారని ఆరోపణలు చేశారు మాజీమంత్రి దేవినేని ఉమ. సీఎం జగన్ ఆదేశాలతో అధికారులు ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారని మండిపడ్డారు. సీఎం జగన్ 175 నియోజకవర్గాల్లో ఉన్న ప్రతిపక్ష నేతల మొబైల్స్ ట్యాప్ చేస్తున్నారని వివరించారు.

## 25న సీఎం జగన్ నామినేషన్



అమరావతి:ఏపీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నామినేషన్ వేసేందుకు ముహూర్తం ఖరారైంది. ఆయన ఈ నెల 25న పులివెందులలో నామినేషన్ దాఖలు చేయనున్నారు. సీఎం జగన్ ఏప్రిల్ 24న శ్రీకాకుళంలో బస్సు యాత్ర ముగించుకుని నేరుగా పులివెందుల వెళ్లనున్నారు. నామినేషన్ దాఖలు అనంతరం బహిరంగలో పాల్గొంటారు. కాగా, ఈ నెల 22న సీఎం జగన్ తరవున ఎంపీ అవినాశ్ రెడ్డి ఒక సెట్ నామినేషన్ పత్రాలు దాఖలు చేయనున్నారు. ఇది ముందు జాగ్రత్త కోసమేనని తెలుస్తోంది. జగన్ గత ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి ఎస్వీ సతీశ్ కుమార్ రెడ్డిపై 90 వేల పైచిలుకు ఓట్ల మెజారిటీతో జగన్ గెలుపొందారు. అంతకుముందు, 2014లోనూ సతీశ్ కుమార్ పై జగన్ విజయం సాధించారు. ఈసారి పులివెందులలో సీఎం జగన్ కు ప్రత్యర్థిగా టీడీపీ నుంచి బీటెక్ రవి పోటీలో ఉన్నారు.

## ఏపీలో ఇంటర్ ఫలితాలు బాలికలదే హవా



అమరావతి:ఏపీలో ఇంటర్ ఫలితాలు విడుదలయ్యాయి. ఈ ఏడాది ఇంటర్ ప్రథమ సంవత్సరం, ద్వితీయ సంవత్సరం పరీక్షలకు సంబంధించి మొత్తం 10,02,150 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఇందులో ప్రథమ సంవత్సరం నుంచి 4,99,756 మంది హాజరుకాగా.. అందులో జనరల్ విద్యార్థులు 4,61,273 మంది; ఒకేషనల్ విద్యార్థులు 38,483 మంది ఉన్నారు. ఇక ఇంటర్ ద్వితీయ సంవత్సరానికి సంబంధించి మొత్తం 5,02,394 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా.. అందులో జనరల్ విద్యార్థులు 3,93,757 మంది; ఒకేషనల్ విద్యార్థులు 32,339 మంది; ప్రైవేటు విద్యార్థులు 76,298 మంది ఉన్నారు. ఇంటర్ ఫలితాలకు సంబంధించి జనరల్ విభాగంలో ప్రథమ సంవత్సరం నుంచి 4,61,273 మంది పరీక్షలకు హాజరుకాగా.. వీరిలో 3,10,875 మంది ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 67 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఇక ఒకేషనల్ విభాగంలో 38,483 మంది పరీక్షలకు హాజరుకాగా.. వీరిలో 23,181 మంది ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 60 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు.

**ద్వితీయ సంవత్సరంలో ఉత్తీర్ణత ఇలా..**

ఇక ఇంటర్ ద్వితీయ సంవత్సరం జనరల్ ఫలితాలకు సంబంధించి 3,93,757 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా.. 3,06,528 మంది పరీక్షలో అర్హత సాధించారు. మొత్తం 78 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఇక ద్వితీయ సంవత్సరం ఒకేషనల్ ఫలితాలకు సంబంధించి 32,339 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా.. 23,000 మంది పరీక్షలో అర్హత సాధించారు. మొత్తం 80 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు.

***కొనసాగిన బాలికల హవా..***

ఫలితాల్లో ఎప్పటిలాగే ఈసారి కూడా బాలికల హవా కొనసాగింది. ఇంటర్ జనరల్ విభాగంలో మొదటి సంవత్సరం 71 % బాలికలు అర్హత సాధించగా.. బాలురు 64 % మాత్రమే అర్హత సాధించారు. ఇక ఒకేషనల్ ఫలితాల్లోనూ బాలికలే పైచేయి సాధించారు. మొదటి సంవత్సరంలో 47 శాతం బాలురు ఉత్తీర్ణులైతే, 70 శాతం బాలికలు ఉత్తీర్ణులయ్యారు. ఇక సెకండియర్‌లో సంవత్సరంలో 59 శాతం బాలురు ఉత్తీర్ణులైతే, 80 శాతం బాలికలు ఉత్తీర్ణులయ్యారు.

***జనరల్ విద్యార్థులకు సంబంధించి..***

ఆ ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాలకు సంబంధించి జనరల్ విభాగానికి చెందిన బాలురు 2,26,240 పరీక్షలకు హాజరుకాగా.. 1,43,688 (64%) మంది ఉత్తీర్ణులయ్యారు. ఇక బాలికల విషయానికొస్తే.. 2,35,033 మంది పరీక్షలకు హాజరుకాగా.. 1,67,187 మంది ఉత్తీర్ణత సాధించారు. ఆ ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాలకు సంబంధించి జనరల్ విభాగానికి చెందిన బాలురు 1,88,849 పరీక్షలకు హాజరుకాగా.. 1,41,465 (75%) మంది ఉత్తీర్ణులయ్యారు. ఇక బాలికల విషయానికొస్తే.. 2,04,908 మంది పరీక్షలకు హాజరుకాగా.. 1,65,063 మంది (81%) ఉత్తీర్ణత సాధించారు.

***ఒకేషనల్ విద్యార్థులకు సంబంధించి..***

ఆ ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాలకు సంబంధించి ఒకేషనల్ విభాగానికి చెందిన బాలురు 16,502 మంది పరీక్షలకు హాజరుకాగా.. 7,814 (47%) మంది ఉత్తీర్ణులయ్యారు. ఇక బాలికల విషయానికొస్తే.. 21,981 మంది పరీక్షలకు హాజరుకాగా.. 15,367 మంది ఉత్తీర్ణత సాధించారు.ఆ ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాలకు సంబంధించి ఒకేషనల్ విభాగానికి చెందిన బాలురు 13,764 మంది పరీక్షలకు హాజరుకాగా.. 8,160 (59%) మంది ఉత్తీర్ణులయ్యారు. ఇక బాలికల విషయానికొస్తే.. 18,575 మంది పరీక్షలకు హాజరుకాగా.. 14,840 మంది (80%) ఉత్తీర్ణత సాధించారు.

# ప్రజాస్వామ్యం గెలవాలి రాక్షస పాలన పోవాలి

**● ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల్లో నిజం గెలవాలి కార్యక్రమం ● పార్టీ కార్యకర్త బోయపాటి మణికంఠ కుటుంబాన్ని పరామర్శ ● వైసీపీ పాలనలో మహిళలకు భద్రత లేదు ● మూడురోజుల పాటు బాధిత కుటుంబాలకు భువనేశ్వరి పరామర్శ**



వినుకొండ... రానున్న సార్వత్రిక ఎన్నికల్లో రాక్షస పాలన ఓడాలిప్రజాస్వామ్యం గెలవాలని టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలు తమ ఓటు హక్కుతో వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించి, ప్రజా ప్రభుత్వానికి స్వాగతం పలకాలని భువనేశ్వరి అన్నారు. వినుకొండ నియోజకవర్గం, శావల్యాపురం మండలం, వేల్పూరు గ్రామంలో గురువారం నారా భువనేశ్వరి నిజం గెలవాలి కార్యక్రమంలో పర్యటించారు. పార్టీ కార్యకర్త బోయపాటి మణికంఠ కుటుంబాన్ని పరామర్శించారు. నిజం గెలవాలి కార్యక్రమం చేస్తున్న తనకు సంఘీభావం తెలిపేందుకు వచ్చిన వేలాదిమంది పార్టీ కార్యకర్తలు, అభిమానులు, నాయకులతో భువనేశ్వరి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు వేసే ఓటుపై రాష్ట్ర భవిష్యత్తుభావితరాల భవిష్యత్తు ఆధారపడి ఉందన్నారు. వైసీపీ పాలనలో మహిళలకు భద్రత లేదు. గత ఐదేళ్లుగా మహిళలపై అకృఎత్యాలు జరుగుతూనే ఉన్నాయి. మహిళలకు రక్షణ కల్పించడంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది.

అదేవిధంగా బొల్లాపల్లి మండలం, రేమిడిచర్ల గ్రామంలో పార్టీ కార్యకర్త షేక్ హుస్సేన్ కుటుంబాన్ని కూడా భువనేశ్వరి పరామర్శించారు. చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక గుండెపోటుతో హుస్సేన్(64) మృఎతి చెందారు. ఈ సందర్భంగా హుస్సేన్ చిత్రపటానికి భువనేశ్వరి నివాళులు అర్పించారు. హుస్సేన్ కుటుంబ సభ్యులను ఓదార్చి, బువనేశ్వరి వారిలో ధైర్యాన్ని నింపారు. పార్టీ తమకి ఎప్పుడూ అండగా ఉంటుందని హుస్సేన్ కుటుంబానికి భరోసానిచ్చారు.

చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మహిళలపై అకృఎత్యాలకు పాల్పడాలంటే నిందితులు భయపడేవారు. కొంతమంది నిందితులు శిక్షలకు భయపడి ఆత్మహత్యలు చేసుకునేవారు. వైసీపీ దుర్మార్గాలను నిలదీసిన టీడీపీ కార్యకర్తలు, నాయకులను వైసీపీ గూండాలు దారుణంగా హత్య చేశారు, మరికొన్ని ప్రాంతాల్లో దాడులు చేశారు. ఇసుక అక్రమ రవాణాను అడ్డుకున్నాడనే కోపంతో నందం సుబ్బయ్యను అతి కిరాతకంగా వైసీపీ గూండాలు చంపేశారు. తెలుగుదేశంపార్టీ కార్యకర్తల పార్టీటీడీపీని ముందుకు నడిపించేది పసువు సైనికులే. టీడీపీ కార్యకర్తలంతా ఎన్టీఆర్ ఆశయాలకు వారసులే. రానున్న ఎన్నికల్లో పసువు సైనికులు తమ సైకిల్ వేగాన్ని పెంచాలిఎవరైనా వైసీపీ గూండాలు అడ్డొస్తే వారిని తొక్కుకుంటూ ముందుకు వెళ్లిపోవాలి. చంద్రబాబు బతికేది ప్రజల కోసమేఆయన చివరి శ్వాసవరకు ప్రజలే ఊపిరిగా బ్రతుకుతారు.

# జగనన్నే హంతకుడిని కాపాడుతున్నాడు

**● పులివెందులలో ఎన్నికల ప్రచారంలో వైఎస్ షర్మిల కీలక వ్యాఖ్యలు ● చిన్నాన్న వివేకా హత్య జరిగి ఐదేళ్లయినా శిక్ష పడటంలేదని మండిపాటు ● అవినాశ్‌రెడ్డి నిందితుడు అని సీబీఐ చెబుతోందన్న ఏపీ పీసీసీ చీఫ్ ● రాముడికి లక్ష్మణుడు ఎలాగో.. వైఎస్ఆర్‌కు వివేకా అలాంటి వారేనన్న వైఎస్ షర్మిల రెడ్డి**



కడప... న్యాయం ఒకవైపు .అధర్మం ఒకవైపు.ధర్మ పోరాటం ఒకవైపుడబ్బు,అధికారం ఒకవైపు.న్యాయం కోసం పోరాడే షర్మిలను గెలిపిస్తారా ? హంతకుడు అవినాష్ రెడ్డిని గెలిపిస్తరా?ప్రజలు తీర్పు చెప్పే సమయం ఆసన్నమయ్యింది.వైఎస్ఆర్,వైఎస్ వివేకా ఆత్మలు క్షోభిస్తున్నాయి.స్వయంగా చిన్నాన్న ను నరికి చంపితే జగన్ మోహన్ రెడ్డి,హంతకులకు కాపాడుతున్నాడు. వైఎస్ఆర్,వివేకా ఇద్దరు వెళ్ళిపోయారు.ఇలాంటి నేతలు మళ్ళీ బూతద్దం పెట్టీ చూసినా కనపడరు. వివేకా ను కిరాతకంగా నరికి చంపారు.గొడ్డలి పోట్ల కు బలయ్యాడు. వివేకా చనిపోయి 5 ఏళ్లు దాటింది.ఇవ్వాల్టి వరకు హంతకులకు శిక్ష పడలేదు. వివేకా ఆత్మ ఇవ్వాల్టికి ఘోషిస్తుంది.హత్య చేయించింది ఎంపీ అవినాష్ రెడ్డి అని సిబిఐ చెప్పింది. హత్య కు కారణాలను ఆధారాలతో చూపించింది.లావాదేవీలు ,ఫోన్ రికార్డులు అన్ని ఉన్నాయని చెప్పింది. సీఎం జగన్ పులివెందుల నుంచి ఎన్నికల బరి లోకి దిగారు. అన్నకు వ్యతిరేకంగా షర్మిల తన పార్టీ గెలువు కోసం ప్రచారం కొనసాగిస్తున్నారు. వైఎస్ కుటుంబానికి కంచుకోటగా ఉన్న పులివెందులలో వైఎస్ వారసులిద్దరూ వేర్వేరు పార్టీల నుంచి తల పడటం తో ఇక్కడి రాజకీయం పైన ఆసక్తి కొనసాగుతోంది. వైసీపీ నుంచి ఎంపీ అభ్యర్దిగా అవినాశ్ బరిలో నిలిచారు. ఇప్పటికే జగన్, అవినాశ్ లక్ష్యంగా షర్మిల -సునీత ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇప్పుడు తన అన్న జగన్ పోటీ చేస్తున్న పులివెందుల పైన షర్మిల ఫోకస్ చేసారు. వేంపల్లి నుండి ప్రారంభం షర్మిల బస్సుయాత్ర ప్రారంభం కానుండగా..సింహాద్రివురం, లింగాల మండలాలతో పాటు పులివెందుల పట్టణంలో ప్రచారం చేయనున్నారు. వైఎస్ షర్మిలతో పాటు ప్రచారంలో వివేకానంద రెడ్డి కుమార్తె సునీత, సునీత భర్త రెడ్డి రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొననున్నారు.

## అనంతపురం జిల్లాలో టెస్లా!?

**● ఏపీ ప్రభుత్వం ప్రయత్నాలు ముమ్మరం ● స్థల పరిశీలనకు రావాలని ఆహ్వానం ● ఎన్నికల తర్వాత రాష్ట్రానికి టెస్లా బృందాలు?**




అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో మ్యాన్యుఫ్యాక్చర్ యూనిట్ నెలకొల్పాలని అమెరికాకు చెందిన ప్రముఖ ఎలక్ట్రిక్ వాహన తయారీ సంస్థ టెస్లాకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపినట్లు తెలుస్తోంది. టెస్లా యాజమాన్యానికి ఇప్పటికే రెండు ఈ-మెయిల్స్ పంపామని, స్థల పరిశీలనకు రావాలని ఆహ్వానించినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. టెస్లా అధిపతి ఎలాన్ మస్క్ ఏప్రిల్ 22న ప్రధాని నరేంద్ర మోదీని కలవనున్న నేపథ్యంలో ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును చేజిక్కించుకోవడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రయత్నాలను ముమ్మరం చేసింది. టెస్లా కంపెనీకి రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో తగినంత భూమి అందుబాటులో ఉందని తెలియజేసింది. ఒకవేళ టెస్లా ప్రైవేట్ భూమిని కొనుగోలు చేయాలనుకుంటే దానికి కూడా సహకారం అందించనున్నట్లు భరోసా ఇచ్చింది. రాష్ట్రాన్ని సందర్శించి, వారి యూనిట్ ఏర్పాటుకు అవసరమైన భూములను పరిశీలించాలని టెస్లాను ఆహ్వానించాం. వారి స్పందన కోసం ఎదురు చూస్తున్నాం. అన్ని జిల్లాల్లో తగినంత భూమి అందుబాటులో ఉందని, వారు తమ ప్లాంట్‌ను నెలకొల్పేందుకు కావాల్సిన చోట భూమిని ఇస్తామని చెప్పాం. చెన్నై, బెంగళూరు, కృఎష్ణపట్నం ఓడరేవులకు సమీపంలో ఉన్నందున అనంతవురం జిల్లాలో కియా ప్లాంట్ సమీపంలో భూములను ప్రతిపాదించాం. ఇది బెంగళూరుకు దగ్గరగా ఉంటుంది. అలాగే చెన్నై, కృఎష్ణపట్నం పోర్టుకు దగ్గరగా ఉండాలనుకుంటే నాయుడుపేట, శ్రీ సిటీ సమీపంలో భూములు పరిశీలించవచ్చు అని ఒక సీనియర్ అధికారి పేర్కొన్నట్లుగా ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ఉటంకించింది.

**ఎన్నికల తర్వాత..**

టెస్లా బృఎందం రాష్ట్రానికి వచ్చి వారి అవసరాలకు తగిన ప్రదేశాన్ని ఎంపిక చేసుకుంటే వారికి ప్రభుత్వ భూమి లేదా ప్రైవేట్ పార్టీల నుంచి భూమిని కొనుగోలు చేసైనా అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అధికారి వివరించారు. సార్వత్రిక ఎన్నికల తర్వాత టెస్లా బృఎందాలు ఆంధ్రప్రదేశ్‌కి వస్తాయన్నారు. ప్లాంట్ నిర్మాణానికి 2,500 ఎకరాలకు పైగా భూమి అవసరమని అంచనా. మస్క్ ప్రధానిని కలుస్తున్నప్పటికీ ఎలక్షన్ కోడ్ కారణంగా టెస్లా తయారీ ప్లాంట్ ఏర్పాటుకు సంబంధించిన చర్చల ఫలితం బయటకు రాదని ఆ అధికారి అభిప్రాయపడ్డారు.

# జగన్‌కు ఓటు వేయడమంటే మంచిని కొనసాగించడమే

**● ఏకంగా 2,70,000 కోట్ల రూపాయలు నేరుగా ప్రజల అకౌంట్లలో వేసా ● లంచాలు, వివక్ష లేకుండా సంక్షేమం అందించా ● 130 సార్లు బటన్ నొక్కి.. నేరుగా పేదల ఖాతాల్లో డబ్బు జమ చేశా ● ప్రజలు రెండుసార్లు బటన్ నొక్కి వచ్చే ఎన్నికల్లో గెలిపించాలి ● 13వ రోజు గుంటూరు మేమంతా సిద్ధం బస్సు యాత్రలో సిఎం జగన్**



గుంటూరు: గతంలో ఏ ప్రభుత్వం చేయనంత అభివృఎద్ధి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిందన్నారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. ఏకంగా 2,70,000 కోట్ల రూపాయలు నేరుగా ప్రజల అకౌంట్లలో వేశామని తెలిపారు. లంచాలు, వివక్ష లేకుండా సంక్షేమం అందించామని పేర్కొన్నారు. 130 సార్లు బటన్ నొక్కి.. నేరుగా పేదల ఖాతాల్లో డబ్బు జమ చేశామన్నారు. ప్రజలు రెండుసార్లు బటన్ నొక్కి వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కోరారు.వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, సీఎం వైఎస్ జగన్ చేపట్టిన మేమంతా సిద్ధం బస్సు యాత్ర 13వ రోజు గుంటూరు జిల్లాలో సాగుతోంది. ఏటుకూరు బైపాస్ వద్ద ఏర్పాటు చేసిన భారీ బహిరంగా సీఎం వైఎస్ జగన్ ప్రసంగించారు. గుంటూరులో మరో ప్రపంచం కనిపిస్తుందన్నారు. ఈ మహజన సముద్రం చరిత్రలో ఎప్పటికీ నిలిచిపోతుందని తెలిపారు. మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంగా భావిస్తూ.. 99 శాతం హామీలు అమలు చేశామని చెప్పారు. 58 నెలలుగా చేస్తున్న అభివృఎద్ధిని కొనసాగించేలా ప్రజలు ఆశీర్వదించాలని అన్నారు. ప్రజల ఆత్మగౌరవాన్ని పెంచిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని కోరారు వచ్చే ఎన్నికలు చంద్రబాబు మోసాలకు, ప్రజలకు జరుగుతున్న కురుక్షేత్ర యుద్ధం అని పేర్కొన్నారు. జరుగుతున్న మంచిని కొనసాగించేందుకు మీరంతా సిద్ధమేనా అంటూ సభకు హాజరైన ప్రజలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు

## విస్తరిస్తున్న పారామౌంట్ ఫౌండేషన్ సేవలు



జగ్గయ్యపేట, ఏప్రిల్ 12, మేజర్ న్యూస్: గురువారం రాత్ర లక్ష్మీ అనే ఓ నిరుపేద మహిళ మరణించారు ఆమె అంత్యక్రియలకు కుటుంబ సభ్యుల వద్ద ఆర్థిక స్తోమత లేకపోవడం, మృఎతురాలికి ఇల్లు కూడా లేకపోవడంతో కుటుంబ సభ్యులు ఇబ్బంది పడుతున్న విషయం తెలిసుకున్న పారామౌంట్ ఫౌండేషన్ అధినేత వెనిగండ్ల సురేష్ వెంటనే మహా ప్రస్థానం వాహనాన్ని వారి వద్దకు పంపించారు. అలాగే అంత్యక్రియలకు కావలసిన ఏర్పాట్లను కూడా పూర్తి చేయాలని తమ సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. రాత్రంతా లక్ష్మి మృఎతదేహాన్ని కుటుంబ సభ్యులు పారామౌంటు వైకుంతరథంలోనే ఉంచారు. ఉదయాన్నే అంత్యక్రియలు కుటుంబ సభ్యుల పర్యవేక్షణలో పారామౌంట్ సిబ్బంది సిబ్బంది దగ్గరుండి కార్యక్రమాన్ని పూర్తి చేసి వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించారు. పారామౌంట్ బిల్డింగ్స్ వారి నిర్వహణలో ఎంతోకాలంగా జగ్గయ్యపేట, నందిగామ నియోజకవర్గాలలో మూడు వైకుంత రథాల ద్వారా అంతిమయాత్రలకు ఉచిత సేవలు అందిస్తున్నారు. కాగా కొందరు నిరుపేదలు, అనాధలు చనిపోయిన సందర్భాలలో అంత్యక్రియలు చేయుటకు ఆర్థిక స్తోమత లేని వారికి పారామౌంట్ ఫౌండేషన్ అంత్యక్రియలకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ఉచితంగా అందించాలని నిర్ణయం తీసుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అవసరమైన వారు ఈ నెంబర్ ను 9010009111 సంప్రదించ వలసిందిగా కోరారు.



## షర్మిల చేసిన తప్పిదం అదే : విజయసాయి రెడ్డి

● ఏపీకి వచ్చి కాంగ్రెస్‌లో చేరడం ఆమె చేసిన రాజకీయ తప్పిదమన్న వైసీపీ నేత ● 2014లోనే వైసీపీకి ఎన్డీఏలో చేరమని ఆఫర్ వచ్చిందని వెల్లడి ● తాము కాదన్నాకే టీడీపీతో బీజేపీ జతకట్టిందని స్పష్టీకరణ

వైసీపీ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యుడు విజయసాయి రెడ్డి ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలపై ఓ టీవీ ఛానెల్కు ఇచ్చిన ఇంటర్వ్యూలో సంచలన వ్యాఖ్యలు చేశారు. షర్మిల తెలంగాణలో పార్టీ పెట్టినప్పుడు తాము ఏమీ అనలేదని, కానీ ఏపీకి వచ్చి కాంగ్రెస్లో చేరడం ఆమె చేసిన రాజకీయ తప్పిదం అని అన్నారు. ఆమె వెనుక ఎవరు ఉన్నారో కూడా అందరికీ తెలుసని విజయసాయి అన్నారు. అలాగే సీఎం జగన్తో షర్మిల రాజకీయంగా విభేదించిన మాట వాస్తవమేనన్నారు. ఇక ఎన్డీఏలో వైసీపీ చేరికపై కూడా ఆయన మాట్లాడుతూ.. 2014లోనే తమకు ఆ ఆఫర్ వచ్చిందన్నారు. తాము తిరస్కరించిన తర్వాతే టీడీపీతో బీజేపీ జతకట్టినట్లు ఆయన పేర్కొన్నారు. వైసీపీ ఏ పార్టీతో జతకట్టే ప్రసక్తే లేదన్నారు. గతంలో కొన్ని అంశాలవారీగానే తాము ఎన్డీఏకి మద్దతు ఇచ్చామన్నారు. అలాగే వాలంటీర్ల విషయంలో తన మాటలను వక్రీకరించిన విషయాన్ని ఈ సందర్భంగా విజయసాయి గుర్తు చేశారు. వాలంటీర్లు తమ కార్యకర్తలని తాను అనలేదని, తమ ప్రభుత్వం నియమించిన వారు అని మాత్రమే చెప్పానన్నారు.

# జగన్ పాము లాంటి వాడు

● కొల్లూరులో చంద్రబాబు విమర్శలు ● బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గం కొల్లూరులో ప్రజాగళం సభ ● సీఎం జగన్‌పై విమర్శల వర్షం కురిపించిన చంద్రబాబు ● వైసీపీలో రౌడీలున్నారు, మంచివాళ్లున్నారు అంటూ వ్యాఖ్యలు ● తమకు రౌడీలు అక్కర్లేదని, మంచివాళ్లు టీడీపీలోకి రావొచ్చని ఆహ్వానం

బాపట్ల జిల్లా : టీడీపీ అధినేత చంద్రబాబు బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గం కొల్లూరులో ప్రజాగళం సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ సీఎం జగన్ పై విమర్శనాస్త్రాలు సంధించారు. ఓటు వేసే వారిని కాటు వేసే రకం అతను అని విమర్శించారు. ఐదేళ్ల పాటు ఈ ముఖ్యమంత్రి ఎప్పుడైనా బయటికి వచ్చాడా? ఎవరినైనా కలిశారా? అని ప్రశ్నించారు. పేద ప్రజలకు తన ఇంటి తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయని చంద్రబాబు స్పష్టం చేశారు. వైసీపీలో రౌడీలు ఉన్నారు, మంచివాళ్లు ఉన్నారని.... రౌడీలు తమకు అక్కర్లేదని, మంచివాళ్లు టీడీపీలోకి రావాలని పిలుపునిచ్చారు. ఈ ముఖ్యమంత్రి మీటింగులకు వస్తున్నాడంటే రోడ్లన్నీ తవ్వాలి, చెట్లన్నీ నరకాలి అని ఎద్దేవా చేశారు. సభకు రాకపోతే పింఛను కట్, రేషన్ కట్, అమ్మ ఒడి లేదు అని అన్నారు. కొందరు మాత్రం నువ్వేమీ ఇవ్వకపోయినా ఫర్వాలేదు... మళ్లీ బాబు వస్తాడు... అన్నీ ఇస్తాడు అని ఇటువైపుకు వచ్చేస్తున్నారు అని చంద్రబాబు వివరించారు. మొన్న, నిన్న నేను, పవన్ కల్యాణ్ ఉభయ గోదావరి జిల్లాల్లో పర్యటిస్తే గోదావరి గర్జించింది, మేం ఉన్నాం మీకు అండగా అని జనం పోటెత్తారు. నా జీవితంలో ఎప్పుడూ అలాంటి సభలు చూడలేదు, ఆడబిడ్డలు నీరాజనాలు పలికారు. ఈ ప్రాంతాన్ని గతంలో తుపానులు దెబ్బతీశాయి. కానీ తుపానుల కంటే ఈ అసమర్థ ముఖ్యమంత్రి నిర్వాకాలే ఎక్కువ దెబ్బతీశాయి. ఇవాళ పంట బీమాను కూడా రద్దు చేసిన దుర్మార్గుడు ఈ ముఖ్యమంత్రి. కనీసం ధాన్యం కొనే పరిస్థితులు ఉన్నాయా? తుపాను వస్తే కనీసం ఈ ముఖ్యమంత్రి మిమ్మల్ని పరామర్శించడానికి వచ్చాడా? కానీ నేను వచ్చాను. ఈ ఐదేళ్లలో ముఖ్యమంత్రి ఐదు సార్లయినా రైతులతో మాట్లాడాడా? ఏ పొలానికైనా వెళ్లాడా? ఇప్పుడు రైతులపై మొసలి కన్నీరు కార్చుతున్నాడు. మొన్న వచ్చాడు... రెడ్ కార్పెట్ వేసి స్టేజ్ కట్టి తుపాను బాధితులను, వరదను చూస్తున్నాడు. ఒకప్పుడు ఓట్ల కోసం నెత్తిన చెయ్యి పెట్టాడు, ముద్దులు పెట్టాడు... ఆ తర్వాత పిడిగుద్దులే గుద్దులు. నిన్నటిదాకా పరదాల చాటున తిరిగాడు... ఇప్పుడు పరదాలు వదలిపెట్టి మళ్లీ నాటకాలు, మోసాలతో వస్తున్నాడు. నాడు నేను పట్టిసీమను కట్టాను. కానీ ఈ అహంకారి ప్రజావేదిక విధ్వంసంతో మొదలుపెట్టి, పట్టిసీమను కూడా ఉపయోగించుకోకుండా ముందుకువెళ్లాడు. పోలవరం పూర్తి చేసి, నదులు అనుసంధానం చేస్తే గుంటూరు జిల్లాలో రెండు పంటలు కాదు, మూడు పంటలకు నీళ్లిచ్చే అవకాశం ఉండేది. పోలవరం ప్రాజెక్టును మేం 72 శాతం పూర్తి చేశాం. కానీ ఒక ఉన్మాద ముఖ్యమంత్రి ఏం తెలియకపోయినా, తెలిసినట్టు నటించి పోలవరాన్ని ముంచేశాడు. అమరావతి మన రాజధాని. ఒకప్పుడు హైదరాబాద్ ను అభివృద్ధి చేశాను. ఆ నమ్మకంతో అమరావతిని అభివృద్ధి చేయాలనుకున్నాను. నేను ఇచ్చిన పిలుపుతో, నా మీద నమ్మకంతో 35 వేల ఎకరాల భూమిని 29 వేల మంది రైతులు స్వచ్ఛందంగా ఇచ్చారు... ఇది ప్రపంచంలో ఎక్కడా జరగలేదు... అదీ మన విశ్వసనీయత. కానీ ఈ దుర్మార్గుడు మొదట అమరావతి రాజధాని అంగీకరిస్తానన్నాడు... ఆ తర్వాత మూడు రాజధానులు అంటూ మూడు ముక్కలాట ఆడాడు. రాష్ట్రాన్ని తల లేని మొండెంలా చేసిన అలాంటి వాళ్లకు ఓట్లు వేస్తారా? అమరావతి రాజధాని వచ్చుంటే... మన పిల్లలు హైదరాబాద్, చెన్నై వెళ్లనవసరం లేకుండా ఇక్కడే బ్రహ్మాండమైన యూనివర్సిటీలు వచ్చుండేవి. ఉదయం వెళ్లి చదువుకుని సాయంత్రానికి ఇంటికి వచ్చేవాళ్లు. మీ పిల్లలు ఇక్కడే ఉద్యోగాలు చేసే అవకాశం వచ్చేది... ఎవరైనా పనులు చేసుకోవాలనుకున్నా ఇక్కడే చేసుకునే వీలుండేది. పాచిపనులు చేసుకోవాలనా, ఆటోలు నడుపుకోవాలన్నా మనం హైదరాబాద్, బెంగళూరు, చెన్నై వెళ్లాల్సిన దౌర్భాగ్యం నెలకొంది. అందుకే ఇలాంటి



వాడికి ఎలాంటి శిక్ష వేయాలో మే 13న మీరే నిర్ణయించాలి. ఈ ముఖ్యమంత్రిది ఒక విచిత్రమైన వ్యక్తిత్వం... నా ఎస్సీలు అంటాడు... భస్మాసురుడి మాదిరిగా వాళ్ల నెత్తిమీదే చేయి పెడతాడు. పాము తాను పెట్టిన గుడ్లను తానే మింగేస్తుంది. ఈయన కూడా అంతే... ఎవరైతే ఓటు వేస్తారో వారినే కాటేస్తాడు. ఈ ప్రభుత్వంలో ఎక్కువమంది బలైంది షెడ్యూల్డ్ కులాల వారు. నా ఎస్సీలు అంటూ సబ్ ప్లాన్ లేకుండా చేసిన దుర్మార్గుడు ఇతను. మాస్కు పెట్టుకోలేదని విక్రమ్ అనే దళితుడ్ని కొట్టి చంపేశారు. డ్రైవర్ ను చంపిన ఎమ్మెల్సీని పక్కనబెట్టుకుని తిరుగుతున్నాడు. మాస్కు అడిగిన డాక్టర్ సుధాకర్ ను పిచ్చివాడిలా చేసి అతడి చావుకు కారణమయ్యారు! దళితుల కోసం మేం 27 పథకాలు తీసుకువస్తే అవన్నీ రద్దు చేశాడు. దళితులకు ఇన్నోవాలు ఇచ్చాను, అంబేద్కర్ విదేశీ విద్య తెచ్చాను... అంబేద్కర్ పేరు తీసేసి జగన్ తన పేరు పెట్టుకుని అంబేద్కర్ ను అవమానించాడు. దళితులకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. బెస్ట్ అవైలబుల్ స్కూళ్లు ఇప్పుడు లేవు. దళిత ద్రోహి ఈ ముఖ్యమంత్రి. దళితులు ఈ ముఖ్యమంత్రికి ఓటేస్తారా అని అడుగుతున్నా? మీకు విధ్వంసక పాలన కావాలా, అభివృద్ధి పాలన కావాలా? సంక్షేమ పాలన కావాలా, లేక సంక్షోభ పాలన కావాలా? మీ బిడ్డలకు ఉద్యోగాలు కావాలా, లేక గంజాయి కావాలా? డ్రగ్స్ కావాలో మీరే ఆలోచించుకోవాలి అంటూ చంద్రబాబు ప్రసంగించారు.

## సోనియానే ఎదిరించారు.. పవన్ ఎంత?



విజయవాడ : టీడీపీ అధినేత చంద్రబాబుపై వైసీపీ ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాస్ విమర్శలు గుప్పించారు. ఓ వైపు రాష్ట్రం అప్పుల ఊబిలో ఉందని విమర్శిస్తున్న చంద్ర బాబు... ఇప్పుడు ఎన్నికలు రావడంతో ప్రతి ఇంటికి రెండు పథకాలు ఇస్తానని అబద్ధపు ప్రచారం చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ ఖజానాలో డబ్బులు లేనప్పుడు సంక్షేమ పథకాలు ఇస్తానని ఎలా హామీ ఇస్తున్నారని ప్రశ్నించారు. విజయవాడ నగర అభివృద్ధిని చంద్రబాబు విస్మరించారని... ఆయనకు విజయవాడలో తిరిగే అర్హత లేదని అన్నారు. కక్ష సాధింపులను పాల్పడేది చంద్రబాబేనని వ్యాఖ్యానించారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ చేస్తున్న హెచ్చరికలకు జగన్ భయపడరని వెల్లంపల్లి అన్నారు. ఆరోజుల్లోనే కేంద్రంలో ఉన్న సోనియాగాంధీని ఎదిరించిన వ్యక్తి జగన్ అని... పవన్ వంటి పిల్ల రాజకీయ నాయకుల వ్యాఖ్యల గురించి మాట్లాడుకోవడం అనవసరమని చెప్పారు. పిఠాపురంలో పవన్ గెలిచిన తర్వాత మాట్లాడాలని ఎద్దేవా చేశారు. సినిమా యాక్టర్ల గురించి ఎవరూ భయపడరని అన్నారు. జగన్ బస్సు యాత్రకు విజయవాడ నగర ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని చెప్పారు.

## హైకోర్టులో పిటిషన్ వేసిన చంద్రబాబు, లోకేశ్, అచ్చెన్నాయుడు, నారాయణ



విజయవాడ : టీడీపీ అధినేత చంద్రబాబు మరోసారి ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. చంద్రబాబుతో పాటు యువనేత నారా లోకేశ్, టీడీపీ ఏపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, మాజీ మంత్రి పి.నారాయణ కూడా పిటిషన్లు వేశారు. తమపై నమోదైన కేసుల వివరాలను ఇప్పించాలని వారు హైకోర్టును కోరారు. ఈ పిటిషన్లపై హైకోర్టు విచారణ జరిపింది. ఈ నెల 16లోగా కేసుల వివరాలను ఇవ్వాలని డీజీపీని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 16కు వాయిదా వేసింది. ఎన్నికల నామినేషన్ పత్రాల దాఖలు సమయంలో తమపై ఉన్న కేసుల వివరాలను కూడా అభ్యర్థులు అందజేయాల్సి ఉంది. వారిచ్చే సమాచారంలో ఏ ఒక్కటి మిస్ అయినా వారిపై అనర్హత వేటు పడే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలోనే, వీరంతా కేసుల వివరాలను కోరారు.

## ప్రజాశాంతి పార్టీకి కుండ గుర్తు

● ఉబ్బితబ్బిబ్బయిన కేఏ పాల్ ● ప్రజాశాంతి పార్టీకి ఇటీవల కుండ గుర్తు కేటాయించిన ఈసీ ● కుండ గొప్పదనాన్ని వివరించిన కేఏ పాల్ ● తమ విజయానికి ఇదే నిదర్శనం అని వెల్లడి



విజయవాడ : కేఏ పాల్ నాయకత్వంలోని ప్రజాశాంతి పార్టీ గత ఎన్నికల్లో హెలికాప్టర్ గుర్తుపై పోటీ చేసింది. ఈసారి ఆ పార్టీ గుర్తు మారింది. రాబోయే ఎన్నికల కోసం ప్రజాశాంతి పార్టీకి ఎన్నికల సంఘం కొన్ని రోజుల కిందట కుండ గుర్తు కేటాయించింది. దీనిపై కేఏ పాల్ ఇవాళ ప్రెస్ మీట్ పెట్టారు. చేతిలో కుండ పట్టుకుని, కుండ విశిష్టతను వివరించారు. కుండ జీవాన్ని ఇస్తుందని, సత్యాన్ని, మంచిని ఇస్తుందని అన్నారు. కుండ గుర్తు రావడం పట్ల కన్నీరు ఉబికి వస్తోందని అన్నారు. మన విజయానికి కుండ గుర్తే నిదర్శనం అని పార్టీ శ్రేణులను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. అయ్యో... మనకు ఎన్నికల గుర్తు ఇవ్వరేమో అని బాధపడిన వాళ్లు ఉన్నారు... ఇంకా ఎవరికైనా అనుమానం ఉందా? ఏపీ, తెలంగాణ హైకోర్టుల్లో నేనే స్వయంగా హాజరై వాదనలు వినిపించి ఈ కుండ గుర్తు సంపాదించుకొచ్చాను. ఇప్పటికైనా ఒకటి ఆలోచించండి... స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను అడ్డుకుని, ఎన్నికలను పోస్ట్ పోన్ చేయించిన వ్యక్తి ఏపీలో 60 లక్షల ఉద్యోగాలు ఇవ్వలేడా? మా 33 సూత్రాల్లో ఆరు గుర్తుంచుకున్నా చాలు. మా ప్రజాశాంతి పార్టీని గెలిపించుకోండి... విశాఖపట్నంలో నన్ను ఎంపీగా గెలిపించుకోండి... 175 అసెంబ్లీ స్థానాల్లో 100 మందిని గెలిపించుకోండి... మీ జీవితాలు మార్చుకోండి అని కేఏ పాల్ పిలుపునిచ్చారు.

## బాబు నివాసంలో ఎన్డీయే సమావేశం

● దాదాపు రెండు గంటల పాటు చర్చ ● ఉమ్మడి మేనిఫెస్టో, తదుపరి ఎన్నికల ప్రచార శైలిపై నిర్ణయాలు ● పాల్గొన్న జనసేనాని పవన్ కళ్యాణ్, బిజేపి అధ్యక్షురాలు పురందేశ్వరి ● ప్రత్యేక అతిధులుగా జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్‌సింగ్, మాజీ మంత్రి సిద్దార్థనాథ్ సింగ్



అమరావతి: తెలుగుదేశం అధినేత చంద్రబాబు నివాసంలో ఎన్డీయే కూటమి నేతల సమావేశం దాదాపు రెండు గంటల పాటు సాగింది. చంద్రబాబుతో జనసేనాని పవన్ కల్యాణ్, రాష్ట్ర భాజపా అధ్యక్షురాలు పురందేశ్వరి, జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్‌సింగ్, మాజీ మంత్రి సిద్ధార్థనాథ్ సింగ్‌లు సమావేశమై కీలక అంశాలపై చర్చించారు. ఉమ్మడి మేనిఫెస్టో, తదుపరి ఎన్నికల ప్రచార శైలి, భవిష్యత్తు కార్యాచరణ, క్షేత్రస్థాయి పరిస్థితులపై చర్చించినట్టు సమాచారం. పరస్పర మార్పు కోరుకుంటోన్న వివిధ స్థానాలపైనా కూటమి నేతల మధ్య చర్చ జరిగినట్టు తెలుస్తోంది. ప్రధాని మోదీ పాల్గొనే బహిరంగ సభల నిర్వహణపైనా నేతలు చర్చించారు. ఫోన్ ట్యాపింగ్, కొందరు ఉన్నతాధికారుల ఏకపక్ష వైఖరి, తదితర అంశాలపై నేతల మధ్య చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది.

బూత్, అసెంబ్లీ, పార్లమెంట్ పరిధిలో సమావేశాలు నిర్వహించాలని ఎన్డీయే నేతలు నిర్ణయించారు. ప్రచార వ్యూహం, ఎన్నికల నిర్వహణ పరిశీలనకు రాష్ట్ర స్థాయి కమిటీ ఏర్పాటుచేయాలని నిర్ణయించారు. ఓట్ల బదిలీపై క్షేత్రస్థాయిలో ఫలితాలు సాధించేలా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. గోదావరి జిల్లాల్లో కూటమి సభల విజయంపై నేతలు సంతృప్తి వ్యక్తంచేశారు. సాధ్యమైనన్ని ఎక్కువ చోట్ల ఉమ్మడి సభలు నిర్వహించాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. అధికార దుర్వినియోగంపై ఎప్పటికప్పుడు ఈసీకి ఫిర్యాదు చేయాలని నేతలు సూచించారు. కూటమి తరఫున మోదీ, అమిత్ షా, నడ్డా, రాజ్‌నాథ్‌సింగ్ పాల్గొనేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని, 25 లోక్‌సభ, 160కి పైగా అసెంబ్లీ స్థానాల్లో గెలుపే లక్ష్యంగా ప్రచారం చేయాలని నిర్ణయానికి వచ్చారు ఎన్నికల్లో మూడు పార్టీల మధ్య సమన్వయం కోసం బూత్ లెవల్, అసెంబ్లీ లెవల్ నుంచి పార్లమెంట్ స్థాయి వరకు ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించాలని ఈ భేటీలో నిర్ణయించారు. ప్రచారం, ఎన్నికల నిర్వహణ వ్యవహారాలను పరిశీలించేందుకు, వ్యూహాలను సిద్ధం చేసేందుకు రాష్ట్ర స్థాయి కమిటీని ఏర్పాటు చేయాలని సమావేశంలో ఖరారు చేశారు. ఓట్ల బదిలీపై క్షేత్ర స్థాయిలో ఫలితాలు సాధించేలా తీసుకోవాల్సిన చర్యలపై కూడా నేతలు మాట్లాడుకున్నారు. చాలా ప్రాంతాల్లో నేతలు మంచి సమన్వయంతో వెళ్తున్నారని, ఇది మంచి పరిణామమని నేతలు అభిప్రాయపడ్డారు. గోదావరి జిల్లాల్లో జరిగిన కూటమి సభల గ్రాండ్ సక్సెస్‌పై నేతలంతా సంతృప్తి వ్యక్తం చేశారు. ఉమ్మడి సభలు కార్యకర్తలకు ఉత్సాహాన్ని ఇస్తున్నాయని అభిప్రాయపడ్డారు.

## లోకేశ్ ఫోన్ హ్యాకింగ్‌పై సీఈసీకి లేఖ రాసిన కనకమేడల



విజయవాడ : టీడీపీ అగ్రనేత నారా లోకేశ్ కు చెందిన ఐఫోన్ ను ట్యాపింగ్, హ్యాకింగ్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆపిల్ సంస్థ భద్రతా సందేశం పంపడం ఏపీ రాజకీయాల్లో కలకలం రేపుతోంది. ఈ విషయంపై టీడీపీ నాయకత్వం మండిపడుతోంది. తాజాగా, లోకేశ్ ఫోన్ హ్యాకింగ్ అంశాన్ని టీడీపీ సీనియర్ నేత కనకమేడల రవీంద్ర కుమార్ కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లారు. గుర్తు తెలియని ఏజెన్సీల ద్వారా పెగాసస్ సాఫ్ట్ వేర్ సాయంతో లోకేశ్ ఫోన్ ను ట్యాప్ చేసినట్టు ఐఫోన్ నుంచి అలర్ట్ లు వచ్చాయని కనకమేడల కేంద్ర చీఫ్ ఎలక్షన్ కమిషనర్ కు లేఖ రాశారు. లోకేశ్ కు ఇలాంటి అలర్ట్ మెసేజ్ లే మార్చి నెలలో కూడా వచ్చాయని కనకమేడల సీఈసీకి తెలిపారు. దీనిపై చర్యలు తీసుకోవాలని కోరారు. డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి, ఇంటెలిజెన్స్ అధిపతి పీఎస్సార్ ఆంజనేయులు అధికార పార్టీకి కొమ్ముకాస్తున్నారని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. వారిద్దరి విషయం ఇప్పటికే పలుమార్లు కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి తీసుకువచ్చామని కనకమేడల తన లేఖలో వివరించారు. ఎన్డీయే కూటమిలోని నేతల పట్ల వారు వివక్ష పూరితంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు.

## హిందూపురంలో బాలకృష్ణ నామినేషన్‌కు ముహూర్తం ఖరారు



విజయవాడ : ఏపీలో సార్వత్రిక ఎన్నికలకు ఈ నెల 18న నోటిఫికేషన్ విడుదల కానుంది. ఈ నెల 18 నుంచి 25 వరకు నామినేషన్లకు అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నామినేషన్ వేసేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. ఈ నెల 19న ఆయన హిందూపురంలో నామినేషన్ దాఖలు చేయనున్నారు. రేపటి నుంచి బాలకృష్ణ ఎన్నికల ప్రచార బరిలో దిగనున్నారు. స్వర్ణాంధ్ర సాకార యాత్ర పేరుతో బాలకృష్ణ ఎన్నికల ప్రచారం సాగించనున్నారు. బాలయ్య కదిరి నుంచి ఎన్నికల ప్రచారం చేపట్టనున్నారు. అనంతరం, ఈ నెల 25 నుంచి ఉత్తరాంధ్రలో కూటమి అభ్యర్థుల తరఫున ప్రచారంలో పాల్గొంటారు. కాగా, ఏపీలో ఏప్రిల్ 26న నామినేషన్ల పరిశీలన ఉంటుంది. మే 29 వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం కల్పించారు. రాష్ట్రంలో మే 13న అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికలు ఒకే విడతలో జరగనున్న సంగతి తెలిసిందే.

# ఏలూరి దెబ్బకు విరిగిన ఫ్యాన్ రెక్కలు

● పర్చూరు వైసీపీకి భారీ షాక్.. వైసీపీ ఖేల్ ఖతం ● ఎమ్మెల్యే ఏలూరి ఆధ్వర్యంలో భారీ చేరికలు, క్యూకడుతున్న నేతలు ● చిన్నగంజాం మండలం నుంచి సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ జడ్పిటిసిలు చేరిక ● వెయ్యికి పైగా కుటుంబాలు టిడిపిలో చేరిక ● నెల రోజులుగా టిడిపిలోకి భారీగా వలసలు ● పార్టీ ఆవిర్భావం నుంచి టిడిపితోనే మత్స్యకారులు ● బడుగు, బలహీన వర్గాలతో ఎమ్మెల్యే ఏలూరికి ప్రత్యేక అనుబంధం ● జనసేన పొత్తుతో ఏలూరి వెంటే కాపులు ● నియోజకవర్గంలో 20 వేల మందికి రెండు సెంట్లు స్థలం అందిస్తా ● మీకు అండగా ఉంటా.. ఐక్యంగా పనిచేసి భారీ మెజారిటీ సాధిద్దాం ● భారీ కార్ల ర్యాలీతో క్యాంపు ఏలూరి కార్యాలయానికి వైసీపీ శ్రేణులు ● తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి



సూర్యప్రతినిధి, ఒంగోలు : పర్చూరు పసుపుగా మారింది.. ఏలూరి దెబ్బకు ఫ్యాన్ రెక్కలు విరిగిపడ్డాయి.. వైకాపాపై ప్రజల్లో నమ్మకం పోయింది.. ఏలూరి చెంతకు వైకాపా నాయకులు క్యూకడుతున్నారు.. ఎటుచూసిన ఏలూరి నాయకత్వానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు.. పదులుకాదు, వందలుకాదు వేల కుటుంబాలు ఏలూరి వెంటనడిచేందుకు సంసిద్ధమైనారు.. దిక్కుతోచనిస్థితిలో మతిపోయేలా ఏలూరి ఎన్నికల ఎత్తుగడలకు ఫ్యాన్‌పార్టీ ఖేల్‌ఖతం అయ్యిందని ప్రజలు అంటున్నారు.. నాపై నమ్మకంతో నాతో వచ్చిన మీకు అండగా ఉంటాను..మనమందరం ఐక్యంగా పనిచేసి భారీ మెజార్టీ సాధిద్దాం అని బాపట్ల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. పర్చూరు వైసిపికి భారీ షాక్ తగిలింది. చిన్నగంజాం మండలం పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, వైసిపి పార్టీ శ్రేణులు తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే ఏలూరి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పెద్దగంజాం సర్పంచ్ నక్కల కృష్ణ , పెద్దపల్లి పాలెం సర్పంచ్ సైకం మణి, చిన్నగంజాం మాజీ జెడ్పిటిసి కొక్కిలిగడ్డ విష్ణు నారాయణ ,

మాజీ సర్పంచ్‌లు రాజుబంగారుపాలెంకు చెందిన కుక్కల బురకాయల రెడ్డి, పెద్దగంజాం మాజీ సర్పంచ్ ఆట్ల పెద్ద సిద్ధారెడ్డి, చిన్నగంజా మాజీ సర్పంచ్ కుంభ నాగమణి, ఎంపిటీసీ మనపోలు రాంబాబు రెడ్డి, సొసైటీ అధ్యక్షుడు ఆసోది వెంకటేశ్వర రెడ్డిలు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అలాగే చిన్నగంజాం మండల పరిధిలోని పెద్దగంజాం పెద్దపల్లెపాలెం, రాజుబంగారుపాలెం, మోటుపల్లి, కొత్తపాలెం రామచంద్రయ్య నగర్, మున్నంవారిపాలెం, చిన్నగంజాం గ్రామాలకు చెందిన వెయ్యి మంది ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.

**నాటి మాటను పూర్తిచేసి నేడు ఓటు అడిగా :** ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ ఉమ్మడి గుంటూరు ప్రకాశం జిల్లాలో అత్యంత వెనుకబాటుకు గురైన మండలం చిన్నగంజాం మండలం అన్నారు చిన్నగంజాం మండల అభివృద్ధికి గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా రూపురేఖలు మార్చానన్నారు. చిన్నగంజాం మండలం ప్రజల చిరకాల స్వప్నం ఎన్టీఆర్ వారధిని నిర్మించి మళ్లీ ఓటు అడుగుతానని చేసిన ప్రతిజ్ఞ నెరవేర్చి మళ్లీ ఎన్నికల్లో ఆ బ్రిడ్జిపై నడుచుకుంటూ వచ్చి ఓటు అడిగానని గుర్తు చేశారు. చిన్నగంజాం మండల ప్రజల దాహార్తిని తీర్చేందుకు 32 ఎకరాలలో ఆగం ట్యాంకు నిర్మాణం చేపట్టి సురక్షిత మంచినీరు అందించారని వివరించారు. రానున్న తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల ప్రజల ఆర్థిక స్వావలం మనకు అద్భుతమైన ప్రణాళిక రచించినట్లు ఆయన తెలిపారు. ఎస్సి,రెడ్డి, మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధికి బాటలు వేస్తామన్నారు.

**20 వేల మందికి రెండు సెంట్ల స్థలం అందిస్తా :** నియోజకవర్గంలో 20వేల మందికి రెండు సెంట్లు స్థలం అందిస్తా అందించేందుకు అధినేత చంద్రబాబును సైతం ఒప్పించానన్నారు. నాపై నమ్మకంతో వచ్చిన మీకు అండగా అండగా ఉంటానన్నారు. ఏ కష్టం వచ్చినా తనకు మీ కుటుంబ సభ్యుడిగా ఉంటానని పేర్కొన్నారు. జగన్ అరాచక పాలనలో ఐదేళ్లు అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడ్డారన్నారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలో వచ్చిన రోజు ప్రజల ఆశలు ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తారని అనుకున్నానని జగన్ అందరి ఆశలను తలకిందులు చేసి ప్రజల డబ్బును అక్రమంగా దోచుకున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో భారీ మెజారిటీ సాధించేందుకు నాయకులందరూ కలిసికట్టుగా ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రశాంతమైన ఆకుపచ్చ పర్చూరు ఆధునిక పర్చూరు తన లక్ష్యమన్నారు.

**బడుగు బలహీన వర్గాలకు అండగా :** తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షుడు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు నియోజకవర్గం లో గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమం పర్చూరు చరిత్రలో నిలిచిపోతుంది. 70 ఏళ్ల స్వాతంత్ర్య లో జరగని అభివృద్ధిని ఎమ్మెల్యే ఏలూరి ఐదేళ్లలో చేసి చూపించి కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టారు. దీంతో ఎస్సీ ఎస్టీ రెడ్డి సామాజిక వర్గీయులు ఎమ్మెల్యే ఏలూరి వెంట కలిసి నడుస్తున్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి బీసీ వర్గాలు మత్స్యకారులు ఆ పార్టీలో కీలక భూమిక పోషిస్తున్నారు. రాష్ట్రంలో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల నేపథ్యంలో ప్రజా కూటమి పొత్తుల్లో భాగంగా జనసేన తోపాటు కాపు నేతలంతా ఏలూరి కి పెద్ద ఎత్తున మద్దతు తెలుపుతున్నారు.

**జై కొట్టిన చిన్నగంజాం :** చిన్నగంజాం మండలం నుంచి వైసీపీ శ్రేణులు ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే ఏలూరికి జై కొట్టారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో ఒకేరోజు వెయ్యి మంది వైసీపీ నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరి కొత్త రికార్డును సృష్టించారు. వందలాది వాహనాలు 200 కార్లతో చిన్నగంజాం మండలానికి చెందిన వైసిపి నేతలు భారీ కార్ల ర్యాలీతో క్యాంపు ఏలూరి కార్యాలయానికి చేరుకొని ఏలూరి వెంట నడుస్తామని ప్రతిన భునారు. ఏలూరు వెంట నడిచేందుకు వచ్చిన వైసీపీ నాయకులు కార్యకర్తలను ఎమ్మెల్యే ఏలూరి అక్కున చేర్చుకొని అందరికీ భరోసాగా ఉంటానని హామీ ఇచ్చారు. ఏ కష్టం వచ్చినా క్షణంలో వాలుతానని... ఇకనుంచి అంతా నా కుటుంబ సభ్యులు లేనట్టు వారి గుండెలను హత్తుకున్నారు. చిరకాల స్వప్నం నెరవేర్చి మాట తప్పని నేతగా... అభివృద్ధి ప్రదాతగా వారి గుండెల్లో చెరగని ముద్ర వేసిన ఏలూరి విజయానికి బాసటగా ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. ప్రజలందరి దీవెనలతో పర్చూరు నియోజకవర్గ చరిత్రలో హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా ఎమ్మెల్యే ఏలూరి అఖండ మెజారిటీతో చరిత్ర సృష్టించనున్నారు

## జగన్‌కు ఇదే చివరి బస్సు యాత్ర

విజయవాడ : మేమంతా సిద్ధం బస్సు యాత్రే సీఎం జగన్ కు చివరి బస్సు యాత్ర అని భానుప్రకాశ్ రెడ్డి అన్నారు. జగన్ చెప్పే మాటలకు, చేతలకు సంబంధం ఉండదని విమర్శించారు. మద్య నిషేధం చేస్తామని చెప్పిన జగన్... మద్యం అమ్మకాల్లో కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. రాష్ట్రం జే బ్రాండ్ మద్యం తాగి ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారని చెప్పారు. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు వస్తున్న వారిని వైసీపీ నేతలు వాటాలు అడుగుతున్నారని మండిపడ్డారు. దొంగ ఓట్లు, కరెన్సీ నోట్లతో మళ్లీ గెలవాలని జగన్ చూస్తున్నారని చెప్పారు. ఏపీలో ఆర్థిక మంత్రి లేరని... అప్పుల మంత్రి ఉన్నారని ఎద్దేవా చేశారు. వచ్చే ఎన్నికల్లో ఏపీలో ఎన్డీయే కూటమి విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

## కర్ణాటకలో పవన్ కల్యాణ్ ప్రచారం

విజయవాడ : జనసేనాని పవన్ కల్యాణ్ కర్ణాటకలో బీజేపీ అభ్యర్థుల తరఫున ప్రచారం చేస్తారంటూ జరుగుతున్న ప్రచారంపై జనసేన పార్టీ స్పందించింది. కర్ణాటక రాష్ట్రంలోని రాయచూరులో బీజేపీ తరఫున ఈ నెల 17న పవన్ కల్యాణ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారనే వార్తలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయని వెల్లడించింది. ఈ వార్తల్లో నిజం లేదని స్పష్టం చేసింది. ఈ నెల 17న టీడీపీ అధినేత చంద్రబాబుతో కలిసి పవన్ కల్యాణ్ కృష్ణా జిల్లాలో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని జనసేన పార్టీ వివరించింది. ఈ పర్యటన ఇప్పటికే ఖరారయ్యిందని పేర్కొంది.

IIFL FINANCE | గోల్డ్ లోన్స్

PUBLIC NOTICE

The branch of IIFL Finance Ltd. located at H.No. 7-1-321/2,TDP Centre, Bandarugudem, Manuguru - 507117, Telangana, will be shifted to below mentioned address with effect from 15th April, 2024.

New Address: IIFL Finance Ltd., H.No. 1-1-31/3, Main Road, TDP Centre, Manuguru - 507117, Telangana 500008, Telangana. Contact No. 94918 92563.

All existing services can be availed at the new Location.

పబ్లిక్ నోటీస్

ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ లిమిటెడ్ ఇ. నెం 7-1-321/2, టి.డి.పి. సెంటర్ బండారు గూడెం, మణుగూరు తెలంగాణ, కింద పేర్కొన్న చిరునామాకు 15 ఏప్రిల్ , 2024 నాటి నుండి మారనుంది.

కొత్త చిరునామా: ఐఐఎఫ్ఎల్ మెయిన్ రోడ్డు, ఇ. నెం. 1-1-31/3, మెయిన్ రోడ్, టి.డి.పి. సెంటర్, మణుగూరు - 507117, తెలంగాణ. సంప్రదించు నంబర్లు: 94918 92563.

అమలులో ఉన్న అన్ని సేవలు కొత్త ప్రదేశంలో కూడా అందుబాటులో ఉంటాయి.

సూర్య
విజయవాడ
శనివారం
13 ఏప్రిల్ 2024



# సంపాదకీయం

editpage@suryaa.com

మొదటి ప్రపంచ యుద్ధం (1914-18) ముగిసిన వేళలవి. యుద్ధం మిగిల్చిన క్షతగాత్రులు, అధిక ద్రవ్యోల్బణ దుస్థితి అనుభవంలోకి వచ్చిన రోజులవి. అధిక పన్నులు, అంటువ్యాధులతో సామాన్య ప్రజాజీవనం తల్లడిల్లిన సమయమది. ఐక్యకూటమిగా జాతీయోద్యమం పుంజుకున్న సందర్భమది. దాదాపు 13 లక్షల భారతీయ జవాన్లు విదేశాల్లో సేవలందించిన ఘడియలవి. దాదాపు 43,000 మంది భారతీయ సైనికులు అమరత్వం పొందిన కష్టకాలమది. భారతీయ జవాన్లలో బ్రిటీష్ వలసపాలన వ్యతిరేకంగా తిరుగుబాటు భావనలు రగులుతున్న సంధి కాలమది. భారత్‌లో స్వాతంత్ర్య పోరాట జ్వాలలు ఎగిసిన రోజులవి. రౌలట్ చట్టంతో తిరుగుబాట్లను అణచివేయడానికి, నిర్బంధించడానికి, అనుమానితుల్ని అరెస్టు చేయడానికి వైస్రాయ్‌లకు విశేష అధికారాలు కట్టబెట్టిన దుర్మార్గపు పాలన చూసిన వేళలవి.

13 ఏప్రిల్ 1919 ఆదివారం రోజు భారత స్వాతంత్ర్య పోరాటంలోనే బ్రిటీష్ అధికారుల అమానవీయ, రాక్షస దుర్వర్తనగా జలియన్‌వాలా భాఘ్ నరమేధ ఉదంతం చరిత్రలో నిలిచి పోయింది. అమృత్‌సర్ స్వర్ణదేవాలయ సమీపాన ఉన్న జలియన్‌వాలా భాఘ్ పార్కులో జరిగిన సాయంకాల అహింసాయుత సమావేశంలో పాల్గొన్న దేశ పౌరులు, వైశాఖీ వేడుకల్లో నిరాయుధులైన ప్రజలు సంతోష సాగరంలో మునిగి ఉన్నారు. రౌలెట్ చట్టానికి విరుద్ధంగా సమావేశం ఏర్పాటు చేశారనే ఆవేశంతో బ్రిగేడియర్-జనరల్ రెగినాల్డ్ డైయ్యర్ అనాలోచిత, అహం

## జలియన్‌వాలా భాఘ్ నరమేధం..!

కారపూరిత ఆదేశంతో దాదాపు 50 మంది సాయుధ బ్రిటీష్ ఇండియన్ ఆర్మీ జవాన్లు ముందస్తు హెచ్చరికలు లేకుండా ఘోరమైన ఫైరింగ్ ప్రారంభించారు. ఈ విచక్షణారహిత, భయంకర 10 నిమిషాల కాల్పుల్లో పిల్లలు, స్త్రీలు, పురుషులు 379 మంది అమాయక పౌరులు, దేశభక్తులు ప్రాణాలు కోల్పోగా, 1,200లకు పైగా అమాయక ప్రజలు గాయపడటం జరిగింది. అమృత్‌సర్‌లో సమావేశాలను రద్దు చేశారనే జనరల్ డైయర్ ప్రకటన తెలియని అమాయకులు తమ సన్నిహితులైన దేశభక్తులు సత్యపాల్, సైఫుద్దీన్‌ల అరెస్టులను వ్యతిరేకిస్తూ జరుపతల పెట్టిన శాంతియుత సమావేశంతో పాటు పౌరులు వైశాఖీ పండుగను కూడా నిర్వహించుచుండిరి. అకస్మాత్తుగా, దుర్మార్గంగా జరిగిన 1,650 రౌండ్ల ఆర్మీ ఫైరింగ్ నరమేధంలో వందలాది ప్రాణాలు గాల్లో కలవడం దేశవాసుల్లో ఆవేశాగ్ని రగిల్చింది. భారత జాతీయ కాంగ్రెస్ వివరాల ప్రకారం ఈ నరమేధంలో 1,000కి పైగా అమరులుకాగా, 1,500 మందికి పైగా గాయపడ్డారని తెలిపారు. భారతీయ దేశభక్తులు ఈ దురంతానికి వ్యతిరేకంగా బ్రిటీష్ వలసపాలన అంతానికి సహాయ నిరాకరణోద్యమానికి నాంది పలికారు. షహీద్ భగత్ సింగ్‌లో విప్లవాగ్ని రగిల్చిన సంఘటనగా జలియన్‌వాలా భాఘ్ నిలిచింది. 1920లో జరిగిన ఈ దుర్ఘటన స్థలంలో స్మారక స్థూపాన్ని నిర్మించాలని భారత జాతీయ కాంగ్రెస్ తీర్మానించింది. 1961 ఏప్రిల్ 13న ఈ స్మారక స్థూపం అప్పటి రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్ చేతుల మీదుగా ప్రారంభించబడింది. జలియన్‌వాలా భాఘ్‌లో నిరంతరాయంగా మండే అఖండ జ్వాలలు, భవన గోడలపై బులెట్ తగిలిన గుర్తులు, తోటలోని బావిలో దూకి మరణించిన జ్ఞాపకాలు నేడు చూపరులలో దేశభక్తిని, కర్తవ్యాన్ని జాగృతం చేస్తున్నాయనటంలో అతిశయోక్తి లేదు.

జలియన్‌వాలా భాఘ్ మారణకాండకు వందేళ్లు దాటింది. ఈ దేశభక్తి కలిగిన భారతీయులు ఈ దుర్ఘటనను ఇంకా మరిచి పోలేదు. బ్రిటీష్ పాలకుల దుశ్చర్యలో ప్రాణాలర్పించిన అమాయక ప్రజల త్యాగాల పునాదుల మీద స్వర్ణ భారతాన్ని నిర్మించడానికి అందరం కంకణ బద్ధులమవుదాం, అఖండ భారతదేశాన్ని అగ్రరాజ్యంగా రూపొందించుకుందాం.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com
SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H.
NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# దేశ మంతటా మద్యం కుంభకోణంపై చర్చోపచర్చలు

- పెద్ద తలకాయలు ఉండటంతో మరింత హాట్ టాపిక్
- కొసమెరుపు గా ఢిల్లీ లిక్కర్ స్కామ్ నిందితురాలుగా కవిత అరెస్టు
- ఈడీ దూకుడుకు తోడుగా రంగంలోకి దిగిన సీబీఐ
- దీంతో అటు ఈడీ, ఇటు సీబీఐ నిందితురాలిగా తీహార్ జైల్లో మరికొన్నాళ్లు
- ముడుపులపై ఈడీ కాన్సన్‌ట్రేట్ - కవిత వాట్సాప్ చాట్‌పై సీబీఐ ఫోకస్



అవధూత రవీంద్ర
తెలంగాణ బ్యూరో- 77994 57144

గల్లీ నుంచి ఢిల్లీ వరకూ ఎక్కడ చూసినా.. ఎక్కడ విన్నా ఇదే పేరు వినిపిస్తోంది. ఇందులో పెద్ద తలకాయలు ఉండటంతో మరింత హాట్ టాపిక్‌గా మారింది. ఈ కేసులో సీబీఐ, ఈడీ దూకుడుగా ముందుకెళ్తున్నాయి.మాజీ సీఎం కేసీఆర్ కూతురు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ నిందితురాలు. ఎమ్మెల్సీ కవిత ఇప్పటికే తీహార్‌కు చేరిన ఆమె.. ఇప్పుడప్పుడే బయటికి వచ్చే అవకాశమే లేదా? కటకటాలకే కవిత అంకితం కానున్నారా? ఇప్పటి వరకు ఈడీతోనే తలప్రాణం తోకకొస్తున్న కవితకు ఇప్పుడు సీబీఐ రూపంలో మరో టెన్షన్ స్టార్టయ్యిందా? ఈడీ బెయిల్ ఇచ్చినా కవిత బయటికి రాలేరా? ఇంతకీ సీబీఐ అరెస్ట్‌తో కవిత ఎలాంటి రిస్క్‌లో పడ్డారు? కల్వకుంట్ల కవితకు సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ షాకిచ్చింది. ప్రస్తుతం ఈడీ జ్యూడిషియల్ కస్టడీలో భాగంగా తీహార్ జైలులో ఉన్న కవితను.. ఇప్పుడు లెటెస్ట్‌గా సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ అరెస్ట్ చేసింది. అంటే ఆమె ప్రస్తుతమున్న సెల్‌లోనే అటు ఈడీ, ఇటు సీబీఐ నిందితురాలిగా ఉంది.

నిజానికి రెండు రోజుల క్రితం కోర్టు పర్మిషన్‌తో తీహార్‌లోనే కవితను విచారించింది సీబీఐ.. ఆ తర్వాత రౌజ్ అవెన్యూ కోర్టులో సీబీఐ కవితను అరెస్ట్ చేసేందుకు అప్లై చేసుకుంది. కోర్టు వెంటనే అనుమతిచ్చింది. దీంతో ఇప్పుడు కవితను ఆఫీషియల్‌గా అరెస్ట్ చేసింది సీబీఐ. సో మళ్లీ ప్రొసిజర్ షురూ కానుంది. మళ్లీ రిమాండ్ కోసం పిటిషన్ వేయనుంది. ఆతర్వాత కస్టడీ కోరనుంది. కోర్టు కనుక మళ్లీ కస్టడీ విధిస్తే.. ఈడీలాగానే. కవితను మళ్లీ సీబీఐ అధికారులు విచారించనున్నారు. ఈడీ ముడుపులపై కాన్సన్‌ట్రేట్ చేస్తే సీబీఐ కవిత వాట్సాప్ చాట్‌పై ఫోకస్ చేసింది.. లిక్కర్ స్కామ్‌లో నిందితుడిగా ఉన్న బుచ్చిబాబు ఫోన్ నుంచి అధికారులు వాట్సాప్ చాట్ రివకరీ చేశారు.. ఆ చాట్‌లో కవిత పేరు ఉన్నట్టు తెలుస్తోంది.. ఎట్ ది సేమ్ టైమ్. ఆప్‌కు వంద కోట్ల ముడుపులు చెల్లించిన తర్వాత.. కొన్న భూముల డాక్యుమెంట్స్‌పై ఫోకస్ చేసింది సీబీఐ.. ఇప్పుడు వీటిపైనే కవిత నోటి నుంచి సమాధానాలు రప్పించే పరిస్థితి ఉంది.

సో ఓవరాల్‌గా చూస్తే కవిత ఈ కేసులో మరింత కూరుకుపోయినట్టు క్లియర్ కట్‌గా కనిపిస్తోంది.ఇక్కడొక పాయింట్ ఉంది. ఈ కేసుల్లో ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీస్ ఇప్పటి వరకు చార్జ్‌షీట్ వేయలేదు. మార్చి 15న ఈడీ కవితను అరెస్ట్ చేసింది.. అంటే ఆ రోజు నుంచి 90 రోజుల పాటు చార్జ్‌షీట్ వేసేందుకు టైమ్ ఉంది.. సో అప్పటి వరకు ఆమెకు బెయిల్ వచ్చే అవకాశం దాదాపు లేనట్టే.. అంటే జూన్ వరకు ఇదే సీన్ ఉంటుంది. ఇప్పుడు అంటే ఏప్రిల్ 11న సీబీఐ కవితను అరెస్ట్ చేసింది.. సో ఇప్పుడు సీబీఐకు 90 రోజుల టైమ్ ఉంది చార్జ్‌షీట్ వేసేందుకు.. అప్పటి వరకు కవిత బయటికి రాలేని పరిస్థితి.. అంటే ఈడీ కేసులో కవితకు బెయిల్ వచ్చినా.. సీబీఐ అరెస్ట్ చేసింది కాబట్టి.. ఆమె తీహార్‌ను విడిచి బయటికి రాలేని పరిస్తితి.. దీన్ని బట్టి చూస్తే కవిత కటకటాలను వీడి రావడం కాస్త కష్టంగానే కనిపిస్తుంది.అయితే దర్యాప్తు సంస్థలు ఆరోపిస్తున్న విధంగా తనకు ఎలాంటి ఆర్థిక పరమైన లాభం చేకూరలేదన్నారు. లిక్కర్ కేసులో తాను బాధితురాలినని, రెండేళ్ల నుంచి కేసు విచారణ ఎటూ తేలడం లేదన్నారు. ఈ మేరకు ఎమ్మెల్సీ కవిత 4 పేజీల లేఖను మీడియాకు విడుదల చేశారు

కవిత రెగ్యులర్ బెయిల్ పిటిషన్ ఈ నెల 16న విచారణ జరపనుంది.. ఇప్పుడు కోర్టు బెయిల్ మంజూరు చేసిన లాభం లేని పరిస్థితి. అయితే కవితను సీబీఐఅరెస్ట్ చేయడంపై న్యాయ పోరాటం చేస్తామంటున్నారు ఆమె తరపు లాయర్లు.. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా సీబీఐ అధికారులు ఎలా అరెస్ట్ చేస్తారు? అనేది వారి క్వశ్చన్. మరి దీనిపై కోర్టు ఎలా రియాక్ట్ అవుతుందన్నది ఇప్పుడు ఇంట్రెస్టింగ్ మారింది. సీబీఐ తరపు న్యాయవాది ప్రాథమిక హక్కులకు ఎలాంటి విఘాతం కలిగించలేదన్నారు. ఎలాంటి నిబంధనలు తాము ఉల్లంఘించలేదని కోర్టుకు తెలిపారు. జైల్ అధికారులకు ముందుగా సమాచారం ఇచ్చామన్నారు. కవిత భర్తకు కూడా అరెస్ట్ గురించి చెప్పామని న్యాయమూర్తికి చెప్పారు. ఈ కేసు విషయంలో కవితను నేరుగా మాట్లాడించారు న్యాయమూర్తి. ముందు రోజు రాత్రి 10.30కు జైల్ అధికారులు తనకు అరెస్ట్ గురించి చెప్పారని కోర్టుకు తెలిపారు. ఆ తరువాత తన న్యాయవాదులతో మాట్లాడాలి అని జైలు అధికారులతో చెప్పానన్నారు. తన భర్తకు కూడా ఫోన్ చేసి మాట్లాడానని కోర్టుకు వివరించారు కవిత.

కవిత ఆడిటర్ బుచ్చిబాబు వాంగ్మూలం ప్రకారం ఇందులో విజయ్ నాయర్, మాగుంట శ్రీనివాసులు సహా అనేక మంది ముఖ్యనేతలు ఉన్నట్లు స్పష్టమవుతోందని చెబుతోంది సీబీఐ. సౌత్ గ్రూప్ నుంచి రూ. 100 కోట్లు సమీకరించినట్లు వాట్సప్ చాట్ ధృవీకరిస్తోందని చెబుతున్నారు సీబీఐ తరపు న్యాయవాదులు. దీనికి సంబంధించిన సాక్ష్యాలను, ఆధారాలను కోర్టుకు అందజేశామన్నారు. అందుకే ఆమెను విచారించాలని ఢిల్లీ స్పెషల్ కోర్టు న్యాయమూర్తిని కోరుతోంది సీబీఐ. ఈ కేసులో విచారణ జరిపితే మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందంటోంది.ఇంతకీ ఈ లిక్కర్ కేసు గురించి ఓ సారి పరికిస్తే...దేశ రాజధాని ఢిల్లీలో గతంలో 60 శాతం మద్యం దుకాణాలు ప్రభుత్వ, 40 శాతం ప్రైవేటు ఆధ్వర్యంలో ఉండేవి. అయితే వాటిని 100శాతం ప్రైవేటుకు అప్పగించాలని 2020లో ఆప్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆప్ సర్కార్ నిర్ణయం మేరకు 2021 జనవరి 5న లిక్కర్ పాలసీ రూపకల్పనకు ఢిల్లీ ప్రభుత్వం మంత్రుల బృందంతో కూడిన ఓ కమిటీ వేసింది. డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియా, సత్యేంద్ర జైన్, కైలాశ్ గెహ్లోట్ ఈ బృందంలో ఉన్నారు. వాళ్లంతా కలిసి రెండు నెలల తర్వాత కొత్త లిక్కర్ పాలసీని అందించారు. ఈ కొత్త లిక్కర్ పాలసీని ఆప్ సర్కార్..మే 21, 2021న ఎలాంటి సవరణలు లేకుండానే ఆమోదించింది. ప్రభుత్వానికి భారీగా ఆదాయం తగ్గి, షాపుల నిర్వాహకులకు అతి భారీ లాభం వచ్చేలా పాలసీ రూపొందింది. దాదాపు నాలుగు నెలలు పెండింగ్ పెట్టిన తర్వాత 2021 నవంబర్‌లో కేజ్రీవాల్ సర్కార్ తీసుకొచ్చిన కొత్త లిక్కర్ పాలసీకి ఢిల్లీ లెఫ్టనెంట్ గవర్నర్ ఓకే చెప్పారు. దీంతో 2021లో కేజ్రీవాల్ ప్రభుత్వం కొత్త మద్యం పాలసీని అమల్లోకి తీసుకొచ్చింది. మద్యం అమ్మకాలకు ప్రభుత్వం టెండర్లు పిలిచి ప్రైవేటు వ్యక్తులకు షాపులను అప్పగించింది. దీనికి గాను వారి నుంచి లైసెన్స్ ఫీజు వసూలు చేసింది. కొత్త ఎక్సైజ్ పాలసీకి అనుగుణంగా ఢిల్లీలో 849 మద్యం దుకాణాలు తెరుచుకున్నాయి. ఈ పాలసీ అమలు సమయంలో లైసెన్స్ ఫీజులను కూడా ప్రభుత్వం భారీగా పెంచింది. కొత్త మద్యం పాలసీ అమల్లోకి వచ్చిన తర్వాత ఎల్-1 లైసెన్స్ కోసం కాంట్రాక్టర్లు రూ.5 కోట్లు చెల్లించాల్సి ఉండగా, గతంలో రూ.25 లక్షలు కాంట్రాక్టర్లు చెల్లించాల్సి వచ్చేది. అదేవిధంగా ఇతర కేటగిరీల్లో లైసెన్స్ ఫీజులు కూడా గణనీయంగా పెంచింది ఆప్ సర్కార్. దీంతో బడా మద్యం కంట్రాక్టర్లకు మాత్రమే మార్కెట్లో లైసెన్సులు లభించాయి. ఢిల్లీ ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త పాలసీ ప్రకారం.. మద్యం హెూం డెలివరీ, మద్యం షాపులు తెల్లవారుజామున 3 గంటల వరకు తెరుచుకునే వెసులు బాటు ఉంది. మద్యం ధరల విషయంలో ప్రైవేటు వ్యాపారులు స్వేచ్ఛగా వ్యవహరించే అవకాశం ఉంది. అంటే ధరలను వారి ఇష్ట ప్రకారం పెంచుకోవచ్చన్నమాట. లైసెన్సుల జారీ విషయంలోనూ అపరిమిత డిస్కౌంట్లను కేజ్రీవాల్ ప్రభుత్వం ఆఫర్ చేసింది. ఈ వెసులుబాట్ల ద్వారా ప్రభుత్వానికి వచ్చే ఆదాయాన్ని 27 శాతం పెంచుతున్నామని, అదనంగా రూ.8,900 కోట్లు ప్రభుత్వ ఖజానాలోకి చేరుతాయని కేజ్రీవాల్ ప్రభుత్వం అప్పట్లో ప్రకటించింది.

అయితే 2022 ఏప్రిల్‌లో ఢిల్లీ చీఫ్ సెక్రెటరీగా నరేష్ కుమార్ నియమితులయ్యారు. ఉద్యోగంలో చేరగానే కొత్త లిక్కర్ పాలసీని క్షుణ్ణంగా స్టడీ చేసిన నరేష్ కుమార్..లిక్కర్ పాలసీ రూపకల్పనలోనే అవకతవకలు జరిగాయని..మద్యం దుకాణాల కేటాయింపులోనూ తప్పులు జరిగినట్లు గుర్తించి దీనిపై ఓ రిపోర్ట్ ని రెడీ చేసి లెఫ్టినెంట్ గవర్నర్ కు అందించారు. దీంతో ఈ విషయంపై కేంద్ర హెూం శాఖ కార్యదర్శి అజయ్ భల్లాకు లెఫ్టినెంట్ గవర్నర్ లేఖ రాశారు. జులై 22, 2022న ఆ లేఖ పరిగణనలోనికి తీసుకుని సీబీఐ దర్యాప్తునకు కేంద్ర హెూం శాఖ ఆదేశాలు జారీ చేసింది.

అయితే ఓ వైపు చీఫ్ సెక్రెటరీ నివేదిక రూపొందిస్తున్న సమయంలోనే కొత్త లిక్కర్ పాలసీని రద్దుచేస్తున్నట్లు కేజ్రీవాల్ ప్రభుత్వం ప్రకటించింది. తాము ఆశించిన స్థాయిలో ప్రభుత్వ ఆదాయం పెరగడం లేదని అందుకే కొత్త పాలసీని రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది ఆప్ ప్రభుత్వం. కవిత అరెస్ట్ తర్వాత ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌కు కూడా డేంజర్ బెల్స్ మోగుతున్నట్టు కనిపిస్తోంది. ఎందుకంటే కవితను అరెస్ట్ చేసిన తర్వాతే కేజ్రీవాల్‌ను అదుపులోకి తీసుకుంది ఈడీ.. సేమ్ ఇప్పుడు సీబీఐ కూడా ఇదే పద్ధతిని రీపిట్ చేసే అవకాశం కనిపిస్తోంది.. త్వరలోనే కేజ్రీవాల్‌ను కూడా సీబీఐ అధికారులు విచారించే అవకాశం ఉంది.

ఆయన కూడా బెయిల్ కోసం పోరాడుతున్నారు. ఈ సమయంలో సీబీఐ ఆయనను అరెస్ట్ చేస్తే పరిణామాలు మరింత మారడం ఖాయం కానుంది. కేజ్రీవాల్ కావొచ్చు.. కవిత కావొచ్చు.. వీరిద్దరికి బెయిల్ విషయంలో ససేమీరా అంటోంది ఈడీ.. ఎందుకంటే వీరు సమాజంలో చాలా పేరు ప్రఖ్యాతలు ఉన్నవారు. బయటికి వస్తే సాక్షులను బెదిరించే చాన్స్ ఉందంటున్నారు. కోర్టు కూడా వారి మాటలను అంగీకరిస్తోంది. బెయిల్ ఇవ్వడం లేదు. ఇప్పుడిదే బాటలో సీబీఐ నడుస్తుంది అనడంలో ఎలాంటి డౌట్ లేదు. రీజన్స్‌తోనే వారికున్న డెడ్‌లైన్‌ను ఫుల్ ఫ్లెడ్జ్‌గా ఉపయోగించుకునే చాన్స్ ఉంది. చివరి నిమిషం వరకు చార్జ్‌షీట్ వేసే అవకాశం కూడా లేదు. ఇన్‌కేస్ చార్జ్ షీట్ వేస్తే నిందితులు వెంటనే బెయిల్ కోరే అవకాశం ఉంది. అందుకే ఆ చాన్స్ ఇచ్చే మూడ్‌లో లేవు ఏజన్సీస్.. సో ఈడీ కావొచ్చు. సీబీఐ కావొచ్చు. ఇప్పట్లో చార్జ్‌షీట్ వేసే చాన్సేస్ అయితే దాదాపు సున్నా మరి అప్పటి వరకు కవిత, కేజ్రీవాల్ తీహార్ జైలు, రౌజ్ ఎవెన్యూ కోర్టు చుట్టూ తిరగడం ఖాయంగా కనిపిస్తోంది. ఇప్పుడు కవిత బయటకు రావాలంటే ఈడీ కేసులోనే కాదు సీబీఐ కేసులోనూ బెయిల్ తెచ్చుకోవాల్సి ఉంటుంది. ఈ పరిణామాలు చూస్తుంటే ఢిల్లీ లిక్కర్ కేసు..కవితను గట్టిగానే పట్టుకున్నట్టు కనిపిస్తోంది.

# భారత్‌లో బీబీసీకి తెర

- ఊహించని రీతిలో ప్రసారాలు నిలపేసిన భారత ప్రభుత్వం
- ఇది మీడియా రంగానికి మరో హెచ్చరికే
- గుజరాత్ అల్లర్లలో మోడీ అంటూ డాక్యుమెంటరీ ప్రసారం చేయటమే కారణం
- దీంతో బిబిసీ భారత కార్యాలయాలపై వరుస ఐటి దాడులు
- భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ నిబంధనల పై ఆంక్షలు

డా.కోలాహలం రామ్ కిశోర్.
9849328496.

మన దేశంలో బ్రిటిష్ బ్రాడ్ కాస్టింగ్ కార్పొరేషన్ (బీబీసీ) 1940 నుండి తన పసారాలను నిరంతరాయంగా ప్రసారం చేసిన ఘన చరిత్ర ఉంది.ఇప్పుడు భారత ప్రభుత్వ చర్యతో ఊపిరాడని బీబీసీ తన వార్తా ప్రసారాలను నిలిపివేసింది.ఇది మీడియా రంగానికి మరో హెచ్చరిక వంటిదే .ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఎఫ్.డీ.ఐ. నిబంధనలలో అనేక మార్పులు తెచ్చింది. ఈ నూతన నిబంధనల మేరకు కేంద్ర ఐటీ శాఖ బీబీసీ కార్యాలయాలపై నిరుడు దాడులు చేసింది. దాని పర్యవసానంగా జరిగిన పరిణామంలో బీబీసీ తన కార్యకలాపాలను భారత్ లో నిలిపివేసింది.

ఇంతకు బీబీసీ చేసిన మహాపరాధం ఏమిటంటే... గుజరాత్ లో గోద్రా అల్లర్లలో జరిగిన మరణకాండ వెనక నేటి ప్రధాని ,ఆనాటి గుజరాత్ రాష్ట్ర ముఖ్యమంత్రి నరేంద్ర మోడీ పాత్ర గురించిన డాక్యుమెంటరీని బీబీసీ ప్రసారం చేయటమే, కేంద్ర ప్రభుత్వ ఆగ్రహానికి అసలు కారణం.ఇంతకు అసలు మూల కారణాలను పరిశీలిస్తే... మోడీని, లేదా సంఘపరివార శక్తులకు వ్యతిరేకంగా ఎవరైనా వాస్తవాలను వెల్లడిస్తే వారిని వేటాడటం ,హింసించడమే కేంద్ర ప్రభుత్వం పరమ లక్ష్యంగా పెట్టుకుంది. అందుకు అనుగుణంగా పత్రికా స్వేచ్ఛకు ,భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ నిబంధనల పై ఆంక్షలను చట్టం బిగిస్తుందనీ మరోసారి రుజువయింది.ప్రస్తుతం దేశంలో అన్ని ప్రధాన జాతీయ పత్రికలు, ప్రసార,ప్రచార సాధనాలు 90 శాతం మోదీ మిత్రుడు అదానీ హస్తగతం అయింది. కనుక దివా రాత్రులు కేంద్ర ప్రభుత్వ అనుకూల వార్తలే ప్రసారం అవుతాయి. ఇంటర్నెట్ లోనూ,సోషల్ మీడియా మాధ్యమాల్లోనూ కేంద్ర ప్రభుత్వ అనుకూల సమాచారమే మీడియాలో కనిపిస్తుంది.

గత సంవత్సరం బీబీసీ కార్యాలయాల్లో ఇన్ కం టాక్స్ డిపార్ట్ మెంట్ అధికారులు సోదాలు నిర్వహించారు. అనేక ప్రశ్నలు సంధించారు, అనేక వీడియోలు,ఇతర ఆఫీసు ఫైళ్ళు స్వాధీనం చేసుకున్నారు.ఇలా కేంద్రం వేధింపులు సాగించి సంవత్సరం కూడా పూర్తి కాకముందే బీబీసీ చేతులెత్తేసింది.భారత్‌లో తన న్యూస్ రూమును మూసివేసింది. ఇండియాలో నలుగురి బీబీసీ మాజీ ఉద్యోగులతో ఏర్పాటు చేసిన "కలెక్టివ్ న్యూస్ రూమ్" పేరిట ఏర్పడిన ప్రైవేటు లిమిటెడ్ కంపెనీకి బీబీసీ ప్రచురణ లైసెన్సును అప్పగించింది. ఇలా అప్పగించడం ఓ అసాధారణమైన చర్య. అంతర్జాతీయంగా ప్రసార సేవలు అందిస్తున్న ఓ ప్రతిష్టాత్మక పబ్లిక్ సంస్థ తన కార్యకలాపాలను ఇలా హఠాత్తుగా నిలిపివేయటం ప్రపంచంలో ఇదే మొదటిసారి.ఎంతైనా ఇది మన దేశ స్వేచ్ఛాయుత ప్రజాస్వామిక విలువల ప్రతిష్టకు మాయని మచ్చ.

బ్రిటన్ వెలుపల మన దేశంలోనే బీబీసీ కార్యకలాపాలు పెద్ద ఎత్తున నడుస్తుండటం ప్రత్యేకంగా పేర్కొనదగినది.

మన దేశంలో1940 మేలో ప్రసారాలను ప్రారంభించిన బీబీసీ ఇండియా బ్యూరోలో ఇప్పుడు సుమారు 200 మంది సిబ్బంది పని చేస్తున్నారు. 2002లో జరిగిన గుజరాత్ అల్లర్లపై బిబిసి ఒక డాక్యుమెంటరీని ప్రసారం చేసింది.ఈ డాక్యుమెంటరీ ఒక్క ఇండియాలో తప్ప ప్రపంచవ్యాప్తంగా అందుబాటులో ఉంది.ఇప్పుడు ఆనాటి గోద్రాలో జరిగిన అల్లర్ల విషయంలో లోతైన విషయాలు,మన దేశంలో మీడియా ప్రసారం చేయని విషయాలు మన ప్రజలకంటే ప్రపంచానికి ఈ డాక్యుమెంటరీ విషదంగా తెలియపరిచింది. ఆ డాక్యుమెంటరీలో బాధితుల ఇంటర్వ్యూలు, ప్రత్యక్ష సాక్షుల కథనాలు, ఆడియో,వీడియోలు జరిగిన విషయాన్ని ,మానవ మారణ హెూమాన్ని కళ్ళకు కట్టిందని ప్రపంచ మీడియా ద్వారా తెలియవచ్చింది.



ఇలా డాక్యుమెంటరీని ప్రసారం చేసిన కొద్ది రోజులకే గత సంవత్సరం ఫిబ్రవరి నెలలో ఢిల్లీ,ముంబై ప్రాంతాలలో ఆ సంస్థ కార్యాలయాలపై ఇన్ కం ట్యాక్స్ డిపార్ట్ మెంట్ అధికారులు మూకుమ్మడి గా దాడులు చేసింది.సూక్ష్మంగా బీబీసీ కార్యాలయాల్లోనూ, బీబీసీ ఉద్యోగుల,పాత్రికేయుల ఇండ్లలోనూ సోదాలు క్షుణ్ణంగా జరిపింది. కేంద్ర ప్రభుత్వ వేధింపులకు గురిచేసినా, ఆ సంస్థ మన దేశంలో తన కార్యకలాపాలను నిలిపివేయడానికి లేదా ప్రసారాల స్థాయి తగ్గించడానికి ఇష్టపడలేదు. ఉద్యోగుల సంఖ్యలో కోతలు విధించలేదు. అదే సమయంలో క్రమంగా ఆర్థిక ఇబ్బందులు తీవ్రం కావడంతో బీబీసీని కొనసాగించటం కష్టమైపోయింది. దేశీయ డిజిటల్ మార్కెట్ రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్.డీ.ఐ.) పరిమితి 26 శాతం మాత్రమేనని నూతన నిబంధనలను 2021లో కేంద్ర విధించింది. ఆ పరిమితి దాటిన కంపెనీలు తమ విదేశీ పెట్టుబడులను నియంత్రణలకు అనుగుణంగా తగ్గించుకోవాలి. లేదా మూత వేసుకోవాల్సి ఉంటుంది.

బీబీసీ ఇండియాలో 99.9 శాతం ఎఫ్.డీ.ఐ. ఉండడంతో ఆ కొత్త నిబంధన బీబీసీ కి గుదిబండగా మారింది. ఈ నేపథ్యంలో విధిలేని పరిస్థితుల్లో బీబీసీ తన కార్యకలాపాలను నిలిపివేయాలని కఠిన నిర్ణయం తీసుకోవాల్సిన రావడం విచారకరమైన విషయం. తాజా పరిణామాలపై బీబీసీ న్యూస్ డిప్యూటీ సీ.ఓ.ఓ. జోనాథన్ మన్రో మాట్లాడుతూ "భారత్ లో బీబీసీ మనుగడకు చారిత్రకంగా గత 84 సంవత్సరాల ఘన చరిత్ర ఉంది.వార్తా ప్రసారలలో అత్యంత వేగంగా, విశ్వసనీయ సమాచారం చేర వేయటంలో ప్రేక్షకుల ప్రయోజనాలకే తాము తొలి ప్రాధాన్యత ఇచ్చాం" అని పేర్కొన్నారు. దానిని మరింత ముందుకు తీసుకెళ్లడానికి 'కలెక్టివ్ న్యూస్' ఏర్పాటు దోహదపడుతుందని ఆశా భావాన్ని ఆయన వ్యక్తం చేసారు. ఆయన విశ్వాసం,కోరిక నెరవేరాలని ఆకాంక్షిద్దాం.

"జర్నలిజం మౌలిక సూత్రాల విషయంలో తాము ఎవరితోనూ రాజీ పడబోమని,ఏలాంటి ఒత్తిడులకు తాము తలవొగ్గేది లేదనీ,తమ వెనుక బీబీసీ చారిత్రిక ప్రతిష్ట అండగా ఉన్నదని," 'కలెక్టివ్ న్యూస్ రూమ్' సీఈఓ స్పష్టం చేయడం అర్థదాయకం.

మీడియా గొంతు నొక్కడం ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం నిత్య కృత్యంగా ఉంది. పాత్రికేయుల్ని జైళ్ళలో కుక్కడం, స్వతంత్ర వార్త సంస్థలు, పోర్టల్స్ పై "ఉపా" వంటి అప్రజాస్వామిక చట్టాలను ప్రయోగించడం మనం చూస్తున్నాం. న్యాయస్థానాలు, అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థలు, కొన్ని సందర్భాల్లో అభిశంసిస్తున్నా, బీజేపీ కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో తమ పట్టుదల వీడటం లేదు. 'ప్రపంచ పత్రికా స్వేచ్ఛ ఇండెక్స్' లో మొత్తం 180 దేశాల్లో భారత్ 161 స్థానంలో ఉండటం మన దేశాని ఏ మాత్రం గౌరవ ప్రదం కాదు. పైగా సిగ్గుచేటు కూడా! ఈ దుస్థితి పోవాలంటే ప్రస్తుత కార్పొరేట్, మత్తతత్వ కూటమి పాలన అంతం కావాల్సిందే తప్ప మరొక మార్గం లేదు. అందుకు ప్రజలంతా నడుం బిగించాలి.

# ప్రజాస్వామ్య విలువలపై అంబేద్కర్ ఆలోచనలు

భారత దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ కూలితే మొట్ట మొదటి బాధితులు దళిత,గిరిజనులు, మైనారిటీ, అణగారిన వర్గాలు. వీళ్ళ నిశ్శబ్దం సామాజిక వ్యవస్థలపై రాజ్య ప్రభావాన్ని చాల నగంగా మన కళ్ళ ముందుకు ఆవిష్కరిస్తుంది. ఇది వారి నిశ్శబ్దం లాగా చూడకుండా రాజ్యం వారిని ఎలా సైలెన్సింగ్ చేస్తుందో చూడాలి.ఈ విషయం పైన ఇంకొంచెం లోతుగా మరి ముఖ్యంగా డాక్టర్ అంబేద్కర్ గారి ఆలోచనలతో విశ్లేషించాలి. రాజకీయ ప్రజాస్వామ్య, సామాజిక ఉద్యమాల విజయానికి అవసరమైన పరిస్థితుల దృష్టికోణంలో నుంచి ఆలోచించాలి. డాక్టర్ అంబేద్కర్ దృష్టిలో, ప్రజాస్వామ్యం అంటే ఒక రూపం, ఒక పద్ధతి, నెత్తురు చుక్క పడకుండా ప్రజల జీవితాలలోని సామాజిక, ఆర్థిక అంశాల్లో విప్లవాత్మక మార్పులను తీసుకువచ్చే వ్యవస్థ. అలాగే, ప్రజాస్వామ్య విలువలను సామాజిక సంబంధాలలో మాత్రమే వెతకాలనీ, అదొక జీవనవిధానం అంటారు, అది ప్రజలను, సమాజాన్ని కలిపి ఉంచే వ్యవస్థ అని కూడా అంటారు.ప్రజాస్వామ్యాన్ని నిర్వచించడమే కాకుండా అది అనేక చిక్కులు నుండి అధిగమించడానికి గల ఉపకరణాలను అందిస్తుందని అంబేద్కర్ ఆలోచించారు. ప్రజాస్వామ్య దృక్కోణం ఎల్లప్పుడు సామాజిక ధోరణిలో ఉండాలని, రాజకీయ కోణంలో చూడకూడదని వారు అభిప్రాయపడ్డారు. సోదరభావం, సమూహ భావం వంటివి మాత్రమే సామాజిక సంబంధాలను గట్టిపరుస్తాయి. అంబేద్కర్ గారి అభిప్రాయంలో రక్తపు చుక్క రాలకుండా విప్లవాత్మకమైన మార్పులు రావాలంటే అవి సామాజిక సంబంధాలలో మాత్రమే రావాలి.అయితే ఇప్పటివరకు భారత ప్రజాస్వామ్య ప్రయాణం అంత సాఫీగా, సులభంగా ఏమి జరగలేదు. భారత దేశ స్వతంత్ర, ప్రజాస్వామ్య ఫలాలను భారతీయ జనాభాలో ఎక్కువ శాతం అనుభవించ లేదు. నీరు, విద్య, ఆరోగ్యం వంటి కనీస సౌకర్యాలు ఇప్పటికీ వారికి అందుబాటులోలేని పరిస్థితి. ప్రజాస్వామ్యంలో సవాళ్లు, పరిమితులు, వైఫల్యాల గురించి, సెప్టెంబర్ 1943లో ఢిల్లీలో జరిగిన ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ వర్కర్స్ స్టడీ క్యాంపులో ప్రసంగిస్తూ డాక్టర్ అంబేద్కర్ "పార్లమెంటరీ ప్రజాస్వామ్యం అనేది వంశపారంపర్య పాలిత వర్గం, వంశపారంపర్య పాలక వర్గం" మధ్య ఉన్న సైద్ధాంతిక విభజన, ఆ విభజన క్రమంగా జఠిలంచేసి పాలిత వర్గాలు అనుసరించేలా చేశారు. ఇప్పుడున్న రూపంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం పేదలకు గాని, కార్మిక వర్గం లేదా అణగారిన వర్గాలకు గాని పనికిరాదని కూడా ఆయన అన్నారు. ఒకవేళ అది విజయవంతం అవ్వాలంటే ఈ కులాలు, కార్మిక వర్గాలు ప్రభుత్వంలో క్రియాశీలమైన బాధ్యత పోషించాలి. రెండవది పెట్టుబడిదారీ, మత తత్వ పార్టీలతో దూరంగా ఉండాలని కూడా ఆయన సూచించారు. అలా జరగక, ఒకవేళ పార్లమెంటరీ ప్రజాస్వామ్యం విఫలమైతే, అది తిరుగుబాటు, అరాచకం, మతతత్వానికి దారి తీస్తుంది అని అన్నారు. అయితే ఒక విజయవంతమైన ప్రజాస్వామ్యానికి ఎటువంటి పరిస్థితులు అవసరం? ఆ పరిస్థితులను డాక్టర్ అంబేద్కర్ ఆర్థిక, సామాజిక నిర్మాణంలో చూశారు. ప్రతి ఒక్కరికి రాజకీయ భావవ్యక్తీకరణ స్వేచ్ఛ, ప్రాథమిక హక్కులు ఉండటం. మరో మాటలో చెప్పాలంటే, రాజకీయ ప్రజాస్వామ్యం విజయం సాధించాలంటే సామాజిక, ఆర్థిక స్వేచ్ఛలలో స్వతంత్రం సంపాదించడం.సామాజిక న్యాయం అనే మౌలిక సూత్రాల పైన సామాజిక ప్రజాస్వామ్యం ముడిపడి ఉంటుంది. న్యాయం ఎల్లప్పుడూ 1.సమానత్వంతో కూడిన ఆలోచనలు, 2. నియమాలు, నిబంధనలు, 3.హక్కులకు సంబంధించిన విలువలతో ముడిపడి ఉంటుంది. డాక్టర్ అంబేద్కర్ సామాజిక న్యాయ భావనలో సమానత్వానికి ప్రధాన స్థానం ఉంది. స్వేచ్ఛ, స్వతంత్ర, సౌభ్రాతృ త్వం అనేవి సమానత్వపు ఉన్నత భావనలు. అయితే భారతీయ కుల వ్యవస్థ వీటిని దళితులకు నిరాకరించింది. క్లుప్తంగా సామాజిక ప్రజాస్వామ్యం అంటే సమానత్వం, సౌభ్రాతృత్వం ఆధారంగా ఏర్పడిన సామాజిక సంబంధాలు తప్ప మరేమీ కాదు.సామాజిక సంబంధాలను విధానాల రూపంలో చూడాలనుకుంటే ముందుగా మనకు తట్టేవి రిజర్వేషన్లు, గ్రామీణ హామీ చట్టం, వెనుకబడిన వర్గాలకు పథకాలు వంటివే అయితే 1990ల నుంచి నయా ఉదారీకరణ వలన, కనీస అవసరాలు (కూడు, గూడు, బట్ట) తీర్చడంలో రాజ్యం వెనకడుగు వేయడం మూలాన ఈ విధానం పక్కదారి పట్టింది. అవి చివరకు ప్రణాళికా సంఘాన్ని చంపే వరకు వచ్చింది.

ఎన్.సీతారామయ్య- 9440972048

# బిజినెస్

## పేటీఎం యాప్, క్యూఆర్ , సౌండ్‌బాక్స్ నిరంతరాయం

భారతదేశపు ప్రముఖ చెల్లింపులు మరియు ఆర్థిక సేవల సంస్థ పేటీఎం, దాని యాప్, క్యూఆర్ కోడ్‌లు, సౌండ్‌బాక్స్ మరియు కార్డ్ మెషీన్‌లు పూర్తిగా పనిచేస్తాయని హామీ ఇస్తుంది. ఇది నిరంతరాయమైన సేవను నిర్ధారిస్తుంది, వారి రోజువారీ లావాదేవీల కోసం ఈ సేవలపై ఆధారపడే మిలియన్ల మంది వినియోగదారులు మరియు వ్యాపారులకు సౌకర్యాన్ని అందిస్తుంది. పేటీఎం దాని ఆర్థిక పంపిణీ సేవను విస్తరించడానికి అనేక బ్యాంకులతో సహకరించింది. దేశవ్యాప్తంగా ఉన్న వినియోగదారుల కోసం సమగ్రమైన, తదుపరి తరం ఆర్థిక పర్యావరణ వ్యవస్థను రూపొందించడానికి కంపెనీ కట్టుబడి ఉంది. పేటీఎంతన యాప్ ద్వారా సినిమాలు, ఈవెంట్‌లు మరియు ప్రయాణాల కోసం టిక్కెట్ బుకింగ్‌ల నుండి సులభమైన రీఛార్జ్‌లు మరియు యుటిలిటీ బిల్లు చెల్లింపుల వరకు విస్తారమైన సేవలకు అతుకులు లేకుండా యాక్సెస్ చేస్తుంది. అదనంగా, ఇది తన వినియోగదారులకు సమగ్ర ఆర్థిక పరిష్కారాలను అందించడంలో దాని అంకితభావాన్ని హైలైట్ చేస్తూ, అనేక రకాల బీమా సేవలతో దాని ఆఫర్‌లను విస్తృతం చేసింది.




## భారీ నష్టాల్లో స్టాక్ మార్కెట్ సూచీలు

### సెన్సెక్స్ 793 పాయింట్లు, నిఫ్టీ 234 పాయింట్లు నష్టం.



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిశాయి. అమెరికాలో అంచనాలు మించి ద్రవ్యోల్బణం నమోదు కావడడంతో ఫెడ్ వడ్డీ రేట్ల తగ్గింపుపై నీలినీడలు కమ్ముకున్నాయి. ఈ ఏడాది మూడు సార్లు వడ్డీ రేట్లు తగ్గింపు ఉంటుందన్న ఆశలపై ద్రవ్యోల్బణ గణాంకాలు నీల్లు చల్లాయి. దీనికితోడు ప్రపంచ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు, గరిష్ఠాల వద్ద మదుపరులు లాభాలకు మొగ్గు చూపడం వంటి కారణాలతో మన సూచీలు పతనమయ్యాయి. పెరిగిన చమురు ధరలూ మదుపరులను కలవరపెడుతున్నాయి. దీంతో ఇంట్రాడేలో సెన్సెక్స్ 800 పాయింట్లకు పైగా నష్టపోయింది. నిఫ్టీ 22,500 స్థాయికి చేరింది. ఉదయం 74,889.64 పాయింట్ల వద్ద సెన్సెక్స్ నష్టాల్లో ప్రారంభమైంది. ఆద్యంతం నష్టాల్లోనే కొనసాగింది. మధ్యాహ్నం తర్వాత అమ్మకాలు వెల్లువెత్తడంతో సూచీ మరింత పతనమైంది. ఇంట్రాడేలో 74,189.31 కనిష్ఠానికి చేరింది. చివరికి 793.25 పాయింట్ల నష్టంతో 74,244.90 వద్ద ముగిసింది. నిఫ్టీ 234.40 పాయింట్ల నష్టంతో 22,519 పాయింట్ల వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.43గా ఉంది. సెన్సెక్స్‌లో టాటా మోటార్స్, టీసీఎస్, నెస్లే ఇండియా మినహా మిగిలిన అన్ని షేర్లూ నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 90.73 డాలర్ల వద్ద, బంగారం ఔన్సు 2,414 డాలర్ల వద్ద ట్రేడవుతున్నాయి. ఆసియా మార్కెట్లలో టోక్యో లాభపడగా.. సియోల్, షాంఘై, హాంకాంగ్ నష్టాల్లో ముగిశాయి. యూరోపియన్ మార్కెట్లు లాభాల్లో ప్రారంభమయ్యాయి.

**32% ప్రీమియంతో హెక్సాకామ్ ఎంట్రీ:** భారతీ ఎయిర్‌టెల్‌కు చెందిన భారతీ హెక్సాకామ్ లిమిటెడ్ 32 శాతం ప్రీమియంతో స్టాక్ ఎక్స్ఛేంజీల్లో నమోదైంది. ఇష్యూ ధర రూ.570 కాగా.. బీఎస్ఈలో 32.49 శాతం ప్రీమియంతో 755.20 వద్ద, ఎన్ఎస్ఈలో 32.45 శాతం ప్రీమియంతో రూ.755 వద్ద ఈ ఉదయం లిస్టయ్యింది. మార్కెట్ ముగిసేసరికి 42 శాతం ప్రీమియంతో 813.75 వద్ద షేరు ముగిసింది. ఈ ఆర్థిక సంవత్సరం ఐపీఓకు వచ్చిన తొలి కంపెనీ ఇదే.

**18 నుంచి వొడాఫోన్ FPO:** ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న టెలికాం సంస్థ వొడాఫోన్ ఐడియా ఫాలో ఆన్ పబ్లిక్ ఇష్యూకు సిద్ధమైంది. రూ.18వేల కోట్లు మార్కెట్ల నుంచి సమీకరించనుంది. ధరల శ్రేణిని ఒక్కో షేరుకు రూ.10-11గా నిర్ణయించింది. ఏప్రిల్ 18న ప్రారంభమై 22తో ముగుస్తుంది. దేశంలో అతిపెద్ద ఎఫ్‌పీఓ ఇదే.

## క్రిస్టల్ 4 కె ప్రో టివి సిరీస్ ఆరంభించిన శాంసంగ్




గురుగ్రామ్, భారతదేశపు అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శాంసంగ్ క్రిస్టల్ 4కె వివిడ్, క్రిస్టల్ 4కె విజన్ ప్రో %ం% క్రిస్టల్ 4కె వివిడ్ ప్రో టివి సిరీస్‌ను రూ 32990 ప్రారంభ ధరతో అద్భుతమైన క్యాష్‌బ్యాక్ ఆఫర్‌లు మరియు 18 వరకు నో కాస్ట్ ఈఎంఐతో ప్రారంభించింది. నెలల. 2024 క్రిస్టల్ 4కె టివి లైనప్4కె అప్‌స్కేలింగ్, సోలార్ సెల్ రిమోట్, మల్టీ వాయిస్ అసిస్టెంట్, క్యూ-సింఫనీ మరియు క్రిస్టల్ ప్రాసెసర్ 4కెతో వస్తుంది. ఇవి 43-అంగుళాల, 50-అంగుళాల, 55-అంగుళాల, 65-అంగుళాల మరియు 75-అంగుళాల స్క్రీన్ పరిమాణాలలో అందుబాటులో ఉంటాయి. ఈ సందర్భంగా శామ్‌సంగ్ ఇండియా విజువల్ డిస్‌ప్లే బిజినెస్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మోహన్‌దీప్ సింగ్ మాట్లాడుతూ "నేడు, యువ వినియోగదారులు లైఫ్‌లైక్ పిక్చర్ క్వాలిటీ, లీనమయ్యే ఆడియో అనుభవం మరియు అధిక భద్రతా ఫీచర్లతో వచ్చే స్మార్ట్ టీవీలను కోరుకుంటున్నారు. 2024 క్రిస్టల్ 4కె టివడి సిరీస్ సమకాలీన గృహాలకు అత్యుత్తమ టీవీ వీక్షణ అనుభవాన్ని అందించడం ద్వారా ఒక బెంచ్‌మార్క్‌ను సెట్ చేస్తుంది, ఇది స్మార్ట్ మరియు కనెక్ట్ చేయబడిన జీవన ప్రతిపాదనను మరింత మెరుగుపరుస్తుంది. వినియోగదారులు క్యూ-సింఫనీని కూడా పొందుతారు, టీవీ స్పీకర్లను మ్యూట్ చేయకుండా, టీవీ మరియు సౌండ్‌బార్ స్పీకర్‌లు మెరుగైన సరౌండ్ ఎఫెక్ట్ కోసం ఏకకాలంలో ఆపరేట్ చేయడానికి వీలు కల్పిస్తుంది" అని అన్నారు.

## అమేజాన్ ఫ్రెష్ లో మ్యాంగో స్టోర్




బెంగళూరు : వేసవి రాకను తెలియచేస్తూ సూర్యుడు అస్తమిస్తున్నప్పుడు తాజా మరియు రసంతో నిండిన మామిడి పండ్లను ఆస్వాదించడం కంటే ఆనందం మరొకటి లేదు. వేసవి కాలంలోని పండ్లలోనే రారాజుగా నిలిచే మామిడి పండ్ల రాకతో, అమేజాన్ ఫ్రెష్ మీ ఇంట ముంగిట నేరుగా ఉత్తమమైన నాణ్యత గల పండు అందేలా నిర్ధారించడానికి మ్యాంగో స్టోర్ ను ప్రారంభించింది. పోషకాలు నిండిన సఫేదా నుండి రుచికరమైన బాదామి వరకు, తేనె వంటి సింధూర, గుజ్జుతో నిండిన తోతాపురి వరకు, కస్టమర్స్ 20ంరకాల మామిడి పండ్లను అమేజాన్ ఫ్రెష్ పై ఆనందించగలరు. పండు నాణ్యత, ఆరోగ్యం మరియు భద్రతను నిర్ధారించడానికి, అవి కస్టమర్స్ వద్దకు చేరడానికి ముందు కఠినమైన 4 స్టెప్స్ నాణ్యతా తనిఖీ ప్రక్రియకు లోనై అన్ని మామిడి పండ్లు కార్బైడ్ రహితంగా, సురక్షితంగా పండాయి.

ఇంకా, కస్టమర్స్ ఏప్రిల్ 1 నుండి 4 వరకు ఇతర ప్రముఖ క్రెడిట్/డెబిట్ కార్డ్స్ నుండి ఐసీఐసీఐ డెబిట్ మరియు క్రెడిట్ కార్డ్స్ మరియు ఈఎంఐ లావాదేవీలు, ఉత్తేజభరితమైన డీల్స్‌లి పై 10% తక్షణ తగ్గింపుతో మ్యాంగో స్టోర్ లో గొప్ప డీల్స్ మరియు ఆఫర్స్ ను ఆనందించవచ్చు. బెంగళూరు, ఢిల్లీ, ఫరీదాబాద్, గురుగ్రామ్, గజియాబాద్, నోయిడా, అహ్మదాబాద్, మైసూర్, జైపూర్, ముంబయి, హైదరాబాద్, చెన్నై, పూణె, కొల్ కత్తా, ఇండోర్, మరియు ఛండీఘర్ వంటి 60కి పైగా పట్టణాలలో నివసిస్తున్న కస్టమర్స్ ఉన్నతమైన నాణ్యత గల తాజా మామిడి పండ్లను ఆనందించవచ్చు మరియు రెండు నుండి మూడు-గంటల డెలివరీ స్లాట్స్ లో, ఉదయం 6 గంటలు నుండి అర్థరాత్రి వరకు అందించబడతాయి.

## ఫారెన్ మెడికల్ గ్రాడ్యుయేట్ లైసెన్సింగ్ పరీక్ష సక్సెస్ మీట్




ఈ వింగ్స్ ఎంబీబీఎస్ అబ్రాడ్ ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీ సంస్థ ఇటీవల జరిగిన ఫారెన్ మెడికల్ గ్రాడ్యుయేట్ లైసెన్సింగ్ పరీక్ష లో అర్హత సాధించిన విద్యార్థులతో ఎఫ్ఎంజీఈ సక్సెస్ మీట్ ను హైదరాబాద్ లో ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా ఫారెన్ మెడికల్ గ్రాడ్యుయేట్ లైసెన్సింగ్ ఎగ్జామ్ డిసెంబర్ 2023 లో కిర్గిజ్ స్టేట్ మెడికల్ అకాడమీ (కిర్గిస్తాన్)లో ఎంబీబీఎస్ పూర్తిచేసిన 80% విద్యార్థులు తొలి ప్రయత్నంలోనే అర్హత సాధించారని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఫలితాలు మాకు ఎంతో సంతోషాన్ని ఇచ్చాయని, అర్హత సాధించిన విద్యార్థులందరికీ హార్థిక శుభాకాంక్షలు తెలిపారు. దఅర్హత సాధించిన విద్యార్థులు మాట్లాడుతూ మాకు కిర్గిజ్ స్టేట్ మెడికల్ అకాడమీ (కిర్గిజిస్తాన్‌లో) ఎంబిబిఎస్ తో పాటు ఎఫ్ఎంజీఈ అర్హత సాధించడానికి కావాల్సిన శిక్షణ కూడా మన భారతీయ అధ్యాపకులచే ఇప్పించారని ఆ శిక్షణ మాకు ఎంతగానో ఉపయోగపడిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఈ వింగ్స్ సంస్థకు కృతజ్ఞతలు తెలుపుతున్నాం అని వారు అన్నారు.

ముఖ్య అతిథులుగా ఈ కార్యక్రమానికి హాజరైన ప్రోసీయం సిఈఓ డాక్టర్ జి. భాను ప్రకాష్ మాట్లాడుతూ ఇక్కడ ఎంబీబీఎస్‌లో సీటు రాని భారతీయ విద్యార్థులకు కిర్గిస్థాన్‌లో కిర్గిజ్ స్టేట్ మెడికల్ అకాడమీ వరంగా మారిందని, దానికి ఫలితాలే నిదర్శనమని తెలిపారు. చక్కటి ఆశయాలతో ఉన్నత ప్రమాణాలతో ఎంబీబీఎస్ పట్టా చేత పట్టుకుని స్వదేశానికి వస్తున్న భారతీయ విద్యార్థులను, అందులోను తెలుగు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులను చూసి ఒక తెలుగువాడిగా గర్వ పడుతున్నానని తెలిపారు. డాక్టర్ ఫణిభూషణ్ గారి ఆధ్వర్యం లో నిర్వహించబడుతున్న అనేక విదేశీ మెడికల్ యూనివర్సిటీలలో ఈ సంవత్సరం ఎఫ్ఎంజీఈ ఉత్తీర్ణత 60 శాతానికి పైగా ఉన్నదని, అకాడమిక్ సంబంధించిన పర్యవేక్షణ స్వయంగా తానే చూసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. భవిష్యత్తులో నేషనల్ ఎగ్జిట్ టెస్ట్ విదేశాలలో చదివిన విద్యార్థులతో పాటు ఇండియాలో ఎంబీబీఎస్ చదవబోయే విద్యార్థులు కూడా రాయవలసి ఉంటుంది కాబట్టి ఇండియాలో కూడా సీటు రాని వారికి విదేశాల్లో ఎంబీబీఎస్ చదువుకునే అవకాశం ఒక ఉత్తమమైన మార్గమని అభిప్రాయపడ్డారు.

మరొక ముఖ్యఅతిథి ఎరైజ్ మెడికల్ అకాడమీ డైరెక్టర్ డాక్టర్ ఎండి ఖలీల్ అహ్మద్ మాట్లాడుతూ నిష్ణాతులైన భారతీయ అధ్యాపకులతో కిర్గిస్థాన్‌లోని కిర్గిజ్ స్టేట్ మెడికల్ అకాడమీలో ఎంబీబీఎస్ చదువుతున్న విద్యార్థులకు ఎఫ్ఎంజీఈ శిక్షణ ఈ వింగ్స్ సంస్థతో కలిసి అందిస్తున్నామని తెలిపారు. అర్హత సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆర్ఎంపీ డాక్టర్స్ అసోసియేషన్ ఫౌండర్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎస్. వెంకట్ రెడ్డి , శ్రీ వశిష్ట గ్రూప్ ఏపీ అండ్ తెలంగాణ జీఎం వంశీ చంద్ర పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులతో పాటు ఎఫ్ఎంజీఈ లో అర్హత సాధించిన విద్యార్థులు, మరియు వారి తల్లిదండ్రులు, ప్రముఖ డాక్టర్లు పాల్గొన్నారు. అర్హత సాధించిన విద్యార్థులను ఈ వింగ్స్ సంస్థ జ్ఞాపికలతో సత్కరించింది. ప్రతి సంవత్సరం అనేక మంది తెలుగు విద్యార్థులు ఈ వింగ్స్ సంస్థ ద్వారా విదేశాలలో మెడికల్ కాలేజ్ లో అడ్మిషన్ పొంది తమ వైద్య విద్య కలలను సాకారం చేసుకుంటున్నారు. నిజాయితీ మరియు ఖచ్చితత్వంతో తల్లిదండ్రులకు భరోసాను కల్పిస్తూ విదేశాల్లో వైద్య విద్యను అభ్యసించడానికి కావాల్సిన అవకాశాలను ఈ వింగ్స్ సంస్థ అందిస్తున్నదని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని చాలా మంది విద్యార్థులు విదేశాల్లోను మరియు స్వదేశంలో కూడా డాక్టర్లుగా రాణిస్తున్నారని ఈ వింగ్స్ సంస్థ తెలిపింది.

## ప్రపంచ లా స్కూల్స్‌లో జేజీఎల్ఎస్‌కి 72వ ర్యాంకింగ్




లండన్ : ఒక అపూర్వమైన సాధన మరియు గుర్తింపులో, ఓ.పి. జిందాల్ గ్లోబల్ విశ్వవిద్యాలయములోని జిందాల్ గ్లోబల్ లా స్కూల్ వరుసగా 5వ సంవత్సరము కూడా భారతదేశములోనే నం.1 లా స్కూల్ గా శ్రేణీకరించ బడింది మరియు ప్రపంచము-లో 72వ ర్యాంకులో నిలుపబడింది. దీనితో ఇది ప్రపంచము-లోనే ఉత్తమ-100 లా స్కూల్స్ లో ఒకటి అయ్యింది.

గత సంవత్సరపు 84వ ర్యాంకు నుండి ఈ సంవత్సరం జిందాల్ గ్లోబల్ లా స్కూల్ 72వ ర్యాంకుకు వచ్చింది, ఇది 12 ర్యాంకుల వృద్ధి పథం చూపుతుంది! ఈ సంవత్సరానికి ర్యాంకులను అందిచుటకు, క్యూఎస్ ఇంచుమించు 5,000 సంస్థల కీర్తిప్రతిష్ఠలు మరియు పరిశోధన ఫలితాలను విశ్లేషించింది. ఈ సమూహము నుండి, 55 సబ్జెక్ట్స్ మరియు 5 బోర్డ్ సబ్జెక్ట్ రంగాలలో 1,561 ర్యాంకులు అందించబడ్డాయి, తద్వారా 19,100 పైగా ఎంట్రీలు సృష్టించబ డ్డాయి.

ఈ అంకెలు సబ్జెక్ట్ ర్యాంకింగ్స్ ఉత్పత్తి చేయుటకు క్యూఎస్ చేపట్టే ఈ చర్య వెనుక స్థాయి మరియు సమగ్రతలను ప్రతిబింబిస్తాయి. సబ్జెక్ట్ ప్రకారం సంస్థలను ర్యాంక్ చేయటానికి, క్యూఎస్ విద్యాసంబంధమైన కీర్తిప్రతిష్ఠలుబీ యజమాని కీర్తిప్రతిష్ఠలుబీ పరిశోధన అనులేఖనాలుబీ సంస్థ యొక్క స్కాలర్లచే ప్రచురించబడే పని యొక్క ప్రభావము మరియు నాణ్యత యొక్క స్థిరత్వాన్ని కొలవటానికి ప్రయత్నించే హెచ్-ఇండెక్స్‌బీ మరియు స్థిరమైన పరిశోధన సహకారాలను ఏర్పరచే సామర్థ్యాల కొలమానము అయిన ఇంటర్నేషనల్ రిసెర్చ్ నెట్వర్క్ (ఐఆర్ఎన్) లను పరిగణిస్తుంది.

ఓ.పి. జిందాల్ గ్లోబల్ విశ్వవిద్యాలయము వ్యవస్థాపక కులపతి నవీన్ జిందాల్ మాట్లాడుతూ, "ప్రతిష్ఠాత్మక క్యూఎస్ ప్రపంచ విశ్వవిద్యాలయము ర్యాంకింగ్స్ లో దేశములోనే ఉత్తమ లా స్కూల్ గా జేజీఎల్ఎస్ గుర్తించబడిన స్థిరత్వము నిజానికి భారతదేశములో ప్రపంచ-స్థాయి విద్యను అందించాలనే తన లక్ష్యము నుండి ఎప్పుడు చెదరలేదు అనే అంశాన్ని సూచిస్తుంది. తన ఉనికి కేవ లం ఒక దశాబ్దములో భారతదేశపు నం. 1 లా స్కూల్ గా జేజీఎల్ఎస్ యొక్క ఆవిర్భావము దేశములోని యువతలో నాణ్యమైన విద్య కొరకు తృష్ణను కూడా సూచిస్తుంది. వారి ఆకాంక్షలను పూర్తి చేయడములో జేజీఎల్ఎస్ విజ యం సాధించడము నాకెంతో గర్వ కారణము. జేజీఎల్ఎస్ గత అయిదు సం వ త్స రాలుగా భారతదేశము నం.1 స్థానాన్ని నిలబెట్టుకుంది అనే విషయాని కి నేను ఎంతగానో సంతోషిస్తున్నాను. న్యాయ విద్యాభ్యాసము యొక్క బార్ ను పెంచడములో ధృఢంగా ఉండుటకు జేజియూ యొక్క ఫాకల్టి మరియు సిబ్బంది అంకితభావం మాకు ప్రేరణ కలిగిస్తుందని నేను విశ్వసిస్తున్నాను

## టాటా ప్యాసింజర్ ఎలక్ట్రిక్ మొబిలిటీతో షెల్ భాగస్వామ్యం




ముంబై : టాటా ప్యాసింజర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ లిమిటెడ్ , భారతదేశం యొక్క ఎలక్ట్రిక్ వెహికల్ రంగంలో మార్గదర్శకుడు, షెల్ ఇండియా మార్కెట్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో నాన్-బైండింగ్ అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఈ భాగస్వామ్యం దేశం అంతటా పబ్లిక్ ఛార్జింగ్ స్టేషన్లను స్థాపించడం లక్ష్యంగా పెట్టుకుంది, టాటా ఈవీ యజమానులు తరచుగా సందర్శించే ప్రదేశాలలో ఛార్జర్‌లను ఏర్పాటు చేయడానికి భారతీయ రోడ్లపై 1.4 లక్షలకు పైగా టాటా ఈవీల నుండి షెల్ యొక్క విస్తృతమైన ఇంధన స్టేషన్ నెట్‌వర్క్ మరియు టిపిఈఎం అంతర్దృష్టులను ఈ భాగస్వామ్యం ప్రభావితం చేస్తుంది. అదనంగా, రెండు కంపెనీలు అత్యుత్తమ ఛార్జింగ్ అనుభవా అందించడానికి పని చేస్తాయి.

ఈ భాగస్వామ్యం గురించి వ్యాఖ్యానిస్తూ, మిస్టర్ బాలాజే రాజన్, చీఫ్ స్ట్రాటజీ ఆఫీసర్, టాటా ప్యాసింజర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ లిమిటెడ్ మరియు టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్ లిమిటెడ్ ఇలా అన్నారు. "భారతదేశం ఈవీ పర్యావరణ వ్యవస్థను అభివృద్ధి చేయడానికి బహిరంగ భాగస్వామ్యం వైపు మా ప్రయత్నంలో భాగంగా, మేము షెల్‌తో భాగస్వామిగా ఉండటానికి మేము చాలా సంతోషిస్తున్నాము. ఈ సహకారం ద్వారా, ప్రస్తుత ఛార్జింగ్ మౌలిక సదుపాయాలను విస్తరిం చడం మా లక్ష్యం, ఇది భారతదేశం అంతటా ఈవీలను విస్తృతంగా స్వీకరించడంలో కీలక పాత్ర పోషిస్తుంది, ప్రత్యేకించి కస్టమర్ బేస్ పెరుగుతూనే ఉంది. షెల్ యొక్క సాటిలేని కస్టమర్ అనుభవంతో పాటు ఈవీ వినియోగంపై టిపిఈఎం విస్తృతమైన పరిజ్ఞానాన్ని ఉపయోగించడం ద్వారా, ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం భారతదేశ ఛార్జింగ్ అలవాట్లను గణనీయంగా ప్రభావితం చేయడానికి సిద్ధంగా ఉంది, చివరికి దేశవ్యాప్తంగా ఈవీ ల స్వీకరణను వేగవంతం చేస్తుంది.

## విశాఖలో ఫ్లిప్‌కార్ట్ గ్రోసరీ ఫుల్ ఫిల్మెంట్ కేంద్రం



రాజమండ్రి: భారతదేశంలోని స్వదేశీ ఇ కామర్స్ మార్కెట్ ప్లేస్ ఫ్లిప్‌కార్ట్ విశాఖపట్నంలోతన కిరాణా ఫుల్ ఫిల్మెంట్ కేంద్రాన్ని ప్రారంభించడం ద్వారా తమ కార్యకలాపాలను విస్తరించిందని హెరిటేజ్ ఫుడ్స్ సీఈఓ శ్రీదీప్ కేశవన్, ఫ్లిప్‌కార్ట్ గ్రూప్ చీఫ్ కార్పొరేట్ అఫైర్స్ ఆఫీసర్ రజనీష్ కుమార్, ఫ్లిప్‌కార్ట్ గ్రోసరీ హెడ్, వైస్ ప్రెసిడెంట్ హరి కుమార్ తెలిపారు. స్థానిక వినియోగదారులకు మరుసటి రోజు కిరాణా డెలివరీలను అందిస్తోంద న్నారు. ఫ్లిప్‌కార్ట్ తమ స్థానిక వినియోగదారుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని, ఫ్రీడమ్ హెరిటేజ్ వంటి ప్రముఖ ప్రాంతీయ బ్రాండ్ల క్యూరేటెడ్ శ్రేణిని అందిస్తుందని, అలాగే డైరీ, గుడ్లు, చాక్లెట్లు, స్టేపుల్స్, క్లీనింగ్ ఎయిడ్స్ మరిన్ని వంటి వర్గాల నుండి 6,000 కంటే ఎక్కువ ఉత్పత్తులను అందిస్తుందన్నారు. భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందు తున్న ఇ-కామర్స్ గమ్యస్థానాలలో విశాఖపట్నం ఒకటనీ ఆన్లైన్ కిరాణా సామాగ్రి కోసం ప్రధాన మార్కెట్ గా వెలుగొందుతుందన్నారు. గత కొద్ది సంవత్సరాలుగా, తమ కిరాణా అవసరాలకు సౌల భ్యం , విలువకు ప్రాధాన్యతనిస్తూ వివిధ విభాగాల నుండి వినియోగదారుల ప్రవాహాన్ని ఈ నగరం నుంచి చూసిందన్నారు. విస్తృతమైన విలువ ఎంపి కను ఫ్లిప్కార్ట్ అందిస్తున్నందున, ఇది స్థానిక వినియోగదారుల నుండి కిరాణా డిమాండ్‌ను, రోజు వారీ ఆర్డర్లలో బలమైన వృద్ధిని సాధించిందన్నారు. ఇది విజయవాడ తర్వాత రాష్ట్రంలో రెండవ గ్రోసరీ ఫుల్ ఫిల్మెంట్ కేంద్రం అని చెప్పారు.

ఈ కొత్త ఫుల్ ఫిల్మెంట్మె సెంటర్ దాదాపు 77,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉందన్నారు. అనకాపల్లి, కాకినాడ, రాజమండ్రి, శ్రీకాకుళం విజయనగరంతో పాటు విశాఖపట్నంలో రోజుకు 8,000 ఆర్డర్లను ఇది ప్రాసెస్ చేయగలదని చెప్పారు. ఈ ప్రాంతంలోని అనేక చిన్న వ్యాపారాలు, ఎంఎస్ఎంఈ, స్థానిక రైతుల జీవనోపాధి అవకాశాలను పెంపొందించడం ద్వారా ఇది దాదాపు 1,000 ప్రత్యక్ష పరోక్ష ఉపాధి అవకాశాలను సృష్టించనుందనీ తెలిపారు.

## ఫ్యూచర్ జెనరాలి ఇండియా లైఫ్ ఇన్సూరెన్స్ నుంచి ఫ్యూచర్ జనరలీ సింగిల్ ప్రీమియం యాంకర్ ప్లాన్

ముంబై .. అత్యాధునిక ఆర్థికపరమైన దృష్టాంతం మరియు సురక్షితమైన ఆర్థిక పరిష్కారాల కోసం పెరుగుతున్న అవసరానికి ప్రతిస్పందనగా, ఫ్యూచర్ జెనరాలి ఇండియా లైఫ్ ఇన్సూరెన్స్ "ఫ్యూచర్ జెనరాలి సింగిల్ ప్రీమియం యాంకర్ ప్లాన్"ని ప్రవేశపెట్టింది. ఇది ఒకే-ప్రీమియం, నాన్-లింక్డ్, నాన్-పార్టిసిపేటింగ్ సేవింగ్స్, లైఫ్ ఇన్సూరెన్స్ ప్లాన్, ఇది వన్-టైమ్ ప్రీమియం చెల్లింపుతో హామీతో కూడిన రాబడిని అందిస్తుంది. వ్యక్తులు తమ ఆర్థిక భవిష్యత్తు కోసం వ్యూహరచన చేస్తున్నప్పుడు, వివిధ పెట్టుబడి మార్గాలను అన్వేషించడం తప్పనిసరి అవుతుంది. వీటిలో, ఆర్థిక నష్టాలను తగ్గించాలని కోరుకునే వారికి జీవిత బీమా పాలసీ కీలక పాత్ర పోషిస్తుంది. హామీ ఇవ్వబడిన జీవిత బీమా పథకాలు విస్తృతంగా అనుకూలంగా ఉన్నప్పటికీ, నిర్ణయం తరచుగా ఒకే ప్రీమియం లేదా సాధారణ ప్రీమియం ప్లాన్ మధ్య ఎంపిక చుట్టూ తిరుగుతుంది. ఒకే ప్రీమియం ప్లాన్‌ను ఎంచుకోవడం వల్ల పాలసీదారులకు దీర్ఘకాలిక ప్రయోజనాలతో పాటు సౌలభ్యాన్ని అందించవచ్చు. ఫ్యూచర్ జెనరాలి సింగిల్ ప్రీమియం యాంకర్ ప్లాన్ చెప్పుకోదగ్గ ప్రయోజనంతో విభిన్నంగా ఉంటుంది

## మరింత పెరిగిన బంగారం ధర..

# రూ.75 వేల పైకి!



డిల్లీ: బంగారం ధర మళ్లీ పెరిగింది. గత కొన్ని రోజులుగా పరుగులు పెడుతున్న పసిడి ధర.. ఎప్పటికప్పుడు సరికొత్త గరిష్ఠాలను దాటుకుంటూ ముందుకుపోతోంది. తాజాగా రూ.75 వేల మార్కును దాటింది. శుక్రవారం సాయంత్రం 6.30 గంటల సమయానికి బులియన్ మార్కెట్లో 10 గ్రాముల స్వచ్ఛమైన పసిడి (24 క్యారెట్ల) ధర రూ.75,550గా (అన్ని ట్యాక్సులూ కలుపుకొని) నమోదైంది. ఒక్క రోజులోనే దాదాపు వెయ్యి రూపాయల మేర బంగారం ధర పెరగడం గమనార్హం. అంతర్జాతీయంగా బంగారానికి గిరాకీ పెరగడంతో ధరలు పెరుగుతున్నాయని, ఫలితంగా దేశీయంగానూ పసిడి ధరలు భారీగా పెరుగుతున్నాయని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ సీనియర్ అనలిస్ట్ సౌమిల్‌గాంధీ పేర్కొన్నారు. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్సు బంగారం ధర 2,388 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఒక్క బంగారమే కాదు.. వెండి ధర సైతం భారీగా పెరిగింది. దిల్లీ స్పాట్ మార్కెట్‌లో కిలో వెండి శుక్రవారం రూ.1400 మేర పెరిగి రూ.86,300కు చేరింది.

**ఎందుకీ పెరుగుదల?**

అంతర్జాతీయంగా ఎప్పటికప్పుడు మారుతున్న పరిణామాలు బంగారం ధరలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. తాజాగా పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులు అందుక్కారణమయ్యాయి. సిరియాలోని తమ రాయబార కార్యాలయంపై దాడికి ప్రతీకారంగా ఎప్పుడైనా ఇరాన్.. ఇజ్రాయెల్‌పై దాడి చేయొచ్చన్న వార్తలు ఇందుకు నేపథ్యం. అనిశ్చిత పరిస్థితుల్లో సురక్షిత పెట్టుబడి సాధనంగా భావించి మదుపరులు బంగారం కొనుగోళ్లకు మొగ్గు చూపుతుంటారు. తాజా పరిస్థితులు మరోసారి బంగారానికి డిమాండ్ పెంచాయి. యూకే, జర్మనీ, చైనా వంటి దేశాల నుంచి త్వరలో వెలువడే గణాంకాలు వీటి ధరలను నిర్దేశించనున్నాయని అనలిస్టులు భావిస్తున్నారు.

## ఓలా నుంచి త్వరలో మరో స్కూటర్



ప్రముఖ ఎలక్ట్రిక్ వాహన తయారీ సంస్థ ఓలా ఎలక్ట్రిక్ .. మరో కొత్త స్కూటర్‌ను లాంచ్ చేయబోతోంది. తన ఎస్1 ఎక్స్ సిరీస్‌లో అప్‌డేట్ చేసిన విద్యుత్ స్కూటర్ రాబోతోంది. గతంలో తీసుకొచ్చిన ఎస్1 ప్రో, ఎయిర్ మోడళ్లలో ఉన్న స్పెషల్ ఫీచర్లు అన్నీ కలిపి కొత్త స్కూటర్‌ను తీసుకొస్తున్నట్లు ఓలా ఎలక్ట్రిక్ సీఈఓ భవీశ్ అగర్వాల్ పేర్కొన్నారు. ఫిజికల్ కీ కూడా ఉండనుందని ఆయన ట్వీట్ చేశారు. ఏప్రిల్ 15న ఈ స్కూటర్ లాంచ్ కానుంది.

ఓలా ఎస్ 1 ఎక్స్ సిరీస్‌లో ఎస్1 ఎక్స్, ఎస్ 1 ఎక్స్ం వేరియంట్లు అందుబాటులో ఉన్నాయి. ఇవి 2, 3, 4 కిలోవాట్స్ బ్యాటరీ ఆప్షన్స్‌తో వస్తున్నాయి. దీని ప్రారంభ ధర అప్పట్లో రూ.80వేలుగా నిర్ణయించింది. కొత్తగా తీసుకురాబోయే స్కూటర్‌ను సైతం తక్కువ ధరలో తీసుకొస్తామని కంపెనీ చెబుతోంది. అయితే, ఫేమ్-2 సబ్సిడీ ముగిసిన నేపథ్యంలో ఎలక్ట్రిక్ మొబిలిటీ ప్రమోషన్ స్కీమ్ అందుబాటులోకి వచ్చింది. ఇందులో గరిష్ఠంగా సబ్సిడీ మొత్తం రూ.10వేలు మాత్రమే లభిస్తుంది. ఈ నేపథ్యంలో కొత్త స్కూటర్ ధరను ఓలా ఎలక్ట్రిక్ ఎంత నిర్ణయించబోతోందో చూడాలి మరి!

## టీసీఎస్ లాభం రూ.12,000 కోట్లు ?

టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) మార్చి త్రైమాసిక ఫలితాలు మార్కెట్ ముగిసిన తర్వాత వెలువడటంతో కంపెనీ షేర్లు శుక్రవారం, 12 ఏప్రిల్ 2024 ఫ్లాట్‌గా ట్రేడ్ అయ్యాయి. మధ్యాహ్నం 3:20 గంటల సమయానికి, టీసీఎస్ ఈ షేరు స్వల్పంగా పెరిగి రూ. 3,988.40 వద్ద ట్రేడవుతోంది. దీనికి ముందు, ఈ స్టాక్ 0.77 శాతం పెరిగి ఇంట్రాడే గరిష్ఠ స్థాయి రూ. 4,013.35 ను తాకింది. మధ్యాహ్నం 3:20 గంటల సమయానికి... బిఎస్‌సి సెన్సెక్స్ దాదాపు 700 పాయింట్లు తగ్గి 74,343 స్థాయిల వద్ద ట్రేడవుతోంది. %చీజు% నిఫ్టీ 200 పాయింట్లకు పైగా నష్టంతో 22,540 వద్ద ఉంది. మరోవైపు బీఎస్ఈ ఐటీ ఇండెక్స్ 0.15 శాతం పెరిగి ఇంట్రాడే గరిష్ఠ స్థాయి 36,140.90కి చేరుకుంది. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే, 24లో టీసీఎస్ ఆదాయం %ం% లాభం రెండింటిలోనూ ఏక అంకె వృద్ధిని కంపెనీ నమోదు చేస్తుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. మేజర్ డీల్స్, కార్యాచరణ సామర్థ్యం దీనికి దోహదం చేస్తాయని భావిస్తున్నారు. బిఎస్ఎన్ఎల్‌తో కుదుర్చుకున్న ఒప్పందాల వంటివి ఆదాయ వృద్ధిని పెంచుతాయని లెక్కగట్టారు. చివరి త్రైమాసికంలో టీసీఎస్ నికర లాభం రూ. 11,452 కోట్ల నుంచి రూ. 12,283 కోట్ల మధ్య ఉంటుందని అంచనా. ఇది, గత ఏడాదితో పోలిస్తే 7-8 శాతం పెరుగుదలను సూచిస్తుంది. ఈ రెండు తృతీయాల నడుమలో 3-7 శాతం వృద్ధి చెందొచ్చు. కంపెనీ ఆదాయం రూ. 61,077 కోట్ల నుంచి రూ. 61,662 కోట్లకు చేరుతుందని, ఆర్థిక ఏడాదిలో 3 నుంచి 4 శాతం వృద్ధి చెందుతుందని అంచనా.

**గత త్రైమాసికం ఫలితాలు ..** 2023 డిసెంబర్ త్రైమాసికంలో టీసీఎస్ ఏకీకృత నికర లాభం రూ. 10,846 కోట్లుగా లెక్క తేలింది. ఇది 3.98 శాతం వృద్ధి. నికర అమ్మకాలు 23 రెండో త్రైమాసికంతో పోలిస్తే 5.28 శాతం పెరిగి రూ. 58,229 కోట్లకు చేరుకున్నాయి. ఏడాది ప్రాతిపదికన , నికర లాభం %ం% నికర అమ్మకాలు వరుసగా 11.02 శాతం 19.11 శాతం పెరిగాయి.

స్థిర కరెన్సీ ప్రాతిపదికన ఆదాయం సంవత్సరానికి 13.5 శాతం పెరిగింది. అయితే, 23 మూడో త్రైమాసికంలో ఆపరేటింగ్ మార్జిన్ 0.5 శాతం తగ్గి 24.5 శాతానికి పడిపోయింది. ఆ క్వార్టర్‌లో కంపెనీ ఆర్డర్ బుక్ 7.8 బిలియన్ డాలర్లుగా ఉంది. పన్నుకు ముందు లాభం 23 రెండో త్రైమాసికంలోని రూ. 14,096 కోట్లతో పోలిస్తే, 23 తృతీయ త్రైమాసికంలో 3.89 శాతం పెరిగి రూ.14,644 కోట్లకు చేరుకుంది. 2023 డిసెంబర్ త్రైమాసికంలో టీసీఎస్ ఉద్యోగుల సంఖ్య నికరంగా 5,680 తగ్గింది. ఈ కంపెనీలో సిబ్బంది సంఖ్య తగ్గడం వరుసగా ఇది సెకండ్ క్వార్టర్. 2023-24లో 40,000 మంది ఫ్రెషర్స్‌ను తీసుకుంటామని గతంలోనే ఈ టెక్ మేజర్ ప్రకటించింది. ఎంతమంది కొత్త వాళ్లను తీసుకున్నారో తేలిపోతుంది.

# బీజేపీ తెలంగాణకు ఏం చేసింది : మంత్రి పొన్నం




తెలంగాణ బ్యూరోప్రతినిధిః కేంద్రంలో పదేళ్లు అధికారంలో ఉన్న బీజేపీ తెలంగాణ రాష్ట్రానికి చేసింది ఏమీ లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. శుక్రవారం గాంధీ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. మే13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఏ మొహం పెట్టుకొని ఓట్లు అడుగుతది. ఒక్క విభజన హామీ నెరవేర్చ లేదు, బీజేపీ వచ్చాక తెలంగాణ రాష్ట్రానికి చేసింది ఎంది, అమరుల 7మండలాలు విద్యుత్ ప్రాజెక్టు ను ఆంధ్రకు అప్పజెప్పారు.రేషన్ కార్డులు ఇవ్వలేదు, ఏడాదికి 2కోట్ల ఉద్యోగాలు ఏమైనవి. బీజేపీకి ఎజెండా లేదు, మోడీ,అమిత్ షాలు దేశంలో నవరత్నాల కంపెనీలు అమ్మిన్రు బీజేపీ దళితులకు, బీసీలకు, మైనారిటీలకు వ్యతిరేకం అన్నారు. శ్రీరాముడి పేరున క్షింతలు,కుంకుమ ప్రజలకు ఇచ్చి ఓట్లు అడుగుతున్నారు.బీజేపీ భావోద్వేగాలతో రాజకీయాలు చేస్తుంది. కిషన్ రెడ్డి సికింద్రాబాద్ కు ఏమి చేసిండు. చేనేత కార్మికులకు అండగా ఉన్నది కేవలం కాంగ్రెస్ విభజన హామీలు అమలు చేయలేదు. అమరుల బలిదానాలను అవహేళన చేశారని విమర్శించారు. తెలంగాణ విభజనను బీజేపీ వ్యతిరేకించింది. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అన్ని హామీలు అమలు చేసే దిశాగా అడుగులు వేస్తుంది. బీఆర్ఎస్ హాయంలో 3016 నిరుద్యోగ భృతి ఏమైంది హరీష్ రావు అని ప్రశ్నించారు.

వర్షాకాలం బీఆర్ఎస్ అధికారంలో ఉంది, ఎండాకాలం లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది, బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులకు 25వందలు కూడా నష్ట పరిహారం ఇవ్వలేదు, తాగు నీటి ఇబ్బందులు రాకుండా 10 మంది సీనియర్ అధికారులను నియమించినం, 14న బీజేపీ,బీఆర్ ఎస్ వైఫల్యాలపై దీక్ష చేస్తామని చెప్పారు. 17పార్లమెంట్ లలో కూడ దీక్ష చేస్తాం.

# సిబిఐ కస్టడీకి కవిత



● తీహార్ జైలులో కవితను అరెస్ట్ చేసిన సీబీఐ ● కస్టడీకి అప్పగించాలని కోర్టుకు వినతి ● సీబీఐ అరెస్ట్ చేయడం అక్రమమన్న కవిత ● లిక్కర్ స్కాంలో కవిత కీలక సూత్రధారి అన్న సిబిఐ ● తన అరెస్టను వ్యతిరేకిస్తూ కవిత 2 పిటిషన్లు దాఖలు ● తిరస్కరించిన రౌస్ అవెన్యూ కోర్టు న్యాయమూర్తి

ఢిల్లీ... ఆమెను 3 రోజుల సీబీఐ కస్టడీకి అనుమతిస్తూ రౌస్ అవెన్యూ కోర్టు శుక్రవారం తీర్పు వెలువరించింది. ఈ నెల 15 వరకూ ఆమెకు సీబీఐ కస్టడీకి న్యాయస్థానం అనుమతించింది. ప్రతి రోజూ సాయంత్రం 6 నుంచి 7 గంటల వరకూ కుటుంబ సభ్యులు, న్యాయవాదులను కలిసేందుకు కోర్టు అనుమతి ఇచ్చింది. ఈ నెల 15న ఉదయం 10 గంటలకు కవితను కోర్టులో హాజరు పరచాలని న్యాయమూర్తి సీబీఐను ఆదేశించారు. దీంతో ప్రస్తుతం తీహార్ జైలులో ఉన్న కవితను సీబీఐ తన కస్టడీలోకి తీసుకుని విచారించనుంది. సీబీఐ కస్టడీకి అప్పగించాలన్న పిటిషన్ పై రౌస్ అవెన్యూ కోర్టు తీర్పు రిజర్వ్ చేసింది. ఈడీ కేసులో తీహార్ జైలులో ఉన్న ఆమెను గురువారం అరెస్ట్ చేసిన సీబీఐ శుక్రవారం ఉదయం కోర్టులో హాజరుపరిచింది. దీనిపై విచారించిన న్యాయస్థానం తీర్పు రిజర్వ్ చేసింది. కవితను 5 రోజుల కస్టడీకి అప్పగించాలని.. ఆమె నుంచి మరిన్ని వివరాలు తెలుసుకోవాలని సీబీఐ కోర్టుకు తెలిపింది.

**కవిత ఏమన్నారంటే.? :** దీంతో కోర్టు రూం నుంచి కవితను అధికారులు తీసుకెళ్తుండగా మీడియాలో మాట్లాడుతూతనను సీబీఐ అరెస్ట్ చేయడం అక్రమమని , 'న్యాయ సలహా కావాలని అడిగినా నన్ను అరెస్ట్ చేశారు. నన్ను సీబీఐ అరెస్ట్ చేస్తున్నారనే విషయాన్ని రాత్రి 10:30కు చెప్పారు. మా లాయర్లతో మాట్లాడాలని చెప్పాను' అని పేర్కొన్నారు. అటు, కోర్టులో కవిత తరఫున న్యాయవాది విక్రమ్ చౌదరి వాదనలు వినిపించారు. తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా సీబీఐ కవితను అరెస్ట్ చేసిందని చెప్పారు. ఆమెను అక్రమంగా అరెస్ట్ చేశారని.. హక్కులు కాపాడాలని కోర్టుకు విజ్ఞప్తి చేశారు. తన అరెస్టను వ్యతిరేకిస్తూ కవిత 2 పిటిషన్లు దాఖలు చేయగా.. సీబీఐ కస్టడీ పిటిషన్ పై లంచ్ తర్వాత వాదనలు ప్రారంభం అయ్యాయి. .

**సీబీఐ ఏం చెప్పిందంటే.? :** ఢిల్లీ లిక్కర్ స్కాంలో కవిత కీలక సూత్రధారి అని సీబీఐ పేర్కొంది. 'అప్రూవర్ మాగుంట, శరత్ చంద్ర సెక్షన్ 161. 164 కింద కవిత పాత్రపై వాంగ్మూలం ఇచ్చారు. అయినా కవిత దర్యాప్తునకు సహకరించడం లేదు. మా వద్ద ఉన్న ఆధారాలతో ఆమెను కస్టోడియల్ ఇంటరాగేషన్ చేయాలి. గతంలో ఆమెను విచారణకు పిలిచినా హాజరు కాలేదు. అభిషేక్ బోయినపల్లి భారీ ఎత్తున డబ్బు హవాలా రూపంలో చెల్లించారు. ఈ డబ్బును గోవా ఎన్నికల్లో ఖర్చు పెట్టారు. సౌత్ గ్రూప్ నుంచి రూ. 100 కోట్లు సమీకరించినట్లు వాట్సాప్ చాట్ ధృవీకరిస్తోంది.' అని సీబీఐ కోర్టుకు తెలిపింది. దీనికి సంబంధించిన ఆధారాలు, సాక్ష్యాలు కోర్టుకు అందజేశామని పేర్కొంది. మద్యం పాలసీ కేసులో గత నెల 15న ఈడీ అధికారులు హైదరాబాద్లో కవితను అరెస్ట్ చేశారు.

ఆమె కస్టడీని ఇప్పటికే మూడు సార్లు పొడిగించింది కోర్టు. కవిత రెగ్యులర్ బెయిల్ పిటిషన్పై ఈ నెల 16న విచారణ జరగనుంది. ఈ క్రమంలో కవితను సీబీఐ అరెస్ట్ చేయడం సంచలనంగా మారింది. . కోర్టు తీర్పుతో కవితను సీబీఐ అధికారులు కేంద్ర కార్యాలయానికి తరలించనున్నారు.

ఢిల్లీ లిక్కర్ కేసుకు సంబంధించి పలు అంశాలపై ప్రశ్నించనున్నారు. ఇప్పుడు ఆమె బయటకు రావాలంటే ఈడీ కేసులోనే కాదు సీబీఐ కేసు లోనూ బెయిల్ తెచ్చుకోవాల్సి ఉంటుంది.

# జమ్ము కశ్మీర్‌కు రాష్ట్ర హెూదా



● ఉదంపూర్‌లో నిర్వహించిన ర్యాలీలో ప్రధాని ● కశ్మీర్ని అద్భుత రాష్ట్రంగా మలిచే పనిలో బిజీగా ఉన్నా ● అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు ఎంతో దూరం లేదు ● మీరు కన్న కలలు.. మీ ఎమ్మెల్యేలు, మంత్రులతో పంచుకోవచ్చు ● దర్యాప్తు సంస్థలపై తప్పడు కథనాలు ప్రచారం ● అవినీతి కేసులలో అరెస్టవుతున్న రాజకీయ నేతలు 3 శాతం మాత్రమే

శ్రీనగర్, : జమ్ము కశ్మీర్ కు త్వరలో రాష్ట్ర హోదా కల్పిస్తామని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. అనంతరం రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు నిర్వహిస్తామని వెల్లడించారు. లోక్సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఉదంపూర్ లో నిర్వహించిన ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. జమ్ము కశ్మీర్ అద్భుత రాష్ట్రంగా మలిచే పనిలో బిజీగా ఉన్నానన్నారు. త్వరలో రాష్ట్ర హోదా పొందుతుందని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు ఎంతో దూరం లేదని చెప్పారు. ఈ ఎన్నికల అనంతరం మీరు కన్న కలలు.. మీ ఎమ్మెల్యేలు, మంత్రులతో పంచుకోవచ్చున్నారన్నారు.

జమ్ము కశ్మీర్లో ఎంతో కాలంగా ప్రజలు పడుతోన్న ఇబ్బందులు తాను ఇస్తున్న హామీలతో తొలిగిపోనున్నాయని తెలిపారు. అయితే జమ్ము కశ్మీర్లో మళ్లీ ఆర్టికల్ 370 ని ప్రతిపక్షాలు తీసుకు వచ్చేందుకు ప్రయత్నిస్తు న్నాయని ఈ సందర్భంగా మోదీ ఆరోపించారు. కేంద్రంలో బలమైన ప్రభుత్వం ఏర్పడేందుకు ఈ ఎన్నికలు దోహదం చేస్తాయని ప్రజలు సూచించారు.

ఉదంపూర్ లోక్సభ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థిగా జితేందర్ సింగ్ , జమ్ము నుంచి ఆ పార్టీ అభ్యర్థిగా జుగల్ కిషోర్ ఎన్నికల బరిలో నిలిచారు. వారి తరవున మోదీ ప్రచారం నిర్వహించారు. అయితే 2019, ఆగస్టులో జమ్ము కాశ్మీర్లో అమలులో ఉన్న ఆర్టికల్ 370ని ఈ మోదీ ప్రభుత్వం రద్దు చేసిన విషయం విధితమే. ఏప్రిల్ 19వ తేదీ ఉదంపూర్ లోక్సభ ఎన్నికలు జరగనున్నాయి.

కాగా . ఎన్నికల సీజన్ మొదలుకావడంతో గతంలో మాదిరిగానే ఈసారి ఇంటర్వ్యూలు ఇచ్చేస్తున్నారు ప్రధాని నరేంద్రమోదీ. గడిచిన పదేళ్లలో మోదీ సర్కార్ దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేసిందని ఇంటా బయటా విమర్శలు ఓ రేంజ్లో వెల్లువెత్తాయి. తాజాగా ఈ వ్యవహారంపై రియాక్ట్ అయ్యారు ప్రధాని మోదీ. ఈడీ దర్యాప్తు చేస్తున్న కేసుల్లో రాజకీయ నేతలకు సంబంధించి కేవలం మూడు శాతం మాత్రమేనని సెలవిచ్చారు. మిగతా కేసులన్నీ అవినీతి, నేరగాళ్లకు సంబంధించినవేనని తేల్చిపారేశారు. నేషనల్ మీడియా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన చెప్పాల్సిన నాలుగు మాటలు సూటిగా చెప్పేశారు. . అవినీతిపరులపై కఠిన చర్యలు చేపట్టేందుకు మా ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తోంది. భాజపా అధికారంలో ఉన్న రాష్ట్రాల్లోనూ మా చర్యలు కొనసాగుతున్నాయి. కేవలం రాజకీయ నాయకులనే దర్యాప్తు సంస్థలు లక్ష్యంగా చేసుకుంటున్నాయని కొందరు కావాలనే తప్పుడు కథనాలు సృష్టిస్తున్నారు అని మోదీ వెల్లడించారు. 2014 ముందు ఈడీ అటాచ్ చేసిన ఆస్తుల విలువ 25 వేల కోట్ల రూపాయలు కాగా, పదేళ్లలో ఆ మొత్తం లక్ష కోట్లకు పెరిగిందన్నారు ప్రధాని మోదీ. మూడోసారి కూడా ఎన్డీయే అధికారంలోకి వస్తుందని తెలిసి చాలా మంది విపక్ష నేతలు ప్రచారానికి దూరంగా ఉన్నారన్నారు.పోలింగ్ ప్రారంభం కాకముందు నుంచే చాలా మంది ఈవీఎంలపై నిందలు వేశారు. వచ్చే ఎన్నికల్లో ఎన్డీయే ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తుందని విపక్షాలకూ తెలుసు. అందుకే చాలా మంది ప్రతిపక్ష నేతలు ప్రచారానికి దూరంగా ఉంటున్నారు అని మోదీ విమర్శలు గుప్పించారు. . ముఖ్యంగా అవినీతిపై కఠిన చర్యలు చేపట్టేందుకు మా ప్రభుత్వం ఏమాత్రం వెనుకడుగు వేయలేదన్నారు. గ్రూప్ సి, గ్రూప్ డి ఉద్యోగాల్లో ఇంటర్వ్యూలను రద్దు చేయడం, లబ్ధిదారులకు నేరుగా ప్రయోజనాలు అందేలా నేషనల్ సింగిల్ విండో సిస్టమ్ను తీసుకురావడం దానిలో భాగమేనని గుర్తుచేశారు. ఈ చర్యలతో గత పదేళ్లలో దాదావు 10 కోట్ల మంది నకిలీ లబ్ధిదారుల పేర్లను తొలగించినట్లు పేర్కొన్నారు. దీంతో రూ. 22.75లక్షల కోట్లను తప్పుడు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లకుండా కాపాడినట్లు తెలిపారు.

తమ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లోనూ చర్యలు తీసుకున్నట్లు గుర్తు చేశారు ప్రధాని మోదీ. దర్యాప్తు సంస్థలు కేవలం రాజకీయ నేతలను మాత్రమే టార్గెట్గా పెట్టుకున్నాయని, కొందరు తప్పుడు కథనాలు సృష్టించారని దుయ్యబట్టారు. ఇంతవరకు బాగానే ఉందని తమ రూలింగ్ అద్భుతమైన ప్రగతి సాధిస్తుం దని చెప్పినప్పుడు, మీడియా ముందుకు రావటానికి ఎందుకు ముఖం చాటేస్తున్నారని కాంగ్రెస్ నేతలు పలుమార్లు ప్రశ్నించారు.

గత ఎన్నికల ముందు బాలీవుడ్కి చెందిన ఓ హీరోకి ప్రధాని మోదీ ఇంటర్వ్యూ ఇచ్చారని గుర్తు చేస్తున్నారు. టెక్నాలజీ పరంగా ఇండియా అభివృద్ధి చెందినప్పుడు మీడియాతో మాట్లాడటానికి ప్రధాని ఎందుకు ముఖం చాటేస్తున్నారని ప్రశ్నించవాళ్లూ లేకపోలేదు. నెలకోసారి మన్ కీ బాత్ అంటూ తాను చెప్పాల్సిన నాలుగు ముక్కలు రేడియో ద్వారా చెప్పేసి మమ అనిపించేస్తున్నారని సెటైర్లు పడిపోతున్నాయి. మొత్తానికి ఎన్నికల వేళ మోదీ ఇంటర్వ్యూపై విపక్ష నేతలు కూడా అదే రేంజ్లో మండిపడుతున్నారు.

# అన్నదాతకు ఆలంబన



● తక్కువ ధర కొనుగోళ్లను సహించం ● బాధ్యులపై చర్యలు తప్పవు ● మోసం చేస్తే కఠిన దండన ● అక్రమాలకు పాల్పడే మిల్లర్లు, ట్రేడర్ల ట్రేడ్ లైసెన్సులు రద్దు చేయండి ● కస్టమ్ మిల్లింగ్ నిలిపివేసి బ్లాక్ లిస్ట్‌లో పెట్టండి ● ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశం ● మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, పొంగులేటి సుధాకర్ రెడ్డితో కలిసి ధాన్యం కొనుగోలు, తాగునీటి సరఫరాపై సీఎం ఉన్నత స్థాయి సమీక్ష ● సజావుగా తాగునీటి సరఫరా సాగాలంటూ దిశా నిర్దేశం ● ప్రభుత్వాన్ని బదనాం చేసే కుట్రలు చేస్తున్నారంటూ రేవంత్ రెడ్డి మండిపాటు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ ::రైతులు అమ్ముకునే ధాన్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రైతులను మోసం చేసే మిల్లర్లపై కఠినంగా వ్యవహరించాలని సూచించారు. వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేసే మిల్లర్లు, ట్రేడర్ల ట్రేడ్ లైసెన్సు రద్దు చేయాలని, కస్టమ్ మిల్లింగ్ నిలిపివేసి బ్లాక్ లిస్టులో పెట్టాలని సీఎం శుక్రవారం నాడు ఇక్కడ ఆదేశించారు. సీఎంతో పాటు పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ధాన్యం కొనుగోళ్లు, తాగునీటి సరఫరాపై సమీక్షించారు. కొన్ని చోట్ల తేమ ఎక్కువగా ఉందని చెప్పి వ్యాపారులు, మిల్లర్లు ధరలో కోత పెడుతున్నారని తమ దృష్టికి వచ్చిందని, అందుకే ధాన్యాన్ని మార్కెట్లకు తెచ్చే ముందు ఆరబెట్టాలని ముఖ్యమంత్రి రైతులకు విజ్ఞప్తి చేశారు. నేరుగా కళ్లాల నుంచి వడ్లను మార్కెట్లకు తరలిస్తే తేమ శాతం ఎక్కువగా ఉంటుందని.. ఒకటి రెండు రోజులు ధాన్యాన్ని ఆరబెట్టి మంచి రేటు పొందాలని సీఎం సూచించారు. ధాన్యం ఆరబెట్టేందుకు మార్కెట్ యార్డుల్లోనే తగిన ఏర్పాట్లు చేయాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి వడ్ల దొంగతనం జరుగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని జిల్లాల్లో కలెక్టర్లు తమ పరిధిలోని మార్కెట్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోళ్లు సజావుగా జరిగేలా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. కనీస మద్దతు ధర అమలయ్యేలా చూడాలని, రైతుల నుంచి వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడే పరిష్కరించాలని సూచించారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను ఏ రోజుకారోజు రాష్ట్ర స్థాయి నుంచి పర్యవేక్షించాలని ఆదేశించారు. సంబంధిత విభాగాల అధికారులు పలు జిల్లాలకు వెళ్లి క్షేత్ర స్థాయిలో కొనుగోళ్లు జరుగుతున్న తీరును పరిశీలించాలని సూచించారు. తాగునీటి సరఫరాకు ఉమ్మడి జిల్లాలకు నియమించిన సీనియర్ ఐఏఎస్ అధికారులు ధాన్యం కొనుగోళ్లను కూడా పర్యవేక్షించాలని సీఎం సూచించారు. వడగండ్ల వానలు వచ్చినా ఇబ్బంది లేకుండా అన్ని మార్కెట్ యార్డులు, కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఎన్నికల సమయం కావటంతో కొన్ని చోట్ల రాజకీయ లబ్ధి కోసం ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేందుకు తప్పుడు ఫిర్యాదులు, ఉద్దేశపూర్వక కథనాలు వస్తున్నాయని ముఖ్యమంత్రి అధికారులను అప్రమత్తం చేశారు. అటువంటి వాటిపై వెంటనే ఎన్నికల కమిషన్కు ఫిర్యాదు చేయాలని సీఎం ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని పట్టణాలు, గ్రామాల్లో తాగునీటికి ఇబ్బంది తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సీఎం అధికారులను ఆదేశించారు. పెరుగుతున్న ఎండల దృష్ట్యా రాబోయే రెండు నెలలు మరింత కీలకమని సీఎం అప్రమత్తం చేశారు. గత ఏడాదితో పోలిస్తే ఎక్కువ నీటిని సరఫరా చేస్తున్నప్పటికీ ప్రజల అవసరాలకు సరిపోవటం లేదని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. అప్పటి కంటే భూగర్భ జల మట్టం పడి పోవటంతో ప్రజలు కేవలం నల్లా నీటిపైనే ఆధారపడటంతో ఈ పరిస్థితి తలెత్తిందన్నారు.

తాగునీటి సరఫరా పై దిశా నిర్దేశం

తాగునీటి సరఫరాకు అంతరాయం లేకుండా నిరంతరం పర్యవేక్షించాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఎక్కడైనా ఫిర్యాదు వచ్చినా వెంటనే అక్కడ తాగునీటి సరఫరాను యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించాలని సూచించారు. ఏ రోజుకారోజు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సారథ్యంలో మిషన్ భగీరథ, మున్సిపల్, ఇరిగేషన్, విద్యుత్తు శాఖ అధికారులు తాగునీటి సరఫరాపై సమీక్ష జరపాలని సూచించారు. ఉమ్మడి జిల్లాలకు నియమించిన ప్రత్యేక అధికారులు తాగునీటి ఇబ్బందులున్న చోటికి స్వయంగా వెళ్లి పరిశీలించాలని, అక్కడ సమస్యను పరిష్కరించే చర్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని ఆదేశించారు. హైదరాబాద్ లో తాగునీటి సరఫరాకు ఢోకా లేకుండా, మరింత డిమాండ్ పెరిగినా ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని సీఎం అధికారులను అప్రమత్తం చేశారు.

అవసరమైతే నాగార్జునసాగర్ డెడ్ స్టోరేజీ నుంచి నీటిని హైదరాబాద్ కు తెచ్చుకోవాలని, అందుకు తగిన ఏర్పాట్లు వెంటనే చేయాలని ఆదేశించారు. ఇటు సింగూర్ నుంచి నీటి సరఫరా చేసేందుకు సన్నద్ధంగా ఉండాలన్నారు.

నీటి లభ్యత లేని కృష్ణ బేసిన్

కృష్ణా బేసిన్లో నీటి లభ్యత లేనందున ఎగువన నారాయణపూర్ రిజర్వాయర్ నుంచి తాగునీటిని తెచ్చుకునేలా కర్ణాటక ప్రభుత్వంతో సంప్రదింపులు జరపాలని సీఎం అధికారులకు సూచించారు.

హైదరాబాద్‌లో ఇటీవల సిబ్బంది అత్యుత్సాహంతో ఒకచోట తాగునీటి సరఫరా నిలిచి పోయిందని ఈ సందర్భంగా సీఎం దృష్టికి వచ్చింది. ఉద్దేశ పూర్వకంగా తాగునీటి సరఫరాకు ఆటంకం కల్పించిన వారిని వెంటనే ఉద్యోగాల నుంచి తొలగించాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. అకారణంగా ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చే వారిపై కఠినంగా వ్యవహరించాలని సూచించారు. అటువంటి ఉద్యోగులపై ఉదాసీనంగా వ్యవహరిస్తే అధికారులపై చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

### వరంగల్ టిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ సుధీర్ కుమార్

## అధికారికంగా ప్రకటించిన కేసీఆర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ ::వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ స్థానం నుండి పార్టీ అభ్యర్థిగా డాక్టర్. మారేపల్లి సుధీర్ కుమార్ ను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రకటించారు. హన్మకొండ జిల్లా వాసి,మాదిగ సామాజికవర్గానికి చెందిన డాక్టర్ సుధీర్ కుమార్ హన్మకొండ జిల్లా పరిషత్ చైర్మన్ గా కొనసాగుతున్నారు.2001 నుండి తెలంగాణ ఉద్యమకారుడిగా, పార్టీ కి విధేయుడుగా, అధినేత తో కలిసిపనిచేస్తున్న సుధీర్ కుమార్ సరైన అభ్యర్థిగా ఉమ్మడి వరంగల్ జిల్లా పార్టీ ముఖ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు.ఈ మేరకు అందరితో చర్చించి వారి సలహా సూచనలమేరకు అధినేత కేసీఆర్, సుధీర్ కుమార్ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసి ప్రకటించారు.

# రామేశ్వరం కేఫ్‌లో పేలుడు

● సూత్రధారులు అరెస్ట్ ● 2020 టెర్రరిజం కేసులో వీరిద్దరి ప్రమేయం
● పశ్చిమబెంగాల్‌లో అరెస్ట్ చేసామన్న ఎన్ఐఏ అధికారులు




బెంగళూరు, ఏప్రిల్ 12: బెంగళూరులోని రామేశ్వరం కేఫ్ పేలుడు ఘటనలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ పేలుడు సూత్రధారి అబ్దుల్ మతీన్ తహాతో పాటు ఈ బాంబు అమర్చిన ముసావీర్ హుస్సేన్ను కొల్కత్తాలో అరెస్ట్ చేశారు. ఈ మేరకు ఎన్ఐఏ అధికారులు శుక్రవారం వెల్లడించారు. బెంగళూరులో ఐసిస్కు సంబంధించిన కేసులో అబ్దుల్ మతీన్ తాహా ప్రమేయం ఉందని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు.

2020 టెర్రరిజం కేసులో వీరిద్దరి ప్రమేయం ఉందన్నారు. వీరిద్దరు నకిలీ ధృవపత్రాలు సృష్టించుకొన్నారని.. మహ్మద్ జునెద్ సయ్యదు పేరు షాజిద్గాను, అలాగే తాహా హిందువు విఘ్నేష్ పేరుతో ఆధార్ కార్డు రూపొందించుకున్నారని వివరించారు. ఈ పేలుడుకు పాల్పడిన ఈ ఇద్దరు వ్యక్తులు ఆచూకి తెలిపితే ఒక్కొక్కరికి రూ.10 లక్షలు ఇస్తామని.. అందుకు సంబంధిన నిందితుల ఫోటోలను విడుదల చేసి.. ఎన్ఐఏ రివార్డు ప్రకటించిన విషయం తెలిసిందే.

అయతే ఈ పేలుడులో ప్రధాన నిందితుడుకి సహకరించారనే విచారణలో తేలడంతో... చిక్మంగళుర్కు చెందిన ముజామిల్ షరీఫ్ను గత నెలలో అరెస్ట్ చేసినట్లు తెలిపారు. అయితే ఈ పేలుళ్లలో నిందితులను అరెస్ట్ చేయడానికి కేంద్ర ఇంటెలిజెన్స్ ఏజెన్సీలతోపాటు పశ్చిమ బెంగాల్, తెలంగాణ, కర్ణాటక, కేరళ పోలీసుల సహకారాన్ని తీసుకున్నట్లు ఎన్ఐఏ అధికారులు వెల్లడించారు. ఈ ఏడాది, మార్చి 1వ తేదీ బెంగళూరులోని బ్రూక్ ఫీల్డ్ ప్రాంతంలో రామేశ్వరం కేఫ్లో బాంబు పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 10 మంది వ్యక్తులు గాయపడ్డారు. ఈ పేలుళ్లపై ఎన్ఐఏ విచారణ చేపట్టింది. అందులోభాగంగా సదరు కేఫ్లో ఏర్పాటు చేసిన సీసీ ఫుటేజ్లను పరిశీలించింది.

ఒక వ్యక్తి బ్యాగ్తో కేఫ్కు రావడం.. అతడు టిఫిన్కు ఆర్డర్ ఇవ్వడం.. ఆ తర్వాత అతడు ఆ టిఫిన్ తినకుండానే అక్కడి నుంచి వెళ్లిపోవడం.. అలా అతడు వెళ్లిన కొన్ని నిమిషాలకే కేఫ్లో పేలుడు సంభవించినట్లు సీసీ ఫుటేజ్లో రికార్డ్ అయింది. ఇక ఈ పేలుడు సంభవించిన తర్వాత.. కేఫ్కు వచ్చిన వ్యక్తి పలుమార్లు తన దుస్తులు మార్చినట్లు ఎన్ఐఏ అదికారులు పేర్కొన్నారు.

# కాంగ్రెస్ అభద్రతా భావంలో ఉంది : లక్ష్మణ్




తెలంగాణ బ్యూరోప్రతినిధిః అధికార కాంగ్రెస్ పార్టీ అభద్రతా భావంలో ఉందని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలపై ప్రజల నుంచి వ్యతిరేకత పెరుగుతోందన్నారు. కరువు, నీళ్లు అందక పంటలు ఎండిపోతున్నాయని తెలిపారు. సానుభూతి కోసం తనపై కుట్రలు జరుగురున్నాయని.. రేవంత్ రెడ్డి కొత్త నినాదం ఎత్తుకున్నారని మండిపడ్డారు. మజ్లిస్‌ను గెలిపించమని రేవంత్ రెడ్డి చెప్పారని కాంగ్రెస్ నాయకులే బాహాటంగా చెబుతున్నారన్నారు. మజ్లీస్‌కు సపోర్ట్ చెయ్యడం హనుమంతరావు లాంటి వ్యక్తులకు ఇష్టం లేదన్నారు. సొంత నేతల వలనే కాంగ్రెస్ ప్రభుత్వం పడిపోతుందంటూ వ్యాఖ్యలు చేశారు. అవినీతి పార్టీలకు కొమ్ము కాసే వ్యక్తులు జైళ్లలో ఉన్నారన్నారు. హామీల విషయంలో బీఆర్ఎస్‌కు పట్టిన గతే కాంగ్రెస్‌కు పడుతుందని హెచ్చరించారు. అబద్ధాలకు కాంగ్రెస్, అహంకారనికి బీఆర్ఎస్‌లు మారుపేరు అంటూ విమర్శలు గుప్పించారు. తనపై, తన ప్రభుత్వంపై కుట్ర జరుగుతుందని ప్రజలను మభ్య పెడుతున్నారన్నారు. రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అవుతారని కాంగ్రెస్ రిఫరెండంగా ప్రకటిస్తారా..! అని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ప్రశ్నించారు.

### ఉద్యోగుల వయో పరిమితి వార్తల్లో వాస్తవం లేదు

# రాష్ట్ర ప్రభుత్వం స్పష్టీకరణ

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:: 'రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల వయో పరిమితిని 61 ఏళ్లుగా లేదా 33 సంవత్సరాల సర్వీసు' అంటూ వివిధ వార్త పత్రికలూ, సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వార్తల్లో ఏమాత్రం నిజం లేదని అధికార వర్గాలు తెలిపాయి. ఈ అంశంపై ప్రభుత్వ స్థాయిలో ఏవిధమైన ప్రతిపాదన కానీ, ఫైల్ నిర్వహణ లేదని స్పష్టం చేశాయి. ఈ విధమైన వూహ జనిత వార్తలు రాయడం, దీనిని సామాజిక మాధ్యల్లో ప్రసారం చేయడం సరైంది కాదని పేర్కొన్నారు. ఇలాంటి అవాస్తవ వార్తలు ప్రచురించే / ప్రచారం చేసే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకునే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుందని ఒక అధికార ప్రకటనలో తెలిపారు.

### నార్కో అనాలసిస్‌కు నేను సిద్ధం...

# రేవంత్ రెడ్డి, కిషన్ రెడ్డి సిద్ధమా?



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఫోన్ ట్యాపింగ్ కేసులో తాను లైడిటెక్టర్ పరీక్షలకు, నార్కో అనాలసిస్‌కు సిద్ధమని, ఈ కేసుతో తనకు ఎలాంటి సంబంధం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మరి రేవంత్ రెడ్డి కూడా తన మంత్రుల ఫోన్లను ట్యాపింగ్ చేయలేదని నార్కో అనాలసిస్‌కు సిద్ధమా? పెగాసిస్‌పై కిషన్ రెడ్డి సిద్ధమా? అని సవాల్ చేశారు. వారు కూడా వస్తానంటే తాను దేనికైనా రెడీ అన్నారు. ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిల ఫోన్లను ట్యాప్ చేయలేదని రేవంత్ రెడ్డి లైడిటెక్టర్ పరీక్షలకు సిద్ధమేనా? అని నిలదీశారు.

శుక్రవారం టీవీ9 'క్రాస్ ఫైర్'లో ఆయన మాట్లాడుతూ... జాతీయ భద్రత కోసం ఫోన్ ట్యాపింగ్ అవసరమని మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గతంలోనే చెప్పారని గుర్తు చేశారు. 2010లో దిగ్విజయ్ సింగ్, శరద్ పవార్, ప్రకాశ్ కారత్ ఫోన్లను నాటి యూపీఏ ప్రభుత్వం ట్యాప్ చేసిందన్నారు. తెలంగాణ ఉద్యమం సమయంలో కూడా తమ ఫోన్లను కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వం ట్యాప్ చేసిందని పొన్నం ప్రభాకర్, వివేక్‌లు ఆరోపించారని గుర్తు చేశారు. కిరణ్ కుమార్ రెడ్డిపై శంకర్ రావు ఫిర్యాదు చేశారన్నారు. కానీ చట్టవ్యతిరేకంగా ఫోన్ ట్యాపింగ్ చేస్తే మాత్రం వారు శిక్షార్హులే అన్నారు.

**ఎక్కడైనా, ఎప్పుడైనా నేను సిద్ధం**

ఫోన్ ట్యాపింగ్ విషయంలో కిషన్ రెడ్డి, రేవంత్ రెడ్డితో ఎక్కడ చర్చ పెట్టినా తాను సిద్ధమే అన్నారు. నేనేదో బెదిరించానని వారు ఆరోపణలు చేస్తున్నారని... వారికి చిత్తశుద్ధి ఉంటే తనలా లైడిటెక్టర్ పరీక్షలను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని సవాల్ చేశారు. తాను లైడిటెక్టర్ లేదా నార్కో అనాలసిస్ దేనికైనా... ఎప్పుడైనా... ఎక్కడైనా రెడీ అన్నారు. తాను కడిగిన ముత్యంలా బయటకు వస్తానన్నారు. కానీ వారు కూడా తన సవాల్‌కు ముందుకు రావాలన్నారు.



## మోడీ మూడోసారి ప్రధాని ఖాయం

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మూడోసారి భారత ప్రధానిగా నరేంద్ర మోడీ కావడం ఖాయమని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు సురభి రవీందర్ రావు స్పష్టం చేశారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడం గెలిపించాలని కోరుతూ ఈ సందర్భంగా పలువురు బిజెపి నాయకులు కార్యకర్తలు కలిసి కరపత్రాలు అందజేసి బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా చెన్నమనేని స్రవంతి మాట్లాడుతూ

ప్రతిపక్ష పార్టీగా కేసీఆర్ ను కాంగ్రెస్ ప్రశ్నించి కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో కూరుకుపోయేలా చేశారని విమర్శించారని కార్పొరేషన్లు పెట్టి, తప్పుడు జి ఎస్ డి బి ప్రకటించి ఎఫ్ ఆర్ బి ఎం పెంచుకున్నారని కాంగ్రెస్ నేతలు చెప్పింది నిజం కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఇచ్చే హామీలు అమలవుతాయో లేదో అన్న సోయి ఉండాలి కదా అని. సోయి ఉండి, ఎన్ని అబద్ధాలైనా చెప్పి, అవగాహన ఉండి హామీలిచ్చారన్నది కాంగ్రెస్ పార్టీ సమాధానం చెప్పాలన్నారు. అధికారం లేని నాడు ఒకమాట, ఉన్ననాడు మరో మాట కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతున్నారున్నారు. కాంగ్రెస్ నాయకులు అధికారంలోకి రావాలన్న అత్యాశతో అమలు కాని హామీలతో అధికారంలోకి వచ్చి హామీలు అమలు చేయడం లేదని విమర్శించారు. ఎన్నికల్లో గెలవడం కోసం జిల్లాల వారీగా డిక్లరేషన్లు ప్రకటించి గద్దెనెక్కిన కాంగ్రెస్ ఇప్పుడు చేస్తుంది ఏమిటని ప్రశ్నించారు. మహిళలు సైతం భారతీయ జనతా పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు.. కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ఎం రవి కుమార్ యాదవ్, డాక్టర్ నరేష్ కొరడాల, కమలాకర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, కేశవరావు, మణి భూషణ్, రామరాజు, నరసింహ చారి, శ్రీనివాస్, నర్సింలు, భూపాల్ రెడ్డి, గోపాల్, మనోజ్, శ్రీనాథ్ రఘు ప్రవీణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రస్థానం అప్రతిహతం

**● జెట్ స్పీడ్‌లో పరిపాలన ● అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళు ● విప్లవాత్మకమైన మార్పులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం ● తెలంగాణ రాష్ట్రాన్ని దేశ చిత్రపటంలో అగ్రస్థానంలో నిలబెట్టే దిశగా అడుగులు**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:: అనూహ్యమైన రీతిలో జన ప్రభంజనాన్ని సృష్టించి తెలంగాణ రాష్ట్రంలో అధికారాన్ని చేజిక్కించుకున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇప్పటికే నాలుగు నెలల పదవీ కాలాన్ని దిగ్విజయంగా పూర్తి చేసుకుంది. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుని హోదాలో ఎన్నికల ప్రచారాన్ని ఉధృతలూగించిన జనహృదయ నేత రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం కూడా అదే ఊపులో ఉన్నారు. అప్రతిహత ప్రస్థానాన్ని కొనసాగిస్తున్నారు. తనదైన రీతిలో పరిపాలనను పరుగులు పెట్టిస్తూ భారతదేశంలోనే యువ ముఖ్యమంత్రిగా, విప్లవాత్మకమైన భావాలతో కూడిన వినూతమైన నేతగా, బహుజన పిపాసిగా తనదైన శైలిని ప్రదర్శిస్తున్నారు. ఫలితంగా గతంలో కన్నా భిన్నంగా అందరి చూపు తెలంగాణ రాష్ట్రం వైపు మళ్ళింది. కొత్త ఆలోచనలకు పదును పెట్టి, జన బాహుల్యంతో మమేకమై, తానున్నానంటూ భరోసానిస్తూ, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను స్పృశిస్తూ ముందుకు సాగుతున్నారు. అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నారు. రోజుకు 18 గంటలు అయినా పని చేయడానికి ఏమాత్రం వెనకాడని నైజం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కావడం విశేషం. సెలవు అనేదే లేకుండా, నిరంతరం తమపై ఎంతో విశ్వాసం ఉంచి ఎన్నుకున్న ప్రజల కోసం ఏదైనా చేయాలనే తపన యువ ముఖ్యమంత్రి లో ప్రస్ఫుటం అవుతుంది. పార్టీకి దిక్సూచిగా, ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య

సమర్థత కలిగిన నికార్సైన వారధిగా అనతి కాలంలోనే పేరు తెచ్చుకోవడం అనితర సాధ్యమే అవుతుంది. లెక్కకు మిక్కిలి కార్యక్రమాలను నిర్వహిస్తూ, హామీ ఇచ్చినట్టుగా ఆరు గ్యారెంటీలపై ఫోకస్ పెడుతూ, పరిపాలనను గాడిన పెడుతూ, ఇంతవరకు పదేళ్ల కాలంలో జరిగిన అక్రమాలపై ఆరా తీస్తూ అత్యంత సమర్థత కలిగిన ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి

పేరు తెచ్చుకోవడం విశేషం.

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు నెలల కాలం పూర్తి కావడంతో అందరి దృష్టి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైపు మళ్ళింది అనడం ఇక్కడ అతిశయోక్తి కాదు. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు మేలు జరిగేలా ప్రజాపాలన దిశగా అనేక పథకాలను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి సర్కారు, మరిన్ని కీలక నిర్ణయాల దిశగా అడుగులు వేస్తోంది. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు వ్యయ ప్రయాసలకు ఓర్చి అయినా తెగింపులు ప్రదర్శించడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే చెల్లింది. ఇప్పటికే మహిళలకు ఫ్రీ బస్సు ప్రయాణానికి భారీగా స్పందన లభిస్తోంది. ప్రత్యేకించి తెలంగాణాలో అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తనదైన మార్కు చూపించే విధంగా పాలనను అందిస్తున్నది. ప్రజలకు ఆరు గ్యారంటీల పథకాలు అందివ్వడమే టార్గెట్ గా సీఎం రేవంత్ ప్రభుత్వం పనిచేస్తుంది. ఈ విషయంలో ముఖ్యమంత్రి పట్టుదల పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం అవుతుంది. మహిళలకు బస్సులలో ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం, ఆరోగ్య శ్రీపరిమితిని రూ. 10 లక్షలకు పెంచడం వంటి నిర్ణయాలను అమలు చేసింది. దీనితో పాటు ఇప్పటికే అర్హులైన పేదలకు రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటివి పథకాలను అమలు చేయడం జరుగుతుంది. దీనితో పాటు 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లనిర్మాణానికి కూడా శ్రీకారం చుట్టినట్లు తెలంగాణ సర్కారు పాలనపై ప్రగతి నివేదిక లో వెల్లడించింది. అంతేకాకుండా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటామని రాష్ట్ర ప్రభుత్వం విస్పష్టంగా ప్రకటించింది. అదే విధంగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గత ప్రభుత్వం చేసిన అవినీతిని ప్రక్షాళన చేయడం ప్రారంభించింది. ఇది ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో పెను ప్రకంపనలు సృష్టిస్తున్నది. ప్రజల బాధలు వినాలనే లక్ష్యంతో వారి నుంచి వినతులు స్వీకరించే కార్యక్రమం ప్రారంభించింది. వాటి సత్వర పరిష్కారం కూడా మొగ్గు చూపింది. అధికార యంత్రాంగానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్దిష్టమైన ఆదేశాలను జారీ చేశారు. అలసత్వం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. అనేక శాఖలను పూర్తిగా ప్రక్షాళన చేసి, రాష్ట్ర ప్రభుత్వం విచారణ ప్రారంభించింది. టీఎస్పీఎస్సీని పూర్తిగా ప్రక్షాళన చేసింది. విద్యార్థులకు ఇప్పటికే అనేక ఉద్యోగాల ఆఫర్ లెటర్ లు కూడా ఇచ్చింది. నిరుద్యోగులకు తాము అండగా ఉంటామని ప్రకటించడం ఎన్నికల సమయంలోనే కాంగ్రెస్ పార్టీ ఈ విధమైన హామీని ఇచ్చి ఇప్పుడు కార్యాచరణను రూపొందించి అమలు చేస్తున్నడి. ఇటు గ్రూప్ 1 పోస్టుల సంఖ్యను పెంచడంతో పాటు, అన్నిరకాల ప్రభుత్వ ఎగ్జామ్ లలో తప్పిదాలు దొర్లకుండా ఎగ్జామ్ ల నిర్వాహణలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకొవాలని కూడా టీఎస్పీఎస్సీ అధికారులను రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. ప్రజలకు పథకాలు అందేలా శ్రీకారం చుడుతూనే అధికార యంత్రాంగానికి నిరంతరం ఆదేశాలు ఇస్తున్నారు. అటు గత బీఆర్ఎస్ చేసిన తప్పిదాలను తూర్పార పడుతున్నారు.. సాగునీరు, ప్రాజెక్టులు, ధరణి మొదలైన వాటిలో భారీగా అవినీతి జరిగిందని దీనిపై ప్రత్యేకంగా కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ చేపట్టింది. దీనిలో పలువురు ప్రభుత్వ అధికారులను పోలీసులు అరెస్టు చేసి విచారణ సాగిస్తున్నారు. అవినీతి రహిత పక్షపాతరహిత పరిపాలన అందిస్తామని ముఖ్యమంత్రి పలు సందర్భాలలో ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర ప్రజానీకానికి సంకేతాలు ఇచ్చారు. అంతటితో ఆ కొండా ప్రభుత్వం హైదరాబాద్ లో సెకంట్ ఫెజ్ మెట్రో పనులకు శ్రీకారం చుట్టింది. రూ. 2700 కోట్లతో ప్రభుత్వ ఐటీఐల్లో అడ్వాన్డ్ టెక్నాలజీ సెంటర్ల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. మూసి నదీ ప్రక్షాళన, పరీవాహక ప్రాంతాల రీడిజైన్స్, ప్రతిపాదనలను సిద్ధం చేస్తుంది. సింగరేణి ఉద్యోగులకు రూ. కోటి ప్రమాద భీమా, హైకోర్టు నూతన భవనానికి 100 ఎకరాల స్థలం కేటాయించారు. అదే విధంగా ఒక్కో నియోజక వర్గానికి 10 కోట్లు చొప్పున, నియోజక వర్గాల డెవలప్ మెంట్ కోసం రూ. 1,190 కోట్లు కేటాయిస్తున్నట్లు పేర్కొన్నారు. నారాయణ పేట- కోడంగల్ ఎత్తిపోతల పథకం శంకుస్థాపన, మెడికల్, నర్సింగ్, ఫిజియో థెరపీ కళాశాలకు భూమిపూజలు చేశారు.

పార్లమెంట్ ఎన్నికలు ముగిసిన అనంతరం మరిన్ని పథకాల వైపు రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేయనున్నది.

విప్లవాత్మకమైన మార్పులతో, ప్రజలకు అందుబాటుబాటులో ఉండే విధానాలను అమలు చేసేందుకు ముఖ్యమంత్రి తహతహలాడుతున్నారు.

ఆ దిశగానే అధికార యంత్రంగాన్ని పరుగులు పెట్టిస్తున్నారు.

## బీఆర్ఎస్ ఓడడంతో ప్రజలు బాధపడుతున్నరు : ఎంపీ రవిచంద్ర

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:: కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలుకపోయినట్లు అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడడంతో తాము చేసిన పొరపాటుకు ప్రజలు బాధపడుతున్నారని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 125 రోజులవుతున్న ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చడం లేదని నిశితంగా విమర్శించారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన రూ. 2లక్షల రుణమాఫీ, వరి క్వింటాలుకు రూ. 500బోనస్, రూ. 4వేల పింఛన్లు అమలు జాడనే లేదని ఎంపీ రవిచంద్ర దుయ్యబట్టారు. ఖమ్మం లోకసభ నియోజకవర్గ ఎన్నికల సన్నాహక సమావేశం సత్తుపల్లి నియోజకవర్గం పెనుబల్లి మండలం వీ.ఎం.బంజారాలో శుక్రవారం సాయంత్రం జరిగింది. ఈ సమావేశానికి ఎంపీ రవిచంద్ర, లోకసభలో బీఆర్ఎస్ పక్ష నేత, పార్టీ ఖమ్మం లోకసభ నియోజకవర్గ అభ్యర్థి నామ నాగేశ్వరరావు, బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు, సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యలతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, పేదలకు తెల్ల రేషన్ కార్డులిస్తామని హడావుడి చేసి విస్మరించారన్నారు. కాంగ్రెస్ పార్టీకి లోకసభ ఎన్నికల్లో కూడా పొరపాటున ఓటేస్తే, వాళ్లు ప్రజల్ని పూర్తిగా మర్చిపోయే ప్రమాదం పొంచి ఉందన్నారు. ప్రజలకు ఇప్పుడిప్పుడే బాగా తెలిసి వస్తున్నదని, బీఆర్ఎస్ ఓడిపోవడం, కేసీఆర్ అధికారం కోల్పోవడం పట్ల అన్ని వర్గాల వాళ్లు బాధపడుతున్నారని చెప్పారు. తాము చేసిన పొరపాటును గ్రహించిన ప్రజలు లోకసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు ఏకపక్షంగా ఓట్లు వేస్తారన్న విశ్వాసాన్ని ఎంపీ వద్దిరాజు వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అంకితభావం, నిబద్ధత కలిగిన నాయకుడని, ఆయన ఓడిపోవడం సత్తుపల్లి ప్రజల దురదృష్టమన్నారు. సండ్ర ఓడిపోయారంటే కేసీఆర్ గారు కూడా నమ్మలేకపోయారని ఎంపీ రవిచంద్ర చెప్పారు. పార్లమెంటులో తెలంగాణ ప్రజల పక్షాన బలమైన వాణి వినిపించిన బీఆర్ఎస్ అభ్యర్థి నామ నాగేశ్వరరావును మనమందరం సైనికుల మాదిరిగా పనిచేసి భారీ ఓట్ల మెజారిటీతో గెలిపిద్దామని ఎంపీ వద్దిరాజు గులాబీ శ్రేణులను కోరారు. సమావేశానికి కనగాల వెంకట్రావు అధ్యక్షత వహించగా, ఎంపీపీ లక్కినేని అలేఖ్య, జేడ్పీటీసీ చెక్కిలాల మోహన్ రావు, మండల కో-ఆప్షన్ మెంబర్ గౌస్ తదితర ప్రముఖులు ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ నాయకులు కస్తూరి, పసుపర్తి వెంకటేశ్వరరావు, బెల్లంకొండ చలపతిరావు, లగడపాటి శ్రీనివాసరావు, తాళ్లూరి జీవన్, సింహాద్రి యాదవ్, లక్కినేని వినీల్, వేముల నర్సింహారావు, సుధీర్ బాబు, కృష్ణయ్యలతో పాటు పెద్ద సంఖ్యలో గులాబీ శ్రేణులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజ్యసభకు తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికై పదవీ ప్రమాణం చేసిన ఎంపీ వద్దిరాజును బీఆర్ఎస్ నాయకులు శాలువాలతో సత్కరించారు.

# 33 శాతం కోటా సరే

**● తెలంగాణలో మహిళా నేతలకు టికెట్లేవి? ● బీఆర్ఎస్‌లో ఒక్కరికే అవకాశం ● 14 సీట్లు ప్రకటించిన కాంగ్రెస్‌లో ముగ్గురు మహిళలకు చోటు ● 17 స్థానాలను వెల్లడించిన బీజేపీలో ఇద్దరు మహిళా అభ్యర్థులు ● బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్‌లపై మహిళా నేతల మండిపాటు**

తెలంగాణ బ్యూరోప్రతినిధిః చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు.. దాదావు మూడు దశాబ్దాల డిమాండ్ ఇటీవల నెరవేరింది. మున్ముందు మూడొంతుల్లో ఒక వంతు మహిళా నేతలే ఉండనున్నారు. కాగా, ఈ రిజర్వేషన్ అమల్లోకి రావడానికి కొంత సమయం పట్టనుంది. అయితే, రిజర్వేషన్ ఆమోదం పొందిన వెంటనే జరుగుతున్న లోక్ సభ ఎన్నికల్లో ఆయా రాజకీయ పార్టీలు ఎంతమంది మహిళలకు టికెట్లిచ్చాయనేది ఆసక్తికర అంశం. దేశవ్యాప్తంగా లెక్కలు తేలకున్నా.. తెలంగాణ వరకు చూస్తే.. మొత్తం 17 సీట్లున్నాయి. కనీసం ప్రతిపార్టీ ఐదుగురు మహిళలకు సీట్లివ్వాలి. మరి ఎలా ఇచ్చాయో చూస్తే..14లో 3.. కాంగ్రెస్ ముందంజ లోక్ సభ ఎన్నికల్లో తెలంగాణలోని 14 సీట్లకు ఇప్పటివరకు కాంగ్రెస్ అభ్యర్థులను ప్రకటించింది. ఖమ్మం, కరీంనగర్, హైదరాబాద్ సీట్లకు ఇంకా వెల్లడించలేదు. అయితే, 14లో ముగ్గురు మహిళలకు టికెట్లిచ్చింది. మల్కాజిగిరి వంటి పెద్ద నియోజకవర్గం నుంచి సునీతా మహేందర్ రెడ్డిని బరిలో దింపింది. ఆదిలాబాద్ లో ఆత్రం సుగుణకు అవకాశం ఇచ్చింది. వరంగల్ లో కడియం కావ్యను నిలిపింది. బీఆర్ఎస్ ఒకరికి బీఆర్ఎస్ మొత్తం 17 సీట్లకూ అభ్యర్థులను ప్రకటించింది. ఇందులో మహబూబాబాద్ లో సిట్టింగ్ ఎంపీ మాలోత్ కవితను బరిలో నిలిపింది. వాస్తవానికి కడియం కావ్యను బీఆర్ఎస్ ముందుగా వరంగల్ అభ్యర్థిగా ప్రకటించింది. కానీ, ఆమె తన తండ్రి శ్రీహరితో కలిసి కాంగ్రెస్ లో చేరారు. దీంతో కారు పార్టీ ఒక్క సీటే మహిళలకు ఇచ్చినట్లయింది. హైదరాబాద్ సహ బీజేపీ 2... తెలంగాణ రాజధాని హైదరాబాద్ ఎంఐఎం అడ్డా. అలాంటిచోట తొలిసారి మహిళకు టికెటిచ్చింది బీజేపీ. మాధవీ లతను పోటీకి దింపి మజ్లిస్ అధినేత అసదుద్దీన్ ను ఢీకొడుతోంది. సీనియర్ నాయకురాలు డీకే అరుణకు మహబూబ్ నగర్ టికెట్ కేటాయించింది. ఇద్దరు మహిళలకే టికెట్లు ఇవ్వగలిగింది. ఒక్కొక్కరు 5 ఇవ్వాల్సి ఉండగా.. ఇచ్చింది మొత్తం 6 మహిళలకు ఒక్కొక్క పార్టీ ఐదేసి సీట్లివ్వాల్సిన చోట మొత్తం మూడు ప్రధాన పార్టీలు కలిపి ఆరు సీట్లే ఇచ్చాయి. కాగా, మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ 2029 ఎన్నికల నుంచి అమల్లోకి రానుంది. మరి అప్పటికి పరిస్థితి ఎలా ఉంటుందో చూడాలి.

## ఖాళీ ఉద్యోగాలను ఎందుకు భర్తీ చేయడం లేదు

**● ప్రభుత్వ శాఖల్లో లక్షలాది ఉద్యోగాల ఖాళీలు ● యువత సహనాన్ని పరీక్షించవద్దు ● వెంటనే 2లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలి ● గ్రూప్ 1,2,3,4 పోస్టులు పెంచాలి ● టీచర్ పోస్టులు 25వేలకు పెంచాలి ● తెలంగాణ నిరుద్యోగుల సదస్సులో బీసీ నేత, ఎంపీ ఆర్.కృష్ణయ్య**



తెలంగాణ బ్యూరోప్రతినిధిః కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానం ప్రకారం 2 లక్షల ఉద్యోగాల భర్తీకై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం వందలాది మంది నిరుద్యోగులు ఉస్మానియా యునివర్సిటి నుండి విద్యానగర్ బి.సి భవన్ వరకు ర్యాలీగా వచ్చారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య మాట్లాడారు. గ్రూప్-1 సర్వీస్ కింద 503 పోస్టులు ప్రకటించారు. కానీ డైరెక్ట్ రిక్రూట్మెంట్ కోట పోస్టులు కరెక్టుగా లెక్కిస్తే 1600కు, గ్రూప్-2 సర్వీస్ కింద 783 పోస్టులు భర్తీ చేస్తున్నట్లు ప్రకటించారు. వీటిని కూడా కరెక్టు గా లెక్కిస్తే 2200 లకు, గ్రూప్ పోస్టులు 1383 వాస్తవంగా 3వేలకు పైగా ఉన్నవి, గ్రూప్-4 సర్వీస్ కోటా కింద 8500 పోస్టులు ప్రకటించారు. ఇవి 25 వేలకు పైగా ఉంటాయి. టీచర్ పోస్టులు 11వేలు ప్రకటించారు. రిపోర్ట్ ప్రకారం 25 టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ ర్యాలికి వేముల రామకృష్ణ, సి. రాజేందర్, మధుసూదన్, అనంతయ్య, నందగోపాల్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు. ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఒకే దఫా 2లక్షల ఉద్యోగాలను భర్తీ చేయడానికి ఆదేశాలు జారీ చేయడం గొప్ప విషయమే. రాష్ట్ర ప్రభుత్వ అధికారులు కొందరు డైరెక్ట్ రికట్ మెంట్ కోటా క్రింద భర్తీ చేయవలిసిన గ్రూప్-1,2,3,,4 సర్వీస్ ఉద్యోగాలను సరిగ్గా పూర్తి స్థాయిలో లెక్కించి గణన చేసి భర్తీ చేయడానికి ప్రతిపాదనలు పంప లేదు. ఏదో నామమాత్రంగా లెక్కిచి ప్రతిపాదనలు పంపారు. ఇప్పటికే అన్ని శాఖలలో అడ్ హక్ ప్రమోషన్ల పేరుమీద భర్తీ చేశారు. కొందరు ఉన్నతాదికారులు డైరెక్టు రికట్ మెంట్ లెక్కించడంలో అన్యాయం చేస్తున్నారు. డైరెక్టు రికట్ మెంట్ కోటా పోస్టులను ప్రమోషన్ల క్రింద భర్తీ చేశారు. గ్రూప్-1 సర్వీస్ కింద గత 10 సంవత్సరాలుగా పోస్టుల భర్తీ చేయలేదు. అలాగే గ్రూప్-2 సర్వీస్ కింద 6 సంవత్సరాలుగా నోటిఫికేషన్ లేదు. గతంలో ఇచ్చిన నోటిఫికేషన్ లో పూర్తి స్థాయి డైరెక్ట్ రిక్రూట్మెంట్ కోట భర్తీ చేయకుండా నామమాత్రంగా భర్తీ చేశారు. అందుకే ఈ కింది అంశాలను పరిగణలోకి తీసుకొని డైరెక్ట్ రిక్రూట్మెంట్ కోటా లెక్కించాలి. గత 10 సంవత్సరాలుగా గ్రూప్-1 స్థాయి పోస్టులు, గ్రూప్-2 పోస్టులలో ఎంతమంది రిటైర్ అయ్యారు. ఎంతమందికి ప్రమోషన్లు ఇచ్చారు. లెక్కించి భర్తీ చేయాలి. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడ్డ 23 జిల్లాలోని వాటిలో 40 శాఖల జిల్లా ఆఫీసులు, తాలూకా ఆఫీసులు ఏర్పడ్డాయి. అలాగే 131 మండలాలు, 30 రెవెన్యూ డివిజనల్ ఆఫీసులు, 76 మున్సిపాలిటిలు, 7 మున్సిపల్ కార్పోరేషన్లు, 25గ్రా ఆఫీసులు, 31 పోలీస్ సర్కిల్స్, 7 పోలిస్ కమిషనరేట్లు, 4,383 గ్రామపంచాయతీలు కొత్తగా ఏర్పడ్డాయి. ఇందులో గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-4 సర్వీస్ పోస్టులు పెద్ద ఎత్తున ఏర్పడ్డాయి. కొత్తగా ఏర్పాటు చేసిన జిల్లాలకు, మండలాలకు మున్సిపాలిటీలకు కొత్త పోస్టులు మంజూరు చేయలేదు. వీటిని వెంటనే మంజూరు చేయాలి. ఇందులో డైరెక్ట్ రిక్రూట్మెంట్ కోటా లెక్కించాలి. వాటిలో గ్రూప్- 50 శాతం, గ్రూప్-2 లో 30 నుంచి 40 శాతం డైరెక్ట్ రిక్రూట్మెంట్ కోటా కింద ఎన్ని పోస్టులు వస్తాయో పూర్తి స్థాయిలో లెక్కించి భర్తీ చేయాలి. గ్రూప్-4 సర్వీస్ అంటే జూనియర్ అసిస్టెంట్ పోస్టులు గత 25 సం.రాలుగా జిల్లా ఆఫీసులు, క్రింది స్థాయి ఆఫీసుల పోస్టులు భర్తీ చేయడం లేదు. కేవలం సచివాలయం, డైరెక్టరేట్ పోస్టులు మాత్రమే భర్తీ చేస్తున్నారు. మిగతా జిల్లా - మండల స్థాయి జూనియర్ అసిస్టెంట్ పోస్టుల భర్తీ చేయడం లేదు. చాలా సంవత్సరాల తరువాత ఇటీవల జారీచేసిన గ్రూప్ సర్వీస్ పోస్టులలో జిల్లా పోస్టులు కలిపారు. మొత్తం పోస్టులు తక్కువగా యున్నవి. కావున అన్నీ జిల్లాలలో యున్న ఖాళీలు లెక్కించి భర్తీ చేయాలి. ఇవన్నీ అంశాలను సమగ్రంగా పరిశీలించవలసిన ఆవశ్యకత ఉంది. కొత్త తరాన్ని యువతరాన్ని డైరెక్టు రికట్ మెంట్ ద్వారా ప్రభుత్వ యంత్రాంగం లోకి తీసుకువస్తే సమర్థవంతమైన, అవినీతికి తావులేని పాలన లభిస్తుంది. యువత శక్తి-యుక్తులు సమాజాభివృద్ధికి ఉపయో గించ వచ్చును. యువతను పాలనరంగం లోకి తీసుకువస్తే ఉత్సాహం తో, అంకిత భావంతో నిజాయితీగా పని చేస్తారు. అందుకోసం సీఎం రేవంత్ సమగ్రంగా పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని కృష్ణయ్య విజ్ఞప్తి చేశారు.

# మెదక్‌లో విజయం మనదే



తెలంగాణ బ్యూరోప్రతినిధిః మెదక్‌లో బీసీలకు కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇచ్చిందని... ఇతర పార్టీలు బీసీలను పట్టించుకోలేదని మంత్రి కొండా సురేఖ అన్నారు. శుక్రవారం పఠాన్ చెరు మండలం గణేష్ గడ్డ గణేష్ దేవస్థానం వద్ద కాంగ్రెస్ ప్రచార రథాలకు పూజలు చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, ఎంపీ అభ్యర్థి నీలం మధు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండా సురేఖ మాట్లాడుతూ.. మెదక్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరేస్తామన్నారు. ప్రణాళికాబద్ధంగా పార్టీ విజయానికి కృషి చేస్తున్నామన్నారు. పార్టీ శ్రేణులు సైనికుల్లా పనిచేయాలని కొండా సురేఖ పిలుపునిచ్చారు. శాసనసభ ఎన్నికలలో కొంత కమ్యునికేషన్ గ్యాప్‌తో ఇక్కడ ఓటమి పాలయ్యామన్నారు. పొరపాట్లు సాధారణంగా జరుగుతుంటాయని.. వాటిని మనమే పరిష్కారం చేసుకుందామన్నారు. బేషజాలు, భేదాభిప్రాయాలు వీడనాడి పార్టీ గెలువునకు పనిచేయాలని సురేఖ తెలిపారు. అనంతరం టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్, కాంగ్రెస్‌కు మాత్రమే పోటీ ఉంటుందన్నారు. మేము కొట్టే పంజాలకు ఇతర పార్టీలు గిలగిల కొట్టుకోవాల్సిందేనన్నారు. మెదక్ పార్లమెంట్ సీటు కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందన్నారు. ఇక మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతూ.. బీసీలకు కాంగ్రెస్ మాత్రమే అవకాశం కల్పిస్తుందన్నారు. ఈ సారి మెదక్‌లో ఎగిరేది కాంగ్రెస్ జెండాయేనని అన్నారు. ఇందిరా గాంధీ ప్రాతినిధ్యం వహించిన మెదక్ పార్లమెంట్ స్థానాన్ని కాంగ్రెస్ గెలుస్తుందన్నారు.

## తెలంగాణలో మళ్లీ వచ్చేది బీఆర్‌స్సే



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణలో మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని ఎమ్మెల్యే హరీష్‌రావు ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం కొండ భూదేవి గార్డెన్‌లో మెదక్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సిద్దిపేట పట్టణ కార్యకర్తల సమావేశంలో హరీష్ పాల్గొని ప్రసంగించారు. మనం పదేళ్లు పాలించినం... వాళ్ళు వచ్చి నాలుగు నెలలు కాలేదు.. ప్రభుత్వంపై వ్యతిరేకత పెరిగింది అని అన్నారు. సిద్దిపేటలో సగం కట్టిన వెటర్నరీ కాలేజీని రద్దు చేసి కొడంగల్‌కు రేవంత్ రెడ్డి తరలించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలని గంభీర ఉపన్యాసాలు ఇచ్చారని.. ఇప్పుడు సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని విమర్శించారు. రేవంత్ రెడ్డి దగ్గర సరుకు లేదని.. పని లేదని ఎద్దేవా చేశారు. ప్రజలకు కాంగ్రెస్ మీద కోపం వచ్చిందని తెలిపారు. కాంగ్రెస్ మీద కోపంతో బీజేపీకి ఓటేస్తే పెనం నుంచి పొయ్యిలో పడ్డట్టు అవుతుందన్నారు. బీజేపీ పేదలకు, తెలంగా ణకు వ్యతిరేక పార్టీ అని వ్యాఖ్యలు చేశారు. సిలేరును లాక్కుని తెలంగాణకు అన్యాయం చేసిన పార్టీ అని అన్నారు. పదేళ్లలో బీజేపీ చేసిన ఒక్క మంచి పని ఉందా? అని ప్రశ్నిం చారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటే అని రేవంత్ రెడ్డి బురదజల్లారని.. ఇప్పుడు బడే మియ అంటున్నారంటూ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, బీజేపీ ఒక్కటై తెలంగా ణలో బీఆర్ఎస్ లేకుండా చేయాలనే కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. ఇంటికి రెండే డ్లు, నిరుద్యోగ భృతి ఇస్తానని, రైలు తెస్తానని అబద్ధాలు చెప్పి ఉప ఎన్నికల్లో గెలిచాల రని.. మొన్నటి ఎన్నికల్లో కర్రు కాల్చి వాత పెట్టారన్నారు. ప్రత్యర్థుల తప్పుడు ప్రచారాలను సోషల్ మీడియా వేదికగా కార్యకర్తలు పని చేయాలని కోరారు. బీజేపీని ఓడించే శక్తి బీఆర్ఎస్‌కే ఉందని ముస్లిం సోదరులు గుర్తించాలన్నారు. ఇచ్చిన హామీలు తప్పిన కాంగ్రెస్ మెడలు వంచాలంటే ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలవాలని హరీష్‌రావు పేర్కొన్నారు.

## కిషన్ రెడ్డి మంత్రిగా చేసింది ఏమీ లేదు : కోదండ రెడ్డి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, మొన్నటి వరకు రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ లు కరువు గురించి బాధ్యత రాహిత్యంగా మాట్లాడుతున్నారని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోదండ రెడ్డి విమర్శించారు. శుక్రవారం ఆయన గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. దేశంలో అనేక సార్లు తీవ్రమైన కరువు వచ్చింది, కరువును అధిగమించడానికి ప్రణాళికతో ఆనాడు రాజశేఖర్ రెడ్డి కేంద్రానికి నివేదిక పంపాడు, కిషన్ రెడ్డి బాధ్యత లేకుండా మాట్లాడుతున్నాడు, కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కరువు విషయంలో రాష్ట్రాన్ని ఆదుకోవాలి. యూపీఏ ప్రభుత్వం 2013లో కరువు విషయంలో సవరణ చేసింది, 28 రాష్ట్రాలకంటే ఆనాడు కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆంధ్ర ప్రదేశ్ కు కరువు ఎక్కువ సహాయం చేసింది. తాగు నీరు, సాగు నీరు, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి పరిస్థితులకోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులకు ఆదేశాలు ఇచ్చారు, కష్టకాలంలో రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు కేంద్రాన్ని నిలదీయాలి, రైతుల ఆత్మహత్యల విషయంలో తప్పుడు ప్రచారం చేస్తున్నారు, 209 రైతులు చనిపోయారని కేసీఆర్ సిఎస్ దొంగ లెక్కలు పంపారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఇప్పటి వరకు కేవలం 63 మంది మాత్రమే ఆత్మహత్య లు చేసుకున్నారు, అందులో 33 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్న రు, కేసీఆర్ హాయంలో పెద్ద ఎత్తున రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు, అప్పుడు రాహుల్ గాంధీ చనిపోయిన రైతు కుటుంబాలను పరామర్శించారు, బీజేపీ, బీఆర్ఎస్ నేతలు, కిషన్ రెడ్డి, కేసీఆర్ బరితెగించి మాట్లాడుతున్నారు, జగిత్యాల జిల్లా తప్ప అన్ని జిల్లాలో గ్రౌండ్ వాటర్ బాగా తగ్గిందని కోదండ రెడ్డి తెలిపారు.

## దాట్ల శ్రీదేవి మెమోరియల్ ట్రస్ట్ సేవలు అద్భుతం



పశ్చిమగోదావరి: దాట్ల శ్రీదేవి మెమోరియల్ ట్రస్ట్ సేవలు అద్భుతం అని మాజీ ఎమ్మెల్యే కలవపూడి శివ ప్రశంసించారు. శుక్రవారం ఉండి నియోజకవర్గం కాళ్లకూరులో దాట్ల శ్రీదేవి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రాన్ని ఉండి స్వతంత్ర అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే కల్వపూడి శివ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాట్ల శ్రీదేవి మెమోరియల్ ట్రస్ట్ ను స్థాపించి దాట్ల రామరాజు సమాజానికి ఎంతో సేవలందిస్తున్నారని కొనియాడారు. మనిషి లేకున్నా వారి మెమోరియల్ ట్రస్ట్ పేరుతో సమాజానికి సేవలందించడం అద్భుతం అని కొనియాడారు. చిరుప్రాయంలోనే అనంత లోకాలకు వెళ్లిన దాట్ల శ్రీదేవి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉండి నియోజకవర్గంలో సేవలు కొనసాగడం అభినందనీయమన్నారు.



# అభ్యర్థుల తలరాతలు నిర్ణయించే యువతరం

## యువత చేతిలో ఓటు ఆయుధం.. అన్ని పార్టీల దృష్టి వారి వైపే

**పార్టీ అయినా, అభ్యర్థి అయినా వారి విజయాన్ని యువతే తేల్చనుంది. వారు ఎటు వైపు మొగ్గు చూపితే అదే విజయం కానుంది. అయితే నగరాలలో యువత తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు విముఖత చూపుతుండడంతో అన్ని పార్టీలు, అభ్యర్థులు ఎక్కువగా 35ఏళ్ల బడిన ఓటర్లనే నమ్ముకుంటున్నారు. అందులోను బస్తీలు, కాలనీలపై ప్రత్యేక దృష్టిసారించి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఎందుకంటే వీరంతా బాధ్యతాయుతంగా ఉండడం, తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ కారణంగానే నగరంలో ఏ ఎన్నికలు చూసిన 50శాతం ఓటింగ్ మాత్రమే నమోదు అవుతోంది. అయితే ఈ సారి ఎన్నికల కమిషన్ యువత తమ ఓటు హక్కును ఖచ్చితంగా వినియోగించుకునేలా చర్యలు చేపట్టడం ఇందుకు అనుగుణంగా ధికారులు ప్రత్యేక చోరవ తీసుకుని గత ఏడాది కాలంగా వివిధ రూపాల్లో ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పిస్తున్నారు. దీంతో ఎన్నికల్లో యువత పెద్ద ఎత్తున ఓటు హక్కు వినియోగించుకునే ముందుకు వస్తారని ఆశా భావం వ్యక్తంఅవుతోంది. ఇదే జరిగితే ఈ ఎన్నికల్లో ఖచ్చితంగా యువత అభ్యర్థుల భవిత్తను నిర్దేశించనున్నారు.**

మన భవిష్యత్ కోసం మంచి నాయకుడిని ఎన్నుకోవటం కోసం ఓటు వేయటం తప్పనిసరి.. పోటీ చేస్తున్న వారిలో ఎవరూ నచ్చకపోతే నోటాకు కూడా వేయవచ్చు. ప్రస్తుతం అన్ని పార్టీలు ప్రచారంపై దృష్టి పెట్టి ఓటర్లను ఆకట్టుకునే పనిలో ఉన్నాయి. పార్టీలకు అతీతంగా వర్గాలు, జెండర్, వయసుల వారీగా ఓటర్లను ఆకట్టుకునేలా ప్రణాళికలు చేస్తున్నాయి. అయితే ఈసారి తెలుగు రాష్ట్రాలలో భారీగా ఉన్న 30ఏళ్ల లోపు ఉన్న ఓటర్లను తమ వైపు తిప్పుకోవడమే లక్ష్యంగా వేగంగా ఆయా పార్టీల నాయకులు అడుగులు వేస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు, పోటీ చేసే అభ్యర్థులు యువ జపం చేయక తప్పని పరిస్థితి ఉంది. మొత్తం ఓటర్లలో సగం మంది యువతే ఉన్నారు. వారిని ఆకట్టుకునే కార్యక్రమాల రూపకల్పన, ఎన్నికల మ్యానిఫెస్టోలు రూపొందించేందుకు పార్టీలు సిద్ధమవుతున్నారు.

### యువత సంఖ్య భారీగా

ఈ దఫా తొలిసారి ఓటు హక్కు పొందిన యువత సంఖ్య భారీగా పెరిగింది. ఓటర్ల నమోదు నిరంతర ప్రక్రియ. జనవరి ఒకటో తేదీ నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు ఓటు నమోదుకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఆ తరవాత జన్మించిన వారు నమోదు చేసుకున్నా, ఓటు హక్కు పొందేందుకు మళ్లీ జనవరి వరకు వేచి ఉండాల్సి వచ్చేది. తాజాగా కేంద్ర ఎన్నికల సంఘం ఏడాదిలో నాలుగు దఫాలుగా ఓటు హక్కు పొందే వెసులుబాటు కల్పించింది. ఆ ప్రకారం ఏటా జనవరి, ఏప్రిల్, జులై, అక్టోబరు ఒకటో తేదీ నాటికి 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకుని, ఓటరుగా జాబితాలో నమోదయ్యే అవకాశం లభించింది.

### యువ ఓటర్లను దారిలోకి తెచ్చుకునే పనిలో పార్టీలు

పార్టీలు నడి వయసు ఓటర్ల కంటే యువ ఓటర్లను దారిలోకి తెచ్చుకునే పనిలో పడ్డాయి. ఇప్పటికే గ్రేటర్‌లోని అన్ని నియోజకవర్గాల్లో బూత్ కమిటీలు, వార్డు కమిటీలు, డివిజన్, కాలనీ, బస్తీ కమిటీలను ఏర్పాటు చేసి తమ వైపునకు తిప్పుకునే యోచనలో ఉండగా.. ఇప్పుడు దశల వారీగా ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని విస్తరించే పనిలో ఉన్నారు. ఈ క్రమంలో వృత్తుల పరంగా ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసుకున్న పార్టీల కన్ను యువ ఓటర్లపై పడింది. దీనికి అనుగుణంగా 18 నుంచి 30 వయసు కలిగిన వారిని గుర్తిం చడం వారిని పార్టీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేసేలా స్థానిక నేతలు దృష్టి సారించారు. ఇందులోనే అత్యధిక శాతం విద్యావం తులు కావడంతో వీరిని ప్రసన్నం చేసు కునేందుకు అభ్య ర్థులు పడ రాని పాట్లు పడుతు న్నా రు. గతంలో అయితే అన్ని రాజకీయ పార్టీలకు నంబంధించిన విద్యార్థి, యువజన సంఘాల చాల క్రీయశీలక పాత్ర పోషించేవి.



### అభ్యర్థుల అష్ట కష్టాలు

ఎన్నికల సమయంలో వారే కీలకంగా వ్యవహరిస్తు విద్యార్థులు, యువకులు తమ తమ పార్టీల ఓట్లు రాబట్టే విధంగా కార్యచరణ ఉండేంది. అయితే ప్రస్తుతం ఆ పరిస్థితి లేకపోవడం, విద్యార్థులకు, యువతకు రాజకీయాల పట్ల ఆసక్తి పూర్తిగా సన్నగిల్లడంతో వారు ఓట్లను పొందేందుకు అభ్యర్థులే అష్ట కష్టాలు పడాల్సి వస్తోంది. ఎందుకంటే యువత సరిగ్గా ఓటు హక్కు వినియోగించుకుంటే అభ్యర్థుల తలరాతలు తలకిందులు కానుండడంతో వారి మన్నలను పొందేందుకు అన్ని పార్టీలు అభ్యర్థులు వ్యూహా రచనల్లో నిమగ్నమైయారు.

### ర్యాలీలలో యువ ఓటర్లకే పార్టీలు ప్రాధాన్యత

నామినేషన్ల పర్వ ర్యాలీలలో యువ ఓటర్లకే పార్టీలు ప్రాధాన్యతనివ్వగా పార్టీలో వచ్చే అవకాశాలు, చేపడుతున్న సంక్షేమ పథకాలను వీరి ద్వారా ప్రచారం చేయించడంపై అన్ని పార్టీలు దృష్టి పెట్టాయి. ఒకప్పటి రాజకీయాలకు స్వస్తి పలుకుతున్నట్లుగా యువ ఓటర్లతో ప్రత్యేక సమావేశాలను స్థానికంగానే నిర్వహిస్తూ పార్టీ వైపు ఆకట్టుకుంటున్నాయి.

### తెలంగాణలో

తెలంగాణలో 18 నుంచి 35 ఏళ్ల మధ్య వయసున్న దాదాపు 90 లక్షల మంది యువ ఓటర్లు రానున్న లోక్ సభ ఎన్నికల్లో రాజకీయ పార్టీల భవితవ్యాన్ని నిర్ణయించడంలో కీలక పాత్ర పోషించనున్నారు. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు యువ ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. తెలంగాణలో 18–19 ఏళ్ల మధ్య వయసున్న ఓటర్లు దాదాపు 9 లక్షల మంది, 19–35 ఏళ్ల మధ్య వయసున్న ఓటర్లు దాదాపు 81 లక్షల మంది ఉన్నారు. గత 100 రోజుల్లో కాంగ్రెస్ యువ ఓటర్ల మద్దతును పొందింది. వేలాది ఖాళీల భర్తీకి గ్రూప్ –1, మెగా డీఎస్సీ నోటిఫికేషన్లు జారీ చేశామని, జూన్ లో ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే మరో 50 వేల ఖాళీలకు నోటిఫికేషన్లు జారీ చేస్తామని హామీ ఇచ్చింది.

### యువత కీలక పాత్ర

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించి తెలంగాణలో కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకురావడంలో యువత కీలక పాత్ర పోషించారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోగా ప్రభుత్వ శాఖల్లో రెండు లక్షల ఖాళీలను భర్తీ చేస్తామని, యూపీఎస్సీ తరహాలో 2025 నుంచి వార్షిక జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని, టీఎస్పీఎస్సీ బోర్డును ప్రక్షాళన లాంటి హామీలతో కాంగ్రెస్ యువ ఓటర్ల మద్దతును పొందింది. ఇక బీజేపీ కూడా మేనిఫెస్టోలో కేంద్ర ప్రభుత్వంలో ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను భర్తీ చేస్తామని, మొత్తం 30 లక్షల ఖాళీలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చింది. ఇక కాంగ్రెస్ 'యువరోషిణి' కార్యక్రమం కింద స్టార్టప్ లకు రూ.5,000 కోట్ల కార్పస్ ను కేటాయించాలని ప్రతిపాదించింది. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ కూడా యువ ఓటర్లను ఆకట్టుకోవడానికి కనరత్తులు చేస్తోంది. జాబ్ క్యాలెండర్, ఇతర నిరుద్యోగ సమస్యలపై ఫోకస్ చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తోంది. ఈ ఎన్నికల్లో యువ ఓటర్లు కీలకంగా వ్యవహరించే అవకాశాలు ఉండటంతో ప్రధాన పార్టీలు యూత్ ను ఆకర్షిస్తున్నాయి.

### ఆంధ్రప్రదేశ్‌లో

ఆంధ్రప్రదేశ్‌లో యువ ఓటర్లు రికార్డు స్థాయిలోప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకునేందుకు, కొత్త ఓటర్ల నమోదుకు ఎన్నికల సంఘం అధికారులు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న స్వీప్ కార్యక్రమం సత్ఫలితాలను అందిస్తోందని, దీంతో ఈసారి పెద్ద ఎత్తున యువ ఓటర్లు నమోదవుతున్నారని అధికారులు తెలిపారు. ఈ ఎన్నికల్లో తొలిసారి ఓటు హక్కు వినియోగించుకునే వారి సంఖ్య రికార్డు స్థాయిలో 10 లక్షలు దాటుతోందంటున్నారు.

### పెరిగిన ఓటర్లు 41.31 లక్షలు

2019లో జరిగిన సాధారణ ఎన్నికల్లో పురుష, మహిళా ఓటర్ల సంఖ్య 3,69,29,330 (సర్వీస్, థర్డ్ జెండర్ ఓట్లు కాకుండా)గా ఉంటే అది ఇప్పుడు 4,10,60,555కు పెరిగింది. అంటే 41,31,225 మంది కొత్తగా ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. 2019లో పురుష ఓటర్లు 1,83,24,588 మంది ఉండగా ఇప్పుడు 2,01,44,166కు, మహిళా ఓటర్లు 1,86,04742 నుంచి 2,09,16,389కు పెరిగారు. 18 ఏళ్ల నుంచి 19 మధ్య వయస్సు ఉన్న యువ ఓవర్లు 3లక్షల మూడు వేల 225 మంది ఉన్నారు. ఇక 68,162 మంది సర్వీసు ఓటర్లు ఉన్నారు. రాష్ట్రంలో అత్యధికంగా కర్నూలు జిల్లాలో 19,42,233 మంది ఓటర్లు ఉండగా అత్యల్పంగా అల్లూరి జిల్లాలో 7.29,085 మంది ఓటర్లు ఉన్నారు.

**జొన్నలగడ్డ కామేశ్వరరావు**
**99499 12714**



## ఆఖరు ఛాన్స్

### మీ ఫోన్‌లోనే ఓటరుగా నమోదు చేసుకోండి




సార్వత్రిక ఎన్నికల్లో అర్హులైన ప్రతి ఒక్క పౌరుడినీ భాగస్వాముల్ని చేసేలా కేంద్ర ఎన్నికల సంఘం చర్యలు తీసుకుంటోంది. ఓటింగ్ శాతం పెంచడమే లక్ష్యంగా ఇప్పటి వరకు ఓటరుగా నమోదు కాని వారికి ఇచ్చిన అవకాశం ఏప్రిల్ 15తో ముగియనుంది. ఇప్పటికే 18 ఏళ్లు నిండిన యువతీ యువకులు, 2006 మార్చి 31వ తేదీలోపు జన్మించిన వారందరూ కొత్తగా ఓటర్లు జాబితాలో పేరు నమోదు చేయించుకోవచ్చు. ఇంకా ఎవరైనా ఓటరుగా నమోదు చేసుకోనట్లయితే.. తక్షణం మీ ఫోన్‌లోనే ఈ లింక్‌పై క్లిక్ చేసి నేరుగా అప్లయ్ చేసుకోండి.. త్వరలో జరగబోయే ఓట్ల పండుగలో భాగస్వాములుకండి.

**ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్/ అప్లయ్ చేసుకోండిలా..**

కొత్త ఓటరుతో పాటు, ఓటరు జాబితాలో పేరు గల్లంతైనవారు, అర్హత ఉండి నేటికీ ఓటు హక్కు రాని వారందరూ కూడా ఫారం–6 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు.

మీ మొబైల్ నంబర్, ఇ–మెయిల్ అడ్రస్ (ఆప్షనల్) ఎంటర్ చేసి క్యాప్చా కోడ్ ఎంటర్ చేయండి మీ పేరు ఎంటర్ చేశాక.. నచ్చిన పాస్‌వర్డ్ పెట్టుకోండి. మీఫోన్‌కు వచ్చిన ఓటీపీని ఎంటర్ చేయండి

ఆ తర్వాత మీ మొబైల్ నంబర్/ఇ–మెయిల్ ఐడీ ఎంటర్ చేసి మీ పాస్‌వర్డ్ ఎంటర్, క్యాప్చా కోడ్ ఎంటర్ చేస్తే మళ్లీ మీ ఫోన్‌కు వచ్చిన ఓటీపీని ఎంటర్ చేయండి.

ఆ తర్వాత వచ్చే పేజీలో కొత్త ఓటరుగా నమోదు చేయించుకొనేందుకు ఫారం –6ను పూర్తి చేయండి. ఇందుకోసం పాస్‌పోర్టు సైజ్ ఫొటో, అడ్రస్, పుట్టిన తేదీని ధ్రువీకరించే పత్రాలు ఉంటే సరిపోతుంది.

అక్కడ అడిగిన వివరాలు, డాక్యుమెంట్‌లను అప్‌లోడ్ చేయండి. అన్ని వివరాలను సరిగ్గా ఉన్నాయో లేదో సరిచూసుకొని సబ్మిట్ చేస్తే ఓటరు నమోదు ప్రక్రియ పూర్తవుతుంది.

మీకు వచ్చిన రిఫరెన్స్ నంబర్, రాష్ట్రం పేరు ఈ లింక్‌పై ఎంటర్ చేసి మీ అప్లికేషన్ స్టేటస్‌ను కూడా ట్రాక్ చేసుకోవచ్చు.

**మార్పులూ చేసుకోవచ్చు...:**

ఇప్పటికే ఓటరు జాబితాలో పేరుండి నివాసం వారి ప్రస్తుతం నివసిస్తున్న ప్రాంతానికి మార్చుకోవడానికి, కుటుంబ సభ్యులందరివీ ఒకే పోలింగ్ కేంద్రంలో లేకపోతే మార్చు చేసుకోవడానికి కూడా అవకాశం ఉంది. ఇలాంటి వారందరూ ఫారం–8 ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. లోక్‌సభ ఎన్నికల వేళ అర్హులైన వారికి మరో అవకాశం కల్పిస్తూ ఈ నెల 15 వరకు దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. అర్హులైన వారి వివరాలతో ఓటర్ల అనుబంధ జాబితాను ఈ నెల 25న ప్రకటిస్తారు. ఆ ప్రకారం మే 13 నాటి ఎన్నికల్లో ఓటు వేసేందుకు అవకాశం ఉంటుంది.



### అంది వచ్చిన ప్రతీ అవకాశాన్ని...

అంది వచ్చిన ప్రతీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్న పార్టీలు యువ ఓటర్లకు అక్కున చేర్చుకుంటున్నాయి. మార్నింగ్ వాక్‌ల నుంచి ఈవినింగ్ చిట్‌చాట్‌ల వరకు అన్నింటికి తమ పార్టీ ముచ్చటే చర్చించేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. దీంతో పోలింగ్ నాటికి ఇందులో 60 శాతం ఓట్లు పడినా ఆపత్కాలంలో అండగా ఉంటుందని ప్రత్యర్థిని నియంత్రించవచ్చని స్ట్రాటజీతోనే యువ ఓటర్లపై ఫోకస్ చేసినట్లుగా తెలుస్తున్నది. ఇందుకు బస్తీలో ఉన్న యువతీయువకుల ఓటర్లు, లోకేషన్, మొబైల్ నంబర్ల వారీగా సమాచారాన్ని సేకరిస్తూ ప్రత్యేక గ్రూపులను రూపొందించి వారికి చేరువ అవుతున్నారు. ముఖ్యంగా సోషల్ మీడియాలోనూ ప్రత్యేక గ్రూపులను ఏర్పాటు చేసి విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించేలా గల్లీ నేతలు దృష్టి సారించారు.





## శభాష్ రా కార్తీక్.. ప్రపంచ కప్ కోసమే కదా ఈ బ్యాటింగ్! రోహిత్ శర్మ టీజింగ్!

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ) వికెట్ కీపర్ దినేశ్ కార్తీక్ను ముంబై ఇండియన్స్ మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ ఆట పట్టించాడు. ఐపీఎల్ 2024 సీజన్లో భాగంగా ముంబై ఇండియన్స్తో గురువారం జరిగిన మ్యాచ్లో దినేశ్ కార్తీక్ (23 బంతుల్లో 5 ఫోర్లు, 4 సిక్సత్తో 53 నాటౌట్) విధ్వంసకర బ్యాటింగ్తో చెలరేగాడు. భారీ షాట్లతో విరుచుకుపడ్డాడు.ముఖ్యంగా ఆకాశ్ మధ్వాల్ వేసిన 16వ ఓవర్లో ఒకే తరహా ఇన్నోవేటివ్ షాట్స్తో నాలుగు బౌండరీలు బాదాడు. ఈ నాలుగు బౌండరీలను కూడా థర్డ్ మ్యాన్ రిజీయన్లోనే రాబట్టడం విశేషం. మరోవైపు జస్ప్రీత్ బుమ్రా(5/21) నిప్పులు చెరిగినా.. తనకే సాధ్యమైన హిట్టింగ్తో ఆర్సీబీకి భారీ స్కోర్ అందించాడు. ముఖ్యంగా బుమ్రా వేసిన 19వ ఓవర్లో ఆర్సీబీ వరుసగా 2 బంతుల్లో 2 వికెట్లు కోల్పోగా.. ఆఖరి బంతిని దినేశ్ కార్తీక్ సిక్సర్గా తరలించాడు. ఆ వెంటనే కార్తీక్ దగ్గరకు వచ్చిన రోహిత్ శర్మ.. కార్తీక్ను మెచ్చుకుంటూ టీజ్ చేశాడు. రోహిత్ అన్న మాటలు స్టంప్ మైక్లో రికార్డ్ అవ్వడంతో వైరల్గా మారాయి.'శభాష్ రా కార్తీక్.. ప్రపంచకప్ ఆడేందుకే ఇలా చెలరేగుతున్నావ్ కదా'అని టీజ్ చేశాడు. ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 196 పరుగులు చేసింది. ఫాఫ్ డుప్లెసిస్(40 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సత్తో 61), రజత్ పటీదార్(26 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సత్తో 50), దినేశ్ కార్తీక్(23 బంతుల్లో 5 ఫోర్లు, 4 సిక్సత్తో 53 నాటౌట్)హాఫ్ సెంచరీలతో సత్తా చాటారు.ముంబై బౌలర్లలో జస్ప్రీత్ బుమ్రా(5/21) నిప్పులు చెరగగా.. గెరాల్డ్ కోయిట్జీ, ఆకాశ్ మధ్వాల్, శ్రేయస్ గోపాల్ తలో వికెట్ తీసారు.

## 2025 వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ వరకు తప్పక ఉంటా

# అప్పుడే.. రిటైర్మెంట్ ప్రకటిస్తా

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ తన రిటైర్మెంట్ గురించి కీలక వ్యాఖ్యలు చేశాడు. మరికొన్నేళ్లు ఆటలో కొనసాగుతానని స్పష్టం చేశాడు. 2025 వరల్డ్ టెస్టు ఛాంపియన్షిప్ ఫైనల్ వరకు తప్పక ఉంటానని రోహిత్ అన్నాడు. అంతేగాక అన్నీ సహకరిస్తే 2027 వన్డే వరల్డ్ కప్ సాధించం తన లక్ష్యమని పరోక్షంగా ప్రకటించాడు.

36 ఏళ్ల రోహిత్ శర్మ మరో నెలన్నర రోజుల్లో జరగనున్న టీ20 వరల్డ్ ప్రపంచకప్లో భారత జట్టును నడిపించనున్నాడు. అయితే ఈ పొట్టి ప్రపంచకప్ తర్వాత తన భవిష్యత్పై రోహిత్ కీలక నిర్ణయాలు తీసుకుంటాడని క్రికెట్ విశ్లేషకులు గత కొంతకాలంగా చర్చలు కొనసాగిస్తున్నారు. అయితే ఇప్పట్లో క్రికెట్కు గుడ్బై పలికే ఆలోచన లేదని హిట్మ్యాన్ క్లారిటీ ఇచ్చాడు.

"ప్రస్తుతం రిటైర్మెంట్ గురించి ఆలోచనే లేదు. కానీ జీవితం ఎలా మలుపు తిరుగుతుందో తెలియదు. ఇప్పుడు నేను బాగానే ఆడుతున్నాను. కాబట్టి మరికొన్నేళ్లు ఆడాలనుకుంటున్నాను. ఆ తర్వాత గురించి నాకు తెలియదు. వరల్ట్ కప్, వరల్డ్ టెస్టు ఛాంపియన్షిప్-2025 గెలవాలని ఉంది. భారత్ కచ్చితంగా సాధిస్తుందని భావిస్తున్నా" అని రోహిత్ శర్మ పేర్కొన్నాడు.

వన్డే వరల్డ్ కప్-2023లో భారత్ ఫైనల్లో ఓడి టైటిల్ను చేజార్చుకున్న విషయం తెలిసిందే. అయితే ఈ ఓటమి గురించి రోహిత్ మాట్లాడుతూ.. తన దృష్టిలో వరల్డ్ కప్ అంటే వన్డే ప్రపంచకప్ అని అన్నాడు. దాన్ని చూస్తూనే పెరిగానని, అది సాధించడమే తన లక్ష్యమని తెలిపాడు.

ఈ నేపథ్యంలో 2027 వన్డ్ వరల్డ్ కప్ వరకు రోహిత్ ఆటలో కొనసాగుతాడని తెలుస్తోంది. అయితే హిట్మ్యాన్కు అప్పటికీ దాదాపు 40 ఏళ్లు వస్తాయి. ఆ టైమ్ వరకు రోహిత్ ఫామ్, ఫిట్నెస్ కొనసాగిస్తాడా లేదా అనేది అసలు ప్రశ్న.

కాగా, ప్రస్తుతం ఐపీఎల్లో ఆడుతున్న రోహిత్ నిలకడగా పరుగులు సాధిస్తున్నాడు.

అయిదు మ్యాచ్లో 38 సగటుతో 156 పరుగులు చేశాడు. ఈ సీజన్లో అతని అత్యధిక స్కోరు 49. ముంబై ఇండియన్స్ ఫ్రాంచైజీ రోహిత్ను కాదని జట్టు పగ్గాలను హార్దిక్ పాండ్యకు అందించిన సంగతి తెలిసిందే.



## కూతురి స్కూల్ ఫీజు కోసం దాచిన రూ.64,000 పెట్టి బ్లాక్‌లో

## ఐపీఎల్ టికెట్ కొన్న ధోనీ అభిమాని



ఐపీఎల్ 2024 సీజన్పై చెన్నై సూపర్ కింగ్స్ తన పట్టు నిలువుకొంటోంది. ఒకట్రెండు అపజయాలు ఎదురైనా వెనక్కి తగ్గట్లేదు. దూకుడుగా ముందడుగు వేస్తోంది. టైటిల్ హాట్ ఫేవరెట్గా బరిలోకి దిగిన ఈ ఎల్లో ఆర్మీ.. సమష్టిగా సత్తా చాటుతోంది. ఆరోసారి ఛాంపియన్గా నిలవడానికి సర్వశక్తులనూ ఒడ్డుతోంది.

అయిదు మ్యాచ్లల్లో మూడింట్లో విజయాలను అందుకుంది చెన్నై సూపర్ కింగ్స్. ఆరు పాయింట్లతో పాయింట్ల పట్టికలో నాలుగో స్థానంలో నిలిచింది. తన తదుపరి మ్యాచ్లో ఫుల్ ఫామ్లోకి వచ్చిన ముంబై ఇండియన్స్ను ఢీకొట్టడానికి సమాయాత్తమౌతోంది. ఈ ఆదివారం సాయంత్రం 7:30 గంటలకు వాంఖెడే స్టేడియంలో షెడ్యూల్ అయింది.

ఐపీఎల్లో మహేంద్ర సింగ్ ధోనీకి ఉన్న క్రేజ్ ఎలాంటిదో చెప్పనక్కర్లేదు. అతని కోసం తమిళ ఫ్యాన్స్ దేనికైనా వెనుకాడరు. ఓ మాస్ హీరో లెవెల్లో అతణ్ని అభిమానిస్తారు. ఆరాధిస్తారు. గత ఏడాది అహ్మదాబాద్ నరేంద్ర మోదీ స్టేడియంలో ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్ వర్షం వల్ల ఒకరోజు వాయిదా పడ్డప్పటికీ- అహ్మదాబాద్ రైల్వేస్టేషన్ ప్లాట్ ఫామ్ మీద పడుకుని మరీ అక్కడే గడిపారే తప్ప వెనక్కి రాలేదు.

ఇప్పుడు మరో చెన్నై సూపర్ కింగ్స్ అభిమాని ఎంఎస్ ధోనీని చూడ్డం కోసం అని ఏకంగా బ్లాక్లో ఐపీఎల్ మ్యాచ్ టికెట్లు కొన్నాడు. ఈ టికెట్ల విలువ 64,000 రూపాయలు. తన కూతురి స్కూల్ ఫీజు కోసం దాచిన డబ్బులట అవి. స్కూల్ ఫీజ్ కట్టడానికి ఇంకా కొంత సమయం ఉందని, ఆ లోగా ఎలాగోలా ఈ మొత్తాన్ని సర్దుబాటు చేసుకోవచ్చని భావించాడట.

ధోనీ ఆడే ఆటను చూడ్డానికని 64,000 రూపాయలను పెట్టి టికెట్లు కొన్నానని చెప్పాడా తమిళనాడుకు చెందిన అభిమాని. స్పోర్ట్స్ వాక్ చెన్నై అనే ఓ యూట్యూబ్ ఛానల్కు ఇచ్చిన ఇంటర్వ్యూలో అతను ఈ విషయాన్ని బయటపెట్టాడు. తనకు ముగ్గురు కూతుళ్లు ఉన్నారని, వాళ్లందరూ ధోనీని చూడాలని చెప్పడంతో అందరికీ బ్లాక్లో టికెట్లు కొన్నట్లు వివరించాడు. ఒక కూతురికి ఇంకా స్కూల్ ఫీజ్ కట్టాల్సి ఉందని తెలిపాడు.

# హార్దిక్‌కు కోహ్లి సపోర్ట్ చేసిన తీరు హ్యాట్సాఫ్



ఐపీఎల్-2024 సీజన్లో ముంబై ఇండియన్స్ ప్రదర్శన ఆసక్తికరంగా సాగుతోంది. హ్యాట్రిక్ ఓటములతో ఈ సీజన్ పేలవంగా ప్రారంభించిన ముంబై ఆ తర్వాత వరుస విజయాలు సాధిస్తోంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన మ్యాచ్లో ఏడు వికెట్ల తేడాతో గెలిచి తమ ఖాతాలో రెండో విజయాన్ని వేసుకుంది. 197 పరుగుల భారీ లక్ష్యాన్ని 15.3 ఓవర్లలోనే ఛేదించింది.

అయితే ఈ మ్యాచ్లో ముంబై ఇండియన్స్ నయా కెప్టెన్ హార్దిక్ పాండ్యకు విరాట్ కోహ్లి సపోర్ట్గా నిలవడంపై మాజీ క్రికెటర్లు కొనియాడుతున్నారు. రోహిత్ శర్మ స్థానంలో ముంబై సారథి బాధ్యతలు అందుకున్న తర్వాత హార్దిక్ ప్రేక్షకుల నుంచి ఎగతాళికి గురవుతున్న విషయం తెలిసిందే. హార్దిక్ టాస్, బ్యాటింగ్, బౌలింగ్కు వచ్చిన సందర్భాల్లో రోహిత్ నినాదాలతో హేళన చేస్తున్నారు.

ఆర్సీబీతో జరిగిన మ్యాచ్లోనూ అదే సీన్ రిపీట్ అయ్యింది. అయితే మైదానంలో ఈ విషయంపై కోహ్లి రియాక్ట్ అయ్యాడు. హార్దిక్ను హేళను చేయొద్దని స్టేడియంలోని ప్రేక్షకులకు సూచించాడు. మద్దతు ఇవ్వాలని కోరాడు. ఆ తర్వాత హార్దిక్ హార్దిక్ అంటూ వీక్షకులు నినాదాలు చేయడం విశేషం. దీనికి సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్గా మారాయి.

దీనిపై హర్భజన్ సింగ్ మాట్లాడుతూ.. హార్దిక్కు కోహ్లి అండగా నిలవడాన్ని మెచ్చుకున్నాడు. "హార్దిక్ పాండ్యకు కోహ్లి సపోర్ట్ చేసిన విధానం, హేళన చేయొద్దని ప్రేక్షకులకు చెప్పడం, హార్దిక్కు మద్దతు ఇవ్వాలని కోరిన విధానం.. కోహ్లి గొప్ప ప్లేయర్, గొప్ప క్రీడాస్ఫూర్తి ఆటగాడు అని చెప్పడానికి సంకేతం" అని హర్భజన్ పేర్కొన్నాడు.ఛేదనలో హార్దిక్ పాండ్య ఆరు బంతుల్లో అజేయంగా 21 పరుగులు చేశాడు. క్రీజులోకి వచ్చి ఎదుర్కొన్న తొలి బంతినే సిక్సర్గా మలిచాడు. అంతేగాక సిక్సర్తోనే ముంబై ఇండియన్స్ను విజయతీరాలకు చేర్చాడు. హార్దిక్తో పాటు ఇషాన్ కిషన్ (68; 34 బంతుల్లో, 74, 56), సూర్యకుమార్ యాదవ్ (52; 19 బంతుల్లో, 54, 46) దూకుడుగా ఆడారు.

## చరిత్ర సృష్టించిన బుమ్రా!



ముంబై ఇండియన్స్ స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా చరిత్ర సృష్టించాడు. 17 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలోనే రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ)పై 5 వికెట్ల ఘనతను అందుకున్న తొలి బౌలర్గా చరిత్రకెక్కాడు. ఐపీఎల్ 2024 సీజన్లో భాగంగా గురువారం వాంఖడే వేదికగా ముంబై వర్సెస్ ఆర్సీబీ మధ్య జరిగిన మ్యాచ్లో బుమ్రా ఈ ఫీట్ సాధించాడు.

ఈ మ్యాచ్లో(5/21) ఐదు వికెట్లతో నిప్పులు చెరిగిన బుమ్రా.. ఆర్సీబీ పతనాన్ని శాసించడంతో పాటు పలు రికార్డులను తన పేరిట లిఖించుకున్నాడు.

ఐపీఎల్ చరిత్రలోనే ఆర్సీబీపై 5 వికెట్ల ఘనతను అందుకున్న తొలి బౌలర్గా నిలిచిన బుమ్రా.. ఈ క్రమంలో ఆశిష్ నెహ్రా రికార్డును అధిగమించాడు. సీఎస్కే తరఫున నెహ్రా.. 2015 సీజన్లో ఆర్సీబీపై 4 వికెట్లు తీసాడు. ఇప్పటి వరకు ఇదే అత్యధికం కాగా.. బుమ్రా అధిగమించాడు.

ఇక ఐపీఎల్ చరిత్రలోనే రెండు సార్లు ఐదు వికెట్ల ఘనతను అందుకున్న నాలుగో బౌలర్గా బుమ్రా గుర్తింపు పొందాడు. బుమ్రా కంటే ముందు జేమ్స్ ఫాల్క్నర్, జయదేవ్ ఉనాద్కత్, భువనేశ్వర్ కుమార్, జస్ప్రీత్ బుమ్రా ఈ ఫీట్ సాధించారు.

ఐపీఎల్ చరిత్రలోనే ఆర్సీబీ జట్టుపై అత్యధిక వికెట్లు తీసిన బౌలర్గానూ బుమ్రా చరిత్రకెక్కాడు. ఇప్పటి వరకు బుమ్రా ఆర్సీబీతో మ్యాచ్లో 29 వికెట్లు పడగొట్టాడు. ఈ క్రమంలో జడేజా, సందీప్ శర్మల సంయుక్త రికార్డును బుమ్రా అధిగమించాడు. ఈ ఇద్దరూ 26 వికెట్లతో రెండో స్థానంలో ఉండగా.. సునీల్ నరైన్(24), నెహ్రా, హర్భజన్ సింగ్(23) తర్వాతి స్థానాల్లో ఉన్నారు.

ఈ మ్యాచ్లో ముంబై 7 వికెట్ల తేడాతో గెలుపొందింది. ముందుగా బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 196 పరుగులు చేసింది. ఫాఫ్ డుప్లెసిస్(40 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సత్తో 61), రజత్ పటీదార్(26 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సత్తో 50), దినేశ్ కార్తీక్(23 బంతుల్లో 5 ఫోర్లు, 4 సిక్సత్తో 53 నాటౌట్)హాఫ్ సెంచరీలతో సత్తా చాటారు.

ముంబై బౌలర్లలో జస్ప్రీత్ బుమ్రా(5/21) కు తోడుగా.. గెరాల్డ్ కోయిట్జీ, ఆకాశ్ మధ్వాల్, శ్రేయస్ గోపాల్ తలో వికెట్ తీసారు. అనంతరం లక్ష్యఛేదనకు దిగిన ముంబై ఇండియన్స్ 15.3 ఓవర్లలో 3 వికెట్లకు 199 పరుగులు చేసి సునాయస విజయాన్నందుకుంది.

ఇషాన్ కిషన్(34 బంతుల్లో 7 ఫోర్లు, 5 సిక్సత్తో 69), సూర్యకుమార్ యాదవ్(19 బంతుల్లో 5 ఫోర్లు, 4 సిక్సత్తో 52) విధ్వంసకర హాఫ్ సెంచరీలతో సత్తా చాటారు. ఆర్సీబీ బౌలర్లలో ఆకాశ్ దీప్, విజయ్కుమార్ వైశాఖ్, విల్ జాక్స్ తలో వికెట్ తీసారు.

## ముంబై కా రాజా రోహిత్ పేరు మీద

## ఎవరూ కొల్లగొట్టలేని రికార్డ్



ఐపీఎల్ 2024 సీజన్లో ముంబై ఇండియన్స్ ఎట్టకేలకు గాడినపడినట్టే కనిపిస్తోంది. మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. సొంతగడ్డపై రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరును చిత్తు చేసింది. ఈ సీజన్లో ముంబైకి వరుసగా ఇది రెండో గెలువు. ఇదివరకు ఢిల్లీ కేపిటల్స్పై బోణీ చేసిందా జట్టు.

గురువారం రాత్ర వాంఖెడే స్టేడియంలో జరిగిన మ్యాచ్లో రాయల్ ఛాలెంజర్స్పై ఏడు వికెట్ల తేడాతో తిరగులేని విజయాన్ని అందుకుంది ముంబై ఇండియన్స్. తొలుత బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ.. నిర్ణీత 20 ఓవర్లల్లో ఎనిమిది వికెట్ల నష్టానికి 196 పరుగులు చేయగా.. దాన్ని అలవోకగా కొట్టిపడేశారు ముంబై బ్యాటర్లు. ఇంకా 27 బంతులు మిగిలివుండగానే.. ఏడు వికెట్లు చేతిలో ఉండగానే 196 పరుగుల టార్గెట్ను కొట్టారంటే వారి దూకుడు ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ఓపెనర్ ఇషాన్ కిషన్- 69, ఇంపాక్ట్ ప్లేయర్ సూర్యకుమార్ యాదవ్- 52 భారీ షాట్లతో విరుచుకుపడ్డారు. 34 బంతుల్లో అయిదు సిక్సర్లు, ఏడు ఫోర్లతో ఇషాన్ కిషన 69, 19 బంతుల్లో నాలుగు సిక్సర్లు, అయిదు ఫోర్లతో సూర్యకుమార్ 52 పరుగులు చేశారు.

మరో ఓపెనర్ రోహిత్ శర్మ తనదైన స్టైల్లో మెరువులు మెరిపించాడు. 24 బంతుల్లో మూడు సిక్సర్లు, మూడు ఫోర్లతో 38 పరుగులు చేసి విల్ జాక్స్ బౌలింగ్లో రీస్ టోప్లేకు క్యాచ్ ఇచ్చి అవుట్ అయ్యాడు. ఈ క్రమంలో రోహిత్ శర్మ ఓ అరుదైన రికార్డును నెలకొల్పాడు. ఎవరూ దాన్ని బ్రేక్ చేయకపోవచ్చు. వాంఖెడే స్టేడియంలో 100 సిక్సర్లను కొట్టిన ఏకైక ప్లేయర్ రోహిత్ శర్మ ఒక్కడే. ఇప్పటివరకు ఎవ్వరూ కూడా దీన్ని అందుకోలేదు.. అందుకోనూలేరు. ఒకే స్టేడియంలో టీ20 మ్యాచల్లో 100 సిక్సర్లు కొట్టిన ప్లేయర్ మరొకరు ఎవరూ లేరు. అలాంటి అరుదైన రికార్డును రోహిత్ శర్మ తన పేరు మీద లిఖించుకున్నాడు.

# సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు బ్యాడ్ లక్..!!



ఐపీఎల్ 2024 సీజన్లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మరోసారి ఓడింది. ముంబై ఇండియన్స్పై జరిగిన మ్యాచ్లో ఘోరంగా ఓడింది. స్కోర్ బోర్డ్ మీద జమ చేసిన 196 పరుగుల భారీ లక్ష్యాన్ని కూడా కాపాడుకోలేకపోయింది. ఆర్సీబీకి ఇది వరుసగా నాలుగో ఓటమి.

గురువారం రాత్ర వాంఖెడే స్టేడియంలో జరిగిన మ్యాచ్లో ఏకంగా ఏడు వికెట్ల తేడాతో ముంబై ఇండియన్స్ చేతిలో చిత్తు చిత్తుగా ఓడింది రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు. తొలుత బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ.. నిర్ణీత 20 ఓవర్లల్లో ఎనిమిది వికెట్ల నష్టానికి 196 పరుగులు చేయగా.. దాన్ని అలవోకగా కొట్టిపడేశారు ముంబై బ్యాటర్లు.

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు బ్యాటర్లు ఇంత భారీ స్కోర్ చేయడానికి ప్రధాన కారకులు కేప్టెన్ ఫాఫ్ డుప్లెసిస్, రజత్ పటిదార్, వికెట్కీపర్ బ్యాటర్ దినేష్ కార్తీక్. ఈ ముగ్గురూ హాఫ్ సెంచరీలను పూర్తి చేసుకున్నారు. వీళ్లు తప్ప మరెవరూ కూడా కనీసం రెండంకెల వ్యక్తిగత స్కోర్ కూడా చేయలేపపోయారు.. చివరికి విరాట్ కోహ్లీ కూడా.

దీనితో మరో ఓటమి ఆర్సీబీ ఖాతాలో పడింది. ఆరు మ్యాచ్లల్లో ఒక్కటంటే ఒక్కదాంట్లోనే గెలిచింది. రెండు పాయింట్లతోనే సరిపెట్టుకుంది. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో దాని స్థానం.. 9. ఇక తన తదుపరి మ్యాచ్ను ఈ నెల 15వ తేదీన ఆడబోతోంది. సన్రైజర్స్ హైదరాబాద్ను ఢీ కొట్టబోతోంది. బెంగళూరులోని ఎం చిన్నస్వామి స్టేడియం దీనికి వేదిక.

ఈ మ్యాచ్కు ఆల్రౌండర్ గ్లెన్ మ్యాక్స్వెల్ దూరం కానున్నాడు. అతని బొటనవేలికి గాయం కావడమే దీనికి కారణం. ముంబై ఇండియన్స్పై జరిగిన మ్యాచ్లో ఫీల్డింగ్ చేస్తూ గాయపడ్డాడు. అందుకే తన నాలుగు ఓవర్ల కోటాను కూడా ముగించలేకపోయాడు. ఆ మ్యాచ్లో అతను వేసింది ఒక్క ఓవరే. 17 పరుగులు సమర్పించుకున్నాడు.

ఈ సీజన్లో ఏ మాత్రం ఫామ్లోని ఆల్రౌండర్ గ్లెన్ మ్యాక్స్వెల్ తదుపరి మ్యాచ్కు దూరం కావడం ఒకరకంగా సన్రైజర్స్ హైదరాబాద్కు బ్యాడ్లక్గానే చెప్పుకోవచ్చు. అటు బ్యాటింగ్లో, ఇటు ఫీల్డింగ్లో రాణించలేని ఓ ప్లేయర్ జట్టులో ఉంటే ప్రత్యర్థికి కలిసి వచ్చినట్టే అవుతుందనడంలో సందేహాలు అక్కర్లేదు.

ఈ సీజన్లో ఇప్పటివరకు ఆరు మ్యాచ్లను ఆడాడు మ్యాక్స్వెల్. 32 పరుగుల మాత్రమే చేయగలిగాడు. బ్యాటింగ్ యావరేజ్ అయిదు పరుగులు. ఇందులో అత్యధికం 28. ఈ ఆరు మ్యాచ్లల్లో అతను చేసిన స్కోర్.. 0,3,28,0,1,0. ఇదో ఎవరూ కోరుకోని చెత్త రికార్డును మూటగట్టుకున్నాడు.

# గ్లోబల్ స్టార్‌కు అరుదైన గౌరవం

అద్భుతమైన సినిమాలు చేస్తూ తనదైన ఇమేజ్ను సంపాదించుకున్న గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కీర్తి కిరీటంలో మరో డైమండ్ చేరింది. చెన్నైకు చెందిన ప్రముఖ వేల్స్ యూనివర్సిటీ ఆయనకు గౌరవ డాక్టరేట్ను అందిస్తోంది. దీంతో ఆయన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, స్టార్ డైరెక్టర్ శంకర్ వంటి వారి సరసన చేరారు. సినిమా దాన్ని మించిన ఆయన ప్రభావమే అందుకు కారణం.



సినీ ఇండస్ట్రీలోకి వచ్చిన మొదలు ఇప్పుడు గ్లోబల్ స్టార్ ఇమేజ్ వచ్చేంత వరకు ఆయన అంకిత భావంతో అసాధారణ ప్రతిభను చూపించారు. ఇటీవల రామ్చరణ్ నటించిన ఆర్ఆర్ఆర్ సినిమా సాధించిన విజయంతో రియల్ గేమ్ ఛేంజర్గా మారి గ్లోబల్ స్టార్ బిరుదుని సొంతం చేసుకున్నారు.

వివిధ రంగాల్లో విశిష్ట వ్యక్తులను గుర్తించి వారికి గౌరవ డాక్టరేట్స్ ఇవ్వటంలో వేల్స్ యూనివర్సిటీ ప్రసిద్ధి చెందింది. ఈ ఏడాదికి గానూ ఎంటర్టైన్మెంట్ రంగంలో ఎంటర్ప్రెన్యూర్గా రామ్ చరణ్ చేసిన సేవలకు వేల్స్ యూనిర్సిటీ ఆయనకు గౌరవ డాక్టరేట్ను అందచేస్తోంది. ఈ వేడుక ఏప్రిల్ 13న గ్రాండ్గా జరగనుంది. అందులో రామ్ చరణ్తో పాటు డా.పి.వీరముత్తువేల్ (ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ చంద్రయాన్, ఇస్రో), డా.జి.ఎస్.కెవేలు (ఫౌండర్, సీఎండి ట్రివిట్రోన్ హెల్త్ కేర్), అచంట శరత్ కమల్ (పద్మశ్రీ అవార్డ్ గ్రహీత, ప్రముఖ టేబుల్ టెన్నిల్ ప్లేయర్)లను కూడా గౌరవించనున్నారు. తమ అభిమాన హీరోకు దక్కిన గౌరవంపై రామ్చరణ్ అభిమానులు ఎంతో సంతోషంగా ఉన్నారు. సోషల్ మీడియాలో అయితే ఈ వార్త తెగ వైరల్ అవుతుంది. చరణ్కు గౌరవ డాక్టరేట్ రావటంపై పలువురు ఎంతో గర్వంగా ఉందని మెసేజ్లు పెడుతున్నారు. ఇక సినిమాల విషయానికి వస్తే ఆయన చేయబోతున్న సినిమాలు ఆయన కెరీర్లో మరింత గొప్ప చిత్రాలుగా నిలుస్తాయి. ప్రస్తుతం రామ్ చరణ్, శంకర్ కాంబినేషన్లో కియారా అద్వానీ హీరోయిన్గా చేస్తోన్న గేమ్ ఛేంజర్ చిత్రాన్ని ఈ ఏడాదిలో విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు.

# భజే వాయు వేగం పోస్టర్ రిలీజ్

ప్రతిష్ఠాత్మక నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్ బ్యానర్ మీద హీరో కార్తికేయ గుమ్మకొండ నటిస్తున్న భజే వాయు వేగం సినిమా టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్, మోషన్ పోస్టర్ ను సూపర్ స్టార్ మహేశ్ బాబు సోషల్ మీడియా ద్వారా రిలీజ్ చేశారు. టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్ ఇంట్రెస్టింగ్ గా ఉన్నాయని తెలిపిన మహేశ్ బాబు..మూవీ టీమ్ కు బెస్ట్ విశెస్ అందించారు. భజే వాయు



వేగం సినిమాలో ఐశ్వర్య మీనన్ హీరోయిన్ గా నటిస్తోంది. హ్యాపీ డేస్ ఫేమ్ రాహుల్ టైసన్ ఓ ముఖ్య పాత్రను పోషిస్తున్నాడు. ప్రశాంత్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. అజయ్ కుమార్ రాజు.పి. కో ప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తున్నారు. భజే వాయు వేగం సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ లో క్రికెట్ బ్యాట్ తో హీరో కార్తికేయ పరుగులు పెడుతుండటం, మరోవైపు పెద్ద మొత్తంలో డబ్బు ఎగరడం కనిపిస్తోంది. ఫస్ట్ లుక్ పోస్టర్ భజే వాయు వేగం సినిమా మీద ఇంట్రెస్ట్ క్రియేట్ చేస్తోంది. ఫ్రెష్ కంటెంట్‌తో ప్రేక్షకులను ఎంగేజ్ చేసేలా ఈ సినిమాను రూపొందిస్తున్నారు. ఈ సినిమా అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని విడుదలకు సిద్ధమవుతోంది. త్వరలోనే థియేట్రికల్ రిలీజ్ డేట్ ను అనౌన్స్ చేయబోతున్నారు.

# కల్లుకాంపౌండ్ ట్రైలర్ లాంచ్

ఎంటర్టైన్మెంట్ తోపాటు.. మంచి మెసేజ్ ఇస్తే సినిమాను ప్రేక్షకులు సూపర్ హిట్ చేస్తారు. అలాంటి కోవలో రాబోతున్న మూవీ 'కల్లు కాంపౌండ్ 1995'. గణేష్, ఆయూషి పటేల్ జంటగా బ్లూ హారిజోన్ మూవీ ప్యాక్టరీ బ్యానర్ పై ప్రవీణ్ జెట్టి దర్శకత్వం వహిస్తున్న ఫ్యామిలీ ఎంటర్ టైనర్ 'కల్లు కాంపౌండ్ 1995'. పోసాని కృష్ణమురళి, జీవా, ప్రవీణ్, బాలచందర్, గౌతమ్ రాజు, చిట్టి బాబు కీలకపాత్రలు పోషించిన ఈ చిత్రాన్ని బుర్రా మల్లేష్ గౌడ్ (బొట్టు), శ్రీమతి హారిక జెట్టి, శ్రీమతి పిట్ల విజయలక్ష్మి సంయుక్తంగా నిర్మించారు. పోస్ట్ ప్రొడక్షన్ కంప్లీట్ చేసుకున్న ఈ సినిమా ట్రైలర్ లాంచ్ హైద్రాబాద్ ప్రసాద్ ల్యాబ్స్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరైన తమ్మారెడ్డి భరద్వాజ ఈ మూవీ ట్రైలర్ ను లాంచ్ చేశారు. అనంతరం దర్శక నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ మాట్లాడుతూ.. కల్లు కాంపౌండ్ టైటిల్ చాలా ఆసక్తిగా ఉంది. కల్లు కాంపౌండ్ వేదికగా చాలా పనులు జరుగుతుంటాయి. ఓ యధార్థ సంఘటన ఆధారంగా తీసిన ఈ సినిమా సక్సెస్ కావాలని, టెక్నిషియన్స్ కి మంచి పేరు, నిర్మాతలకు డబ్బు రావాలని కోరుకుంటున్నానని అన్నారు. చిత్ర దర్శకుడు ప్రవీణ్ జెట్టి మాట్లాడుతూ... కల్లు కాంపౌండ్ 1995 స్టోరీ డిఫరెంట్ గా ఉంటుంది. ఓ కొత్త సినిమా చూసిన ఫీలింగ్ ప్రేక్షకులకు కలగాలనే సంకల్పంతో ఈ సినిమా తీశాము. మంచి స్టోరీ చెప్పడమే కాదు. మంచి మెసేజ్ కూడా ఈ సినిమా ద్వారా చెప్పాము. మా సినిమా ట్రైలర్, సాంగ్స్ చూసి సీనియర్ టెక్నిషియన్స్ మెచ్చుకుంటున్నారు. చాలా ఆనందంగా ఉంది. మా టెక్నిషియన్స్ అందరి సపోర్ట్ తో



సినిమా సక్సెస్ ఫుల్ గా బెటర్ అవుట్ వుట్ తీసుకోనిరాగలిగాం.. ఇది అన్ని వర్గాలకు నచ్చుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గోన్న ముఖ్య అతిథులు ప్రశాంత్ గౌడ్, విజయకాంత్ , శ్రవణ్ కుమార్ కొమ్మరెడ్డి, నటులు చిట్టిబాబు, పలువురు ప్రముఖులు చిత్రయూనిట్ కు అభినందనలు తెలిపారు.

# వెంకటేష్ లాంచ్ ద్విభాషా చిత్రం శబ్దం టీజర్

హీరో ఆది పినిశెట్టి, దర్శకుడు అరివళగన్ 'వైశాలి'తో సెన్సేషనల్ హిట్ అందించిన తర్వాత, మరో ఎక్సయిటింగ్ ప్రాజెక్ట్ సూపర్నేచురల్ క్రైమ్ థ్రిల్లర్ 'శబ్దం' చిత్రం కోసం కలిసి పని చేస్తున్నారు. 7జి ఫిల్మ్స్ శివ, ఆల్ఫా ఫ్రేమ్స్ కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, ఎస్ బానుప్రియ శివ సహ నిర్మాత. గతంలో ఈ సినిమా ఫస్టుక్ని విడుదల చేసిన మేకర్స్ టీజర్ను రివిల్ చేశారు. విక్టరీ వెంకటేష్ టీజర్ లాంచ్ చేశారు. టీజర్తో సినిమాలోని అదిరిపోయే సెటప్ని పరిచయం చేయడంతో పాటు ఉత్కంఠమైన అనుభూతిని అందించింది. హీరో ఆది పినిశెట్టి ఒక హాంటెడ్ హౌస్ వద్ద కొన్ని వింత సంఘటనలు జరిగేటప్పుడు కొన్ని విచిత్రమైన శబ్దాలను రికార్డ్ చేయడం కనిపిస్తుంది. టీజర్లో సినిమాలోని ప్రముఖ నటీనటులందరినీ చూపించారు. టీజర్ ఖచ్చితంగా అంచనాలను అందు కుంది. ఆది పినిశెట్టి తన పాత్రలో అద్భుతంగా నటించారు. దర్శకుడు అరివళగన్ ఒక యూనిక్ కాన్సెప్ట్తో టీజర్ని టెర్రిఫిక్గా ప్రజెంట్ చేసారు. అరుణ్ బత్మనాభన్ కెమెరా యాంగిల్స్ ప్రతి బ్లాక్లో ఉత్కంఠతని క్రియేట్ చేసింది, సంగీత దర్శకుడు థమన్ ఎస్ తన అసాధారణమైన బ్యాక్ గ్రౌండ్ స్కోర్తో ఫియర్ ఫ్యాక్టర్ ని పెంచారు. వైశాలిలో చాలా రైన్ బేస్డ్ సన్నివేశాలు ఉండగా, శబ్దం సినిమాలో చాలా సన్నివే శాలు పర్వతాలు, పర్యాటక ప్రదేశాలలో చిత్రీకరించబడ్డాయి అలాగే ఈ సినిమాలో సౌండ్కి సంబంధించి ప్రత్యేక సన్నివేశాలు ఉండబోతున్నాయి.



# శబరిని ప్రేక్షకులు ప్రమోట్ చేస్తారని నమ్ముతున్నా

వరలక్ష్మి శరత్ కుమార్ ప్రధాన పాత్రలో నటించిన సినిమా 'శబరి'. మహర్షి కూండ్ల సమర్పణలో మహా మూవీస్ పతాకంపై మహేంద్రనాథ్ కూండ్ల నిర్మించారు. అనిల్ కాట్జ్ దర్శకుడు. తెలుగుతో పాటు తమిళ, మలయాళ, హిందీ, కన్నడ భాషల్లో మే 3న సినిమా విడుదల అవుతోంది. శుక్రవారం ఐదు



భాషల్లో ట్రైలర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి వరుణ్ సందేశ్ ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు. ఆయన తెలుగు ట్రైలర్ విడుదల చేశారు. తమిళ ట్రైలర్ నిర్మాత మహేంద్రనాథ్ విడుదల చేశారు.

వరలక్ష్మి శరత్ కుమార్ మాట్లాడుతూ... "తెలుగులో ఫస్ట్ టైమ్ ఫిమేల్ ఓరియెంటెడ్ సినిమా చేశా. తన క్యారెక్టర్ చుట్టూ నడిచే సినిమా చేయడం ఏ నటి అయినా సరే ఎగ్జైట్ అవుతుంది. ఇప్పుడు ప్రేక్షకులు మంచి టాక్ వస్తే సినిమాలు చూస్తున్నారు. గుడ్ కంటెంట్ ఉంటే చూస్తున్నారు. 'శబరి' ట్రైలర్ చూడటం థ్రిల్లింగ్ ఎక్స్పీరియన్స్. లీడ్ రోల్ చేశా కనుక కథ నాకు తెలుసు. ట్విస్ట్లు, టర్న్లు పెట్టి ప్రజెంట్ చేశారు. నాకు ట్రైలర్ నచ్చింది. ఈ సినిమా గురించి చెప్పే ముందు నిర్మాత మహేంద్రనాథ్ గారి గురించి చెప్పాలి. నేను ఈ సినిమాకు సంతకం చేసేటప్పటికి నాకు ఇన్ని విజయాలు లేవు. ఇంత పెద్ద పేరు రాలేదు. సినిమాలు చేస్తున్నాను. నిర్మాతగా తొలి ఫస్ట్ ప్రాజెక్ట్ అయినా ఫిమేల్ ఓరియెంటెడ్ కథను నమ్మి రాజీ పడకుండా సినిమా చేశారు. బడ్జెట్ ఎక్కువైనా బాక్సాఫీస్ రెవెన్యూ వస్తుందా? మార్కెట్ ఎంత? అని ఆలోచించకుండా సినిమా బాగా రావాలని ఖర్చు చేశారు. వండర్ ఫుల్ స్క్రిప్ట్ నా దగ్గరకు తీసుకు వచ్చిన దర్శకుడు అనిల్ గారికి థాంక్స్. తన బిడ్డను కాపాడడం కోసం తల్లి ఏం చేసిందనేది కథ. సినిమా బావుంటే చూసే తెలుగు ప్రేక్షకులకు థాంక్స్. 'హనుమాన్' సినిమాను అంత పెద్ద హిట్ చేసింది తెలుగు ప్రేక్షకులే. ఈ 'శబరి'ని కచ్చితంగా ప్రమోట్ చేస్తారని నమ్మకం ఉంది. ఇది స్ట్రెయిట్ ఫార్వార్డ్ థ్రిల్లర్. ఎడ్జ్ ఆఫ్ ది సీట్ థ్రిల్ ఇస్తుంది. చాలా రోజుల తర్వాత ఈ సినిమాలో డ్యాన్స్ చేశా. ఈ సినిమా మహేంద్రనాథ్ గారి కోసం పెద్ద హిట్ కావాలని కోరుకుంటున్నాను. ఆయనకు విజయాలు వస్తే కొత్తవాళ్లకు అవకాశాలు ఇస్తారు. ప్రేక్షకులు థియేటర్లకు వెళ్లి ఈ సినిమా చూడాలని కోరుతున్నాను" అని అన్నారు.

# రాజ్ తరుణ్, రమేష్ కడుములు న్యూ మూవీ ప్రారంభం

యంగ్ ట్యాలెంటెడ్ రాజ్ తరుణ్ హీరోగా గోవిందరాజు సమర్పణలో కనెక్ట్ మూవీస్ ఎల్.ఎల్.పి ప్రొడక్షన్ నెంబర్ వన్ సినిమా ప్రారంభ పూజ ఈరోజు రామానాయుడు వీడియోస్ లో ఘనంగా జరిగింది. నూతన దర్శకుడు రమేష్ కడుములు ని పరిచయం చేస్తూ రాబోతున్న ఈ సినిమాని



మురళీధర్ రెడ్డి, కేఐటిఎన్ శ్రీనివాస్ నిర్మిస్తున్నారు. రాశి సింగ్ హీరోయిన్ గా నటిస్తున్నారు. ఈ సినిమా పూజ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా డైరెక్టర్ మారుతి, ప్రొడ్యూసర్ ఎస్. కె. ఎన్ , నక్కిన త్రినాధ రావు , పీపుల్ మీడియా ఫ్యాక్టరీ వివేక కూచిబొట్ల తదితరులు హాజరయ్యారు. ఈ సినిమాకు డైరెక్టర్ మారుతి క్లాస్ చేయగా ప్రవీణ్ సత్తార్ కెమెరా స్విచ్ ఆన్ చేశారు. నక్కిన త్రినాధరావు ఫస్ట్ షార్ట్ డైరెక్ట్ చేయగా ధీరజ్ మొగిలినేని, వంశీ స్క్రిప్ట్ అందజేశారు.

మూవీ లాంచింగ్ సందర్భంగా దర్శకుడు రమేష్ కడుముల మాట్లాడుతూ... ఈ సినిమా షూటింగ్ ఈనెల 15 నుండి ప్రారంభమవుతుంది. కంటిన్యూ షూటింగ్ వుంటుంది. అక్టోబర్ లో విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నాం. ఇది క్రైమ్ కామెడీ. స్వామిరారా, అంధధూన్ తరహాలో వుంటుంది. కథ చాలా అద్భుతంగా వుంటుంది. అందరికీ నచ్చుతుంది. ఈ కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథులు ఎస్ కే ఎన్ గారికి, మారుతి గారికి, నక్కిన త్రినాధరావు రావు గారికి, వంశీ గారికి, అలాగే ధీరజ్ మొగలినేని గారికి ఆయన ధన్యవాదాలు' తెలిపారు.

# పారిజాత పర్వం ట్రైలర్

చైతన్య రావు, సునీల్, శ్రద్ధా దాస్, మాళవిక సతీశన్ ప్రధాన పాత్రలలో వనమాలి క్రియేషన్స్ బ్యానర్ పై సంతోష్ కంభంపాటి దర్శకత్వంలో మహీధర్ రెడ్డి, దేవేష్ నిర్మిస్తున్న హిలేరియస్ క్రైమ్ కామెడీ ఎంటర్ టైనర్ పారిజాత పర్వం. ఇప్పటికే విడుదలైన ఈ చిత్రం ప్రమోషనల్ కంటెంట్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ ట్రైలర్ తో ముందుకు వచ్చారు. స్టార్ యాంకర్ సుమ కనకాల ట్రైలర్ ని లాంచ్ చేశారు. "కేక్ కట్ చేసేటప్పుడు లైట్స్ అర్పుతారట, మళ్ళీ లైట్స్ వేసేలోపు కేక్ తో పాటు వాళ్ళ ఆవిడ కూడా మన బండిలో వుండాలి' అంటూ కిడ్నాప్ ప్లాన్ ని సునీల్ తన గ్యాంగ్ తో చెబుతుండగా మొదలైన ట్రైలర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. 'కిడ్నాప్ ఈజ్ ఎన్ ఆర్ట్'అనే ట్యాగ్ లైన్ ని జస్టిఫై చేస్తూ ఇందులో చూపించిన సన్నివేశాలు హిలేరియస్ గా వున్నాయి. చైతన్య రావు, సునీల్, శ్రద్ధా దాస్.. ఇలా సినిమాలోని ప్రధాన పాత్రల చుట్టూ నడిపిన కిడ్నాప్ సీక్వెన్స్ లు హైలెట్ గా ఉంటూ కథపై చాలా క్యురియాసిటీని పెంచాయి.



యాక్షన్, కిడ్నాప్ డ్రామా, ఫన్ ఇలా అన్నీ ఎలిమెంట్స్ తో ట్రైలర్ అలరించింది. ట్రైలర్ చివర్లో వైవా హర్ష చెప్పిన సినిమా రివ్యూ హిలేరియస్ గా వుంది. చైతన్య రావు, సునీల్, శ్రద్ధా దాస్ అందరూ తమ ఫెర్ఫార్మెన్స్ తో కట్టిపడేశారు.




# రామాయణం రాకింగ్ స్టార్

రాకింగ్ స్టార్ యాష్ నిర్మాణ సంస్థ మాన్స్టర్ మైండ్ క్రియేషన్స్, అలాగే నమిత్ మల్హోత్రా నిర్మాణ సంస్థ ప్రైమ్ ఫోకస్ స్టూడియోస్ కలిసి రామాయణాన్ని నిర్మించబోతున్నారు. ఇప్పటి వరుకు ఎన్ని రామాయ ణాలు వచ్చిన ఏది



కచ్చితమైన రామాయణం అనేది తెలిదు, కాని ఇప్పుడు అసలిన రామాయణాన్ని తియ్యబోతు న్నాం అని రెండు నిర్మాణ సంస్థలు ఒకట య్యాయి. అవే ప్రైమ్ ఫోకస్ స్టూడియోస్, మాన్స్టర్ మైండ్ క్రియేషన్స్ మంచి విషన్ ఉన్న నిర్మాతగా పేరు తెచ్చుకున్న నమిత్ మల్హోత్రా, రాకింగ్ స్టార్ యాష్ తో కలిసి రామాయణాన్ని నితేష్ తివారి దర్శకత్వంలో, డిఎన్ఇజి విశువల్ ఎఫెక్ట్స్ కూడా ఇప్పటి వరుకు ఎప్పుడు చూడని సినిమాటిక్ ఎక్స్పీరియన్స్ఇస్తామని చెప్పారు. నమిత్ మల్హోత్ర మాట్లాడుతూ: యుఎస్, యుకె, ఇండియా ఇలాంటి దేశాల్లో వ్యాపారాలు చేసి, కమర్షియల్ సక్సెస్ తెచ్చుకుని, ఆస్కార్ వరుకు వెళ్లి, ఇలా నా జీవితం లో నేను చేసిన జర్నీ ప్రకారం ఇప్పుడు నేను మన దేశ ప్రగతి అయిన రామాయణాన్ని తియ్యడంలో న్యాయం చెయ్యగలను అని అనిపిస్తుంది. ఎక్కడో కర్ణాటక నుండి ఈరోజు ప్రపంచం గర్వించే కెజిఎఫ్ 2 వరుకు, యష్ చాలా కష్టపడ్డాడు, ఇలాంటి ఒక ప్రాజెక్ట్ ను ప్రపంచ వేదిక మీద ప్రెసెంట్ చెయ్యాలి అంటే అది యష్ లాంటి వారితనే సాధ్యం. యష్ మాట్లా డుతూ: నాకు ఎప్పటి నుండో ఉన్న కల, మన భారతీయ సినిమాని ప్రపంచ వేదిక మీద ఉంచాలని, నమిత్ నేను రామాయ ణం చేస్తే బాగుం టుంది అని చాలా సార్లు అనుకు న్నాం, కాని అంత పెద్ద సబ్జెక్టు తియ్యాలి అంటే అది మాములు విషయం కాదు, బడ్జెట్స్ కూడా సరిపోవు అందుకే నేను కూడా కో ప్రొడ్యూస్ చెయ్యాలనుకున్నాను. రామాయ ణానికి నా మనసులో ఒక సుస్థిర స్థానం ఉంది. దాని కోసం ఎంతైనా కష్టపడ తాను. ప్రపంచ వేదికలో ప్రేక్షకులకి మంచి అనుభూతిని ఇస్తాను. నితీష్ తివారి దీనికి దర్శకత్వం వహిస్తున్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.